ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
20 మహబూబాబాద్
శనివారం 12, ఆగస్టు 2017



గూడూరు క్లస్టర్ ఆస్పత్రిలో కలెక్టర్ తనిఖీలు

■ నౌ అయామ్ డాక్టర్



గూడూరు ప్రభుత్వ ఆస్పత్రిలో రోగిని పరీక్షించి ప్రిస్క్రిప్షన్‌పై మందులు రాస్తున్న కలెక్టర్

- డాక్టర్‌గా మారి ప్రిస్క్రిప్షన్ రాసిన ప్రీతిమీనా
- ఒక వైద్యుడే అందుబాటులో ఉండటంపై ఆగ్రహం
- ఆస్పత్రిని శుభ్రంగా ఉంచాలని ఆదేశాలు
- రోగులకు షుగర్ పరీక్షలు చేయాలని సూచన

20

ఓడీఎఫ్‌లో.. వెనుకబడే..!



మాబీర తండాలో మరుగుదొడ్ల నిర్మాణ పనులు పరిశీలిస్తున్న అధికారులు



ఓడీఎఫ్ లక్ష్య సాధనలో మానుకోట మునిసిపాలిటీ వెనుకంజలోనే కొనసాగుతోంది. ఆగస్టు 15లోపు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం విధించిన గడువుకు మూడు రోజులే మిగిలి ఉంది. ఇంకా 40శాతం మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేయాల్సి ఉంది. మిగిలిన మూడు రోజుల్లో మహా అంటే మరో 10 నుంచి 15శాతాలు నిర్మాణాలు పూర్తి చేసేందుకు అవకాశముందని అవగతమవుతోంది. నాలుగు రోజుల క్రితం 1249 మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి కాగా, శుక్రవారం నాటికి 1625కు చేరుకున్నాయి. ప్రతీ రోజు సుమారు 100 పూర్తవుతున్నాయి. నిర్మాణ కార్మికులను అధికంగా వినియోగిస్తున్న అధికారులు ఆగస్టు 15నాటికి లక్ష్యం చేరుకుంటామని ధీమా వ్యక్తం చేస్తుండటం గమనార్హం. మూడు రోజుల్లో నిర్మాణాలు పూర్తై మునిసిపాలిటీ పరిధిలోని పట్టణం ఓడీఎఫ్‌గా అవతరిస్తుందా..?లేదా..? అన్నది వేచిచూడాల్సిందే.!

- మహబూబాబాద్ టౌన్

- మిగిలింది మూడు రోజులే..
- ఇంకా పూర్తికావల్సింది 40శాతం..
- పూర్తయిన మరుగుదొడ్లు 1625
- నిర్మాణంలో ఉన్నవి 815
- ప్రారంభం కావాల్సినవి 431
- మానుకోట మునిసిపల్ యంత్రాంగం ఎదుట సవాల్

3

వరుసగా.. వర్షాలు



శుక్రవారం కురిసిన వర్షానికి జలమయమైన మానుకోట బస్టాండ్ రోడ్

- ఆనందంలో అన్నదాతలు
- శుక్రవారం జిల్లాలో 119.6 మిల్లీ మీటర్ల వర్షపాతం

2

16న రూరల్ జిల్లాకు సీఎం



- సంగెం మండలంలో టెక్స్‌టైల్ పార్కుకు శంకుస్థాపన
- రూరల్ జిల్లాకేంద్రంపై రానున్న స్పష్టత?


7

చేప పిల్లల పంపిణీకి సర్వం సిద్ధం

- 994 చెరువుల్లోకి 4.03కోట్ల చేప పిల్లలు
- తూర్పుగోదావరి నుంచి కొనుగోళ్లు..
- జిల్లా మత్స్యశాఖ పకడ్బందీ ప్రణాళిక
- మత్స్య విత్తన కేంద్రాలకు సైతం రాయితీ



2



శుక్రవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనం

2

ఇసుక రవాణాపై మైనింగ్ అధికారుల ఆరా..!

- కలకలం సృష్టించిన ఆంధ్రజ్యోతి కథనం
- 'ఆకేరులో ఇసుక తోడేళ్లు' కథనంపై రైతుల హర్షం

చేపపిల్లల పంపిణీకి సర్వంసిద్ధం



25నుంచి 994 చెరువుల్లోకి 4.03కోట్ల చేపపిల్లలు

తూర్పుగోదావరి నుంచి కొనుగోళ్లు..

మత్స్యశాఖ పకడ్బందీ ప్రణాళిక

చేపపిల్లల పెంపకానికీ సబ్సిడీ

మహబూబాబాద్ అగ్రికల్చర్ : జిల్లాలో మత్స్యకారులకు నూటికి నూరుశాతం సబ్సిడీతో ఉచితంగా అందజేస్తున్న చేప పిల్లల పంపిణీకి ఆ శాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా నీరుపారుదల, గ్రామపంచాయతీల పరిధిలోని 994 చెరువుల్లో 4.03 కోట్ల చేపపిల్లల పంపిణీ వదిలేందుకు మత్స్యశాఖ పకడ్బందీ ప్రణాళికను రూపొందించింది. ఈ నెల 25 నుంచి జిల్లా ఇన్‌చార్జి మంత్రి అజ్మీర చందూలాల్, కలెక్టర్ ప్రీతిమీనా, ఎంపీ అజ్మీర సీతారాంనాయక్, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, జిల్లాలోని ఇతర ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఈ చేపపిల్లలను చెరువుల్లో వదలనున్నారు. అలాగే మత్స్యకారులందరికీ డిస్‌ప్లే ద్వారా చేపల పెంపకంపై ప్రత్యేక కల్పించేందుకు అవగాహన సదస్సును మహబూబాబాద్‌లో ఏర్పాట్లు చేస్తున్నారు.

994 చెరువుల్లో 4.03 కోట్ల చేపపిల్లలు..

జిల్లాలోని 16 మండలాల్లో 210 నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో చెరువులు ఉండగా 784 గ్రామపంచాయతీ చెరువుల్లో వెరసి 994 చెరువుల్లో 4.03 కోట్ల చేపపిల్లలను పంపిణీ చేయనున్నారు. జిల్లాలో 139 మత్స్యపారిశ్రామిక సంఘాలు ఉండగా అందులో 10,229 మంది సభ్యులు ఉన్నారు. 210 ఐబీ చెరువుల్లో 10,137 హెక్టార్ల నీటి విస్తీర్ణం కలిగి ఉండగా 784 గ్రామపంచాయతీ చెరువుల్లో 16,336 హెక్టార్ల నీటి విస్తీర్ణం కలిగి ఉంది. నీటి విస్తీర్ణం బట్టి చెరువులను లీజు మత్స్యశాఖ అధికారులు ఖరారు చేస్తారు. గ్రామపంచాయతీ పరిధిలోని చెరువులకు జేసీ ఆధ్వర్యంలో నియమించిన కమిటీ ఆమోదించిన సంఘాలకే లీజుకు ఇవ్వడం జరుగుతుంది.

తూర్పుగోదావరి నుంచి చేపపిల్లల కొనుగోళ్లు..

జిల్లాలో చేపపిల్లల పంపిణీకి తూర్పుగోదావరి జిల్లా నుంచి గూడూరు, కూడూరు, పూడూరు, కైకలూరు ప్రాంతాలకు చెందిన మత్స్యశాఖ సహకార సంఘాల నుంచి చేపపిల్లలను ఇక్కడికి తీసుకురానున్నారు. అందుకోసం ఈ నెల 18న జిల్లా కలెక్టర్, మత్స్యశాఖ కమిషనర్ ఆధ్వర్యంలో తూర్పు గోదావరి జిల్లాకు అధికారులు వెళ్లి చేపపిల్లలను పరిశీలించడం జరిగింది. రూ.58వేలతో 35 ఎంఎం నుంచి 40 ఎంఎం సైజు చేపపిల్లలను లక్ష చేపపిల్లలను తీసుకురానున్నారు. రూ.1.30 లక్షలతో 80 ఎంఎం చేపపిల్లలను ఇక్కడికి తీసుకువస్తారు. అందులో రవాణా ఎగుమతి, దిగుమతి ఖర్చులు ఉంటాయి.

సబ్సిడీ వివరాలు..

జిల్లాలో చేపపిల్లలను ఉత్పత్తి చేయడానికి (మత్స్య విత్తన కేంద్రం) రైతులు ముందుకు వస్తే రాయితీ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మత్స్య విత్తన కేంద్రం ఏర్పాటు చేయడానికి 5 ఎకరాల స్థలంలో చేపల చెరువు ఏర్పాటు చేసుకోవాలి. ఈమత్స్య విత్తన కేంద్రానికి రూ.25 లక్షలు మంజూరు చేస్తుండగా అందులో 50 శాతం ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వనుంది. నాలుగు నెలల్లో చేపపిల్లలు ఉత్పత్తి జరిగి లాభాల బాటలో కొనసాగుతారని మత్స్యశాఖ అధికారులు చెబుతున్నారు. అలాగే ఫిష్ కల్చర్ పథకంలో ఒక హెక్టార్ చేపలు పెంచడానికి రూ.7 లక్షలు మంజూరు చేస్తుండగా అందులో 50 శాతం సబ్సిడీని ప్రభుత్వం అందజేస్తోంది. ఉత్పాదక సబ్సిడీ(చేపపిల్లలకు దాన, మందులు, ఎరువులకయ్యే ఖర్చులు) రూ.1.50 లక్షలు మంజూరు చేయనుండగా అందులో 50 శాతం సబ్సిడీ అందజేస్తోంది. చిన్నకారు, సన్న కారు, అన్ని వర్గాల రైతులకు చేపపిల్లలు ఉత్పత్తి చేయడానికి రూ.6 లక్షలు యూనిట్ కాగా అందులో 50 శాతం సబ్సిడీ ఇవ్వనున్నారు. అయితే జిల్లాలోని మత్స్యకారుల సంఘాలు, సంఘ సభ్యుల వివరాలతో ఈ నెల 31 తేదీలోపు సమర్పిస్తేనే ఈ పథకాలు వర్తిస్తాయని జిల్లా మత్స్యశాఖ అధికారులు చెబుతున్నారు. అలాగే ఈ సారి కొత్తగా జీపీ చెరువుల్లో చేపల పంపిణీ కోసం జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయితీ అధికారి, రెవెన్యూ, మత్స్యశాఖ అధికారులు ఆయా గ్రామాల్లో సమన్వయ సదస్సులు నిర్వహించిన తర్వాతనే చేపల పంపిణీకి నిర్ణయం తీసుకుంటారు.

ఈ నెల 31 లోగా వివరాలు అందజేయాలి..

- బి.ఆంజనేయస్వామి, జిల్లా మత్స్యశాఖ అధికారి



చేపపిల్లల పంపిణీలో సబ్సిడీకి చెందిన పథకాలు వర్తించడానికి జిల్లాలోని మత్స్యకారుల సంఘాలు ఈ నెల 31వ తేదీలోగా తమ వివరాలను జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో నమోదు చేయించుకోవాలి. నమోదు చేయించుకుంటేనే ప్రభుత్వ పథకాలకు వర్తిస్తుంది. లేని పక్షంలో ప్రభుత్వ పథకాలు వర్తించవు. మత్స్యకారులు గమనించి వెంటనే తమ వివరాలు సమర్పించాలి. అలాగే చేపల చెరువులు తవ్వకాలకు, చేపల పెంపకానికి, చేపల ఉత్పత్తికి అనేక పథకాలు అమల్లో ఉన్నాయని జిల్లాలోని ఔత్సాహికులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకుని చేపలు పెంచి ఆర్థికంగా అభివృద్ధి చెందాలి.

సమయపాలనపై గుమస్తాల నిరసన



కేసముద్రం మార్కెట్లో నిరసన వ్యక్తం చేస్తున్న గుమస్తాలు

నిలిచిన ధాన్యం వేలం పాటలు

కేసముద్రం : కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో శుక్రవారం సమయపాలనపై గుమస్తాలు నిరసన వ్యక్తం చేయడంతో ధాన్యం వేలంపాటలు నిలిచిపోయాయి. ఉదయం 9 గంటలకే వేలం పాటలు నిర్వహించాలని మార్కెట్ కమిటీ నిర్ణయించడంతో గుమస్తాలు సైతం అదే సమయానికి రావాలని వ్యాపారులు సూచించారు. దీంతో మార్కెట్లో కాంటాలు నిర్వహించి సరుకు గోదాంల్లోకి చేర్చే సరికి నిత్యం అర్ధరాత్రి దాటుతోంది. పొరుగు గ్రామాలకు చెందిన గుమస్తాలు తమ ఇళ్లకు వెళ్లి తిరిగి ఉదయం 9 గంటలకే మార్కెట్‌కు రావడం సాధ్యం కాదని నిరసన వ్యక్తం చేస్తూ ధాన్యం వేలం పాటలను బహిష్కరించారు. ధాన్యం వేలంలో గుమస్తాలు ధాన్యాన్ని చేతులతో నూర్పిడీ చేసి నాణ్యతను పరిశీలించేందుకు తప్పనిసరిగా వ్యాపారులకు అవసరం ఉంటారు. గుమస్తాల బహిష్కరణతో ధాన్యం వేలం నిలిపివేసి పసుపు వేలం పాటలు యథావిధిగా నిర్వహించారు. అనంతరం మార్కెట్లో అధికారులు వ్యాపారులతో చర్చలు జరిపి వేలం పాటలను తిరిగి ఉదయం 10గంటలకే నిర్వహించాలని నిర్ణయించడంతో యథావిధిగా మధ్యాహ్నం 2 గంటలకు ధాన్యం వేలం పాటలు నిర్వహించారు. అన్ని వర్గాలను సంప్రదించకుండా మార్కెట్ వేళలను నిర్ణయించడం వల్ల ఆచరణలో సమస్యలు ఏర్పడి రైతులు గంటల తరబడి ఇబ్బందులు పడాల్సి వచ్చింది.

కోదండరాం అంటే కేసీఆర్‌కు భయం

అమరుల స్ఫూర్తి యాత్రను అడ్డుకోవడం అప్రజాస్వామికం

జేఏసీ జిల్లా చైర్మన్ డోలి

మహబూబాబాద్ టౌన్ : తెలంగాణ ఉద్యమ నేత, జేఏసీ చైర్మన్ కోదండరాం అంటే సీఎం కేసీఆర్‌కు భయమని అందుకే అమరులస్ఫూర్తి యాత్రను అడ్డుకుంటున్నారని జేఏసీ జిల్లా చైర్మన్ డోలి సత్యనారాయణ అన్నారు. మహబూబాబాద్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజామాబాద్ జిల్లా కామరెడ్డిలో ఆరంభమైన నాలుగో విడత జేఏసీ అమరుల స్ఫూర్తి యాత్రను అడ్డుకోవడం అప్రజాస్వామికమన్నారు. డీజీపీ అనుమతిచ్చినప్పటికీ బిక్కనూరులో అక్కడి పోలీసులు యాత్రను అడ్డుకోవడం పాలకుల ద్వంద నీతికి నిదర్శనమన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, నీళ్లు, నిధుల కోసం నాలుగున్నర కోట్ల ప్రజలు కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన పాలకులు నిర్బంధ పాలనను కొనసాగిస్తున్నారని విమర్శించారు. సమావేశంలో గుగ్గిళ్ల పీరయ్య, హరినాయక్, నలమాససాయి, హెచ్. లింగన్న, శ్రీధర్, చిత్తారి సోమన్న, వెంకన్న, శశికుమార్ పాల్గొన్నారు.



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న జేఏసీ జిల్లా చైర్మన్ డాక్టర్ డోలి సత్యనారాయణ

కురుస్తున్న వర్షాలు

ఆనందంలో అన్నదాతలు

జిల్లాలో 119.6 మిల్లీ మీటర్ల వర్షపాతం

మహబూబాబాద్ అగ్రికల్చర్ : జిల్లాలో గత నాలుగురోజుల నుంచి రుతుపవనాల కారణంగా మోస్తారు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కురుస్తున్న వర్షాలతో చెరువులు, కుంటలకు వరద నీరు చేరుతుండడతో ఖరీఫ్ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. వరి నాట్లు సైతం ముమ్మరంగా వేస్తున్నారు. నిన్నటి వరకు బీడుగా ఉన్న పొలాలు వరినాట్లతో పచ్చ దనం పరుచుకున్నాయి. మహబూబాబాద్ పట్టణంలో నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో వీధులన్ని బురదమయంగా కాగా లోతట్టు ప్రాంతంలో వీధులు జలమయంగా మారుతున్నాయి. ఇంకా మూడు రోజుల పాటు మోస్తారు వర్షాలు కురుస్తాయని హైదారాబాద్ వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. జిల్లాలోఅత్యధికంగా శుక్రవారం గూడూరు మండలంలో 21.4 మిల్లీ మీటర్ల వర్షపాతంకురవగా మానుకోటలో 16.4, నర్సింహులపేటలో 18.2, కొత్తగూడలో 14.4, డోర్నకల్‌లో 10.4, కురవిలో 9.2, తొర్రూరులో 9.6, నెల్లికుదురు 5.4, మరిపెడలో 4.4, గార్లలో 7.0, బయ్యారంలో 3.2 వర్షపాతం నమోదైంది. జిల్లా వ్యాప్తంగా 119.6 మిల్లీ మీటర్లు సగటున 9.96 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది.



మహబూబాబాద్‌లో శుక్రవారం కురుస్తున్న వర్షం దృశ్యం

ఇసుక రవాణాపై మైనింగ్ అధికారుల ఆరా..!

కలకలం సృష్టించిన ఆంధ్రజ్యోతి కథనం..

'ఆకేరులో ఇసుక తోడేళ్లు' కథనంపై రైతుల హర్షం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

నర్సింహులపేట : మండలంలోని ఆకేరు వాగు నుంచి పరిష్మన్ల పేరుతో సాగుతున్న ఇసుక దందాపై ఆంధ్రజ్యోతి ప్రతిక శుక్రవారం సంచికలో 'ఆకేరులో ఇసుక తోడేళ్లు' శీర్షికన సమగ్ర కథనం ప్రచురితం కావడంతో ట్రాక్టర్ల యజమానులు అలర్ట్ య్యారు. జిల్లా మైనింగ్ అధికారులు రంగంలోకి దిగి కౌసల్యదేవిపల్లి, కొమ్ములవంచ, ముంగిమడుగు గ్రామాల పరిధిలో ఆకేరు వాగును సందర్శించారు. ఇసుక రవాణాపై నిఘా పెట్టారు. మూడు గ్రామాల్లో పర్యటించి స్థానికులతో మాట్లాడారు. ఇసుక రవాణా జరుగుతున్న తీరుపై ఆరా తీశారు. విచారణ సీరియస్‌గా కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. 'ఆంధ్రజ్యోతిలో ఇసుక దందాపై సమగ్ర కథనం ప్రచురించినందుకు మూడు గ్రామాలకు చెందిన పలువురు గ్రామస్థులు ఆంధ్రజ్యోతికి కృతజ్ఞతలు తెలిపారు. ఆకేరు వాగు పరివాహక రైతులు హర్షం వ్యక్తం చేశారు.

ఓడీఎఫ్‌లో వెనకబడే

● మిగిలింది మూడు రోజులే
● ఇంకా పూర్తికావల్సింది 40శాతం

మహబూబాబాద్‌టౌన్ : ఓడీఎఫ్ లక్ష్య సాధనలో మానుకోట మునిసిపాలిటీ వెనుకంజలోనే కొనసాగుతోంది. గడువు మూడు రోజులే మిగిలి ఉండగా.. ఇంకా 40శాతం మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేయాల్సి ఉంది.మిగిలిన మూడు రోజుల్లో మహా అంటే మరో 10 నుంచి 15శాతాలు నిర్మాణాలు పూర్తి చేసేందుకు అవకాశముందని తెలుస్తోంది. స్వచ్ఛభారత్...స్వచ్ఛ తెలంగాణలో భాగంగా మునిసిపాలిటీలను బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత పట్టణాలుగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈమేరకు ఏప్రిల్‌లో మంత్రి కేటీఆర్ నిర్ణయం తీసుకున్నారు. ఆగస్టు 15లోపు ఆయా పట్టణాలకు మంజూరు చేసిన మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేసే బాధ్యతను మునిసిపల్ అధికారులకు అప్పగించారు. మానుకోట ఆర్డీవో, ఇన్‌చార్జి కమిషనర్ భాస్కర్‌రావుకు కలెక్టర్ ప్రీతిమీనా ఓడీఎఫ్ బాధ్యతలను అప్పగించారు.




రామన్నపేట కాలనీలో పూర్తైన మరుగుదొడ్లు, ఓడల దశకు చేరుకున్నదృశ్యాలు

సర్వేతో మొదలు...

క్షేత్రస్థాయిలోని ప్రతిబంధకాలు అధికారుల పనులను ముందుకు సాగనివ్వలేదని తెలుస్తోంది. మునిసిపల్ పరిధిలో మొత్తం 2871 మరుగుదొడ్లు లేని ఇళ్లను గుర్తించారు. గుర్తించి మంజూరు చేసిన వాటిలో శుక్రవారం నాటికి 1625 మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేశారు. ఇంకా 815 నిర్మాణాలు (బేస్‌మెంట్ పూర్తయి ఓడల స్థాయిలో) మొదటి దశ బిల్లుల చెల్లింపులు జరిగాయి. మిగిలిన 431 మరుగుదొడ్లు ప్రారంభ స్థాయిలోనే ఉన్నాయి. అంటే సుమారు 60శాతం పూర్తి కాగా మిగిలిన 40శాతం నిర్మాణాలు పూర్తి కావాల్సి ఉంది. లక్ష్యానికి మిగిలింది కేవలం మూడు రోజులు మాత్రమే ఉండటంతో అధికార గణం త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసేందుకు భవననిర్మాణ కార్మికులను అధికంగా వినియోగిస్తున్నారు. 25వ వార్డు పరిధిలో గుర్తించిన 50 మరుగుదొడ్ల నిర్మాణాలను ఇప్పటికే వంద శాతం పూర్తి చేసి బహిరంగమలవిసర్జన రహిత వార్డుగా అధికారికంగా ప్రకటించారు.

ప్రతిబంధకాలు...

వాస్తవానికి మునిసిపల్, మెప్మా సిబ్బందితో అన్ని వార్డులో సర్వేలు నిర్వహించి మరుగుదొడ్లు లేని గృహాలను గుర్తించారు. శివారు కాలనీలు, తండాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి మరుగుదొడ్ల నిర్మాణాలపై అవగాహన కల్పించారు. అయినా కొంత మంది నిరుపేదలు నిర్మాణాలకు ముందుకు రాకపోవడంతో స్వయంగా అధికారులే కాంట్రాక్టర్లకు అప్పగించి మరుగుదొడ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. ఇన్‌చార్జి కమిషనర్‌తో పాటు అధికారులు, వార్డు కౌన్సిలర్లు సైతం వారివారి ప్రాతినిధ్య ప్రాంతా ల్లో నిర్మాణ పనులు పర్యవేక్షిస్తూ తగు సూచనలు చేస్తున్నారు. జూన్ ఆవిర్భావ దినోత్సవం నాటికి పూర్తిచేయాలనే లక్ష్యం ఉన్నప్పటికి 50శాతం మాత్రమే పూ ర్తికావడంతో ఓడీఎఫ్ పట్టణంగా ప్రకటించలేకపోయారు.

వేగవంతంగా మరుగుదొడ్ల నిర్మాణాలు...

మునిసిపల్‌ను బహిరంగ మలవిసర్జన రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు ఇన్‌చార్జి కమీషనర్ భాస్కర్‌రావుతో పాటు అధికారులు అహర్నిశలు శ్రమిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన మహబూబాబాద్ ఓడీఎఫ్ ఇన్‌చార్జి, హుజురాబాద్ మునిసిపల్ కమిషనర్ సమ్మయ్య నాలుగు రోజుల క్రితం మునిసిపల్ అధికారులతో సమావేశమయ్యారు. ఆగస్టు 15 నాటి నిర్మాణాలు అన్నింటిని పూర్తి చేయాలనే దృఢసంకల్పంతో నిర్మాణాలు వేగవంతం చేస్తున్నారు. నాలుగు రోజుల క్రితం 1249 మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి కాగా 1625కు చేరుకున్నాయి. ప్రతి రోజు సుమారు 100నిర్మాణాలు పూర్తి చేస్తున్నారు. అన్ని వార్డుల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు వేగవంతంగా కొనసాగుతుండటంతో వాటిని కూడ ఆగస్టు 15నాటికి పూర్తి చేస్తామనే ధీమాను అధికారులు వ్యక్తం చేస్తున్నారు. మూడు రోజుల్లో పూర్తి అయి లక్ష్యం నెరవేరుతుందా....? అన్నది వేచిచూడాల్సిందే..

ఆగస్టు 15 నాటికి లక్ష్యం చేరుకుంటాం

- గండి కోట భాస్కర్‌రావు ఇన్‌చార్జి కమిషనర్, మానుకోట



మునిసిపల్ పరిధిలో స్వాతంత్ర్యం దినోత్సవం నాటికి మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేసి బహిరంగ మలవిసర్జన రహిత పట్టణంగా ప్రకటించేందుకు కృషి చేస్తాం. మునిసిపాలిటీలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బందితో పాటు పాలకమండలి సభ్యులు నిర్మాణాల పూర్తికి అహర్నిశలు శ్రమిస్తున్నారు. బహిరంగ మలవిసర్జన రహిత మునిసిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రతీ ఒక్కరు సహకరించాలి.

పుస్తెలతాడు చోరీ

కురవి: మండలంలోని సూదనపల్లిలో భూపతి నాగమణి మెడలో నుంచి బంగారు పుస్తెల తాడును దొంగిలించినట్లు సీరోలు ఎస్సై రమేష్ తెలిపారు. గురువారం రాత్రి భూపతి వెంకన్న, ఆయన భార్య ఇంట్లో నిద్రిస్తుండగా, చొరబడ్డ దొంగ నాగమణి మెడలో ఉన్న మూడుతులాల బంగారు పుస్తెలతాడును దొంగిలించారని, బాధితుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అంబర్ ప్యాకెట్లు స్వాధీనం

కురవి : కురవిలో 100 అంబర్‌ప్యాకెట్లను, 10గుట్కా ప్యాకెట్లను స్వాధీ నం చేసుకున్నట్లు కురవి ఎస్సై అశోక్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం వాహనాల తనిఖీ చేస్తుండగా, ఖమ్మం జిల్లా తిర్మలాయపాలెం గ్రామానికి చెందిన ముత్యాల నవీన్‌కుమార్ ద్విచక్రవాహనం లో రూ.30వేలు విలువ చేసే 100 అంబర్‌ప్యాకెట్లు, 10గుట్కా ప్యాకెట్లు దొరకగా కేసునమోదు చేశామన్నారు.

ఘనంగా ఆదివాస హోమం

డోర్నకల్ : డోర్నకల్ గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద నూతనంగా నిర్మిచిన శ్రీఘ్నేశ్వర జ్ఞాన మందిరం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం అదివాస హోమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉత్సవ మూర్తుల ప్రాణ ప్రతిష్ఠాపన భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. 12న విఘ్నేశ్వరస్వామి కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు మందిర కమిటీ సభ్యులు తెలిపారు.

హెడ్ క్వార్టర్స్‌లో పోలీసుల కవాతు

మహబూబాబాద్ క్రైం : మహబూబాబాద్ పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ కవాతును ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి పర్యవేక్షించి మాట్లాడుతూ.. జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో వారంలో రెండుసార్లు పరేడ్‌ను నిర్వహిస్తున్నామన్నారు. ఆగస్టు 15న భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు కవాతు రిహార్సల్స్‌ను చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఆర్‌డీఎస్పీ రాంచందర్‌నాయక్, ఆర్ఐ నర్సయ్య, ఆర్ ఎస్సై సతీష్ పాల్గొన్నారు.



పరేడ్‌ను పర్యవేక్షిస్తున్న ఎస్పీ కోటిరెడ్డి

సీఐపై ఎస్పీకి ఫిర్యాదు..

బయ్యారం సీఐ ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొంటూ మహబూబాబాద్ పట్టణానికి చెందిన మొబైల్‌షాపు నిర్వాహకులు శుక్రవారం ఎస్పీకోటిరెడ్డికి ఫిర్యాదు చేశారు. మొబైల్‌షాపు నిర్వాహకులు, మెకానిక్‌లు తెలిపిన వివరాల ప్రకారం... బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ యువకుడు తరుచు మొబైల్స్ దొంగతనం చేస్తూ మానుకోటలోని పలు మొబైల్‌షాపుల్లో విక్రయిస్తున్నాడని సీఐ తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఈక్రమంలో మహాలక్ష్మి, ఎస్ఆర్ సెల్‌పాయింట్ల నిర్వాహకులపై థర్డ్ డిగ్రీ ఉపయోగించారని తెలిపారు. దీంతో భయాంధోళనకు గురైన నిర్వాహకులు రికవరి పేరిట రెండు కొత్త మొబైళ్లను కూడ కొని ఇచ్చారన్నారు. పట్టణంలో 100 మంది సెల్‌పాయింట్ల నిర్వాహకులు, మెకానిక్‌లు బైక్ ర్యాలీతో ఎస్పీ కార్యాలయానికి చేరుకుని సీఐపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ విషయంపై డీఎస్పీ రాజమహేంద్రనాయక్‌ను వివరణ కోరగా సరియైన నిందితులెవరో తెలుసుకుని వారిపై చట్టపరమైన చర్యలుతీసుకుంటామన్నారు.

నర్సరీల్లో ఉద్యానవన శాఖ అధికారుల తనిఖీలు

మహబూబాబాద్ అగ్రికల్చర్: డోర్నకల్ మండల కేంద్రంతో పాటు ముల్కలపల్లి గ్రామాల్లో నర్సరీలను శుక్రవారం ఉద్యానవన శాఖ అధికారులు తనీఖీలు చేపట్టారు. జిల్లా అధికారి సూర్యనారాయణ నేతృత్వంలో ఉద్యానవన శాఖ, పోలీస్ అధికారులు, సర్పంచ్‌లు నర్సరీలను సందర్శించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ డోర్నకల్‌లో ఇప్పటి వరకు నాలుగు నర్సరీలకు ప్రభుత్వం లైసెన్స్‌లు ఇచ్చిందని తెలిపారు. నర్సరీలు చట్ట ప్రకారం నిబంధనలు పాటించకుండా, అలాగే నకిలీ నారు అమ్మినట్లు తెలిసిన రూ.50 వేల జరిమానా, ఆరు నెలల జైలు శిక్ష విధించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 6 నర్సరీలకు లైసెన్స్‌లు మంజూరు చేశామన్నారు. కార్యక్రమంలో ఉద్యానవన అధికారి అనితాశ్రీ, డోర్నకల్ ఎస్సై నాగభూషణం, ముల్కలపల్లి సర్పంచ్ వెంకటేశ్వర్లు, హరి, మధూసూదన్ పాల్గొన్నారు.



నర్సరీలో తనిఖీ చేస్తున్న అధికారులు

గుర్తుతెలియని వ్యక్తి మృతి

కేసముద్రం : కేసముద్రం బైపాస్ రోడ్డులో శుక్రవారం మధ్యాహ్నం గుర్తుతెలియని వ్యక్తి(40) మృతి చెందినట్లు ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఉదయం మద్యం సేవించి రోడ్డు వెంట పడిపోయాడని మధ్యాహ్నం 2.30 గంటల ప్రాంతం వరకు అలాగే ఉండిపోయి మృతి చెందాడని చెప్పారు. మృతుడి వివరాలు తెలిసిన వారు పోలీ స్‌స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్సై కోరారు.



మృతి చెందిన వ్యక్తి

ఎక్సైజ్‌ఎన్‌ఫోర్స్ దాడులు

● 1.5 క్వింటాళ్ల బెల్లం స్వాధీనం ● ముగ్గురిపై కేసు

మహబూబాబాద్ క్రైం : జిల్లాలోని తండాలు, గ్రామాల్లో ప్రొహిబిషన్‌అండ్ ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు నిర్వహించినట్లు పీఅండ్‌ఈ ఏఈఎస్ బి.శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. ఏఈఎస్ తెలిపిన వివరాల ప్రకారం ఉన్నతాధికారుల ఆదేశాలతో తండాలు, గ్రామాల్లో దాడులు నిర్వహించినట్లు తెలిపారు. మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని సుందరయ్యనగర్‌తండా, లక్ష్మీ తండా, కంబాలబండతండాలతో పాటు అనంతారంలో దాడులు నిర్వహించారు. దాడు ల్లో 150 కేజీల నల్లబెల్లం, 5 కేజీల పట్టిక, 6 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని అందుకు బాధ్యులైన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు. అలాగే 12 మందిని బైండోవర్ చేయనున్నట్లు ఏఈఎస్ తెలిపారు. దాడుల్లో సీఐ రమేషచందర్, డీటీఎఫ్ సీఐ బి.కృష్ణ, ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ మాధవీలత, ఎస్సైలు రేష్మ ప్రసన్నకుమార్, సిబ్బంది నర్సింహారావు, రవికుమార్ పాల్గొన్నారు.

బ్యాంకులకు నాలుగు రోజుల సెలవులు

కేసముద్రం : వరుస సెలవులతో జాతీయ బ్యాంకులన్నీ నాలుగు రోజులపాటు బంద్ కానున్నాయి. 12న శనివారం, 13న ఆదివారం సెలవులు కాగా 14న శ్రీకృష్ణాష్టమీ, 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సెలవులు ఉన్నాయి. దీంతో చాలా మంది బ్యాంకు వినియోగదారులు తమ లావాదేవీలన్నీ శుక్రవారం పూర్తి చేసుకున్నారు. అలాగే జిల్లాలోని కేసముద్రం, మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్లకు ఇవే సెలవులు వర్తిస్తుండడంతో తిరిగి 16న సరుకులు తీసుకురావాలని మార్కెట్ అధికారులు రైతులను కోరారు.

ఎంఎస్ఎఫ్ విద్యాసంస్థల బంద్ ప్రశాంతం

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : ఎస్సీ వర్గీకరణ చట్టబద్దత సాధన కోసం మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ శుక్రవారం ప్రశాంతంగా ముగిసింది. ఆసంఘం జిల్లా అధ్యక్షుడు పోలెపాక ప్రవీణ్ జిల్లా కోఇన్‌చార్జి శాగంటి రమేష్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ విద్యాసంస్థల బంద్‌ను నిర్వహించామన్నారు. ఈ బంద్‌కు సహాకరించిన పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గుగ్గిళ్ల పీరయ్య, ధర్మారపు కనకయ్య, పులి సోమయ్య, కందిపాటి బిక్షపతి, ఎల్లయ్య, ఉప్పలయ్య, స్వాతి, మమత, అరుణ, స్వప్న, మయూరి, నందిని, సందీప్, లవన్‌కుమార్ పాల్గొన్నారు.

చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించాలి

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి

మహబూబాబాద్ టౌన్ : సమాజంలో సగభాగం ఉన్న మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మహిళ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక నలంద కళాశాలలో శుక్రవారం సంతకాల సేకరణ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వాలు మహిళలకు రక్షణ కల్పించడంలో పూర్తిగ వైఫల్యం చెందాయని విమర్శించారు. రాష్ట్ర మంత్రివర్గంలో ఒక్క మహిళకు కూడ అవకాశం కల్పించలేదని విమర్శించారు. యూపీఏ హయంలో చట్టసభలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని ప్రయత్నించగా ప్రతిపక్షాల కుట్రల వల్ల సాధ్యం కాలేదన్నారు. మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గుగులోతు సుచిత్ర మాట్లాడుతూ దేశ అత్యున్నత పదవులను మహిళలకు అందించిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డోలి సత్యానారాయణ, జడ్పీ ఫ్లోర్‌లీడర్ మూలగుండ్ల వెంకన్న, వార్డు కౌన్సిలర్ యాళ్ల పుష్పలత, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు బానోత్ ప్రసాద్, తిపర్తి శ్రీధర్, పులి కిరణ్, రమేష్, రియాజ్ పాల్గొన్నారు.

బస్‌షెల్టర్లు లేక ఇబ్బందులు

నిరూపయోగంగా నెల్లికుదురు బస్టాండ్





నెల్లికుదురులో నిరూపయోగంగా ఉన్న బస్టాండ్, శిథిలావస్థకు చేరిన బంజర బస్‌షెల్టర్

నెల్లికుదురు : మండలంలోని వివిధ గ్రామాల స్టేజీల వద్ద బస్సు షెల్టర్ లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంతో పాటు చిన్ననాగారం గ్రామాలు మాత్రమే ప్రధాన రోడ్డు గుండా ఉన్నాయి. మండలంలోని మిగతా గ్రామాలు ప్రధాన రోడ్డుకు 2 నుంచి 3 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. ఆర్టీసీ బస్సు ఎక్కాలంటే రెండు కిలోమీటర్ల దూరం నడిచి వచ్చి స్టేజి వద్ద బస్సు ఎక్కాల్సిన పరిస్థితి నెలకొంది. నెల్లికుదురు నుంచి మహబూబాబద్ వెళ్లేపు మధనతుర్తి, శ్రీరామగిరి, రావిరాల, బంజర స్టేజీల వద్ద మాత్రమే బస్‌షెల్టర్లు ఉన్నాయి. అవి కుడా శిథిలావస్థకు చేరి కూలిపోయే దశలో ఉన్నాయి. రామన్నగూడెం, నైనాల, పార్వతమ్మగూడెం, మునిగలవీడు, ఆలేరు, వావిలాల స్టేజీలవద్ద బస్‌షెల్టర్లు లేకపోవడంతో వేసవి, వర్షాకాలంలో ప్రయాణీకులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. బస్సుల కోసం ఎండలోనే నిరిక్షించవలసి వస్తోంది. మండల కేంద్రంలో ప్రయాణికుల సౌకర్యం కోసం పదేళ్ల క్రితం నిర్మించిన బస్టాండ్ ప్రారంభించకుండా నిరుపయోగంగా ఉంది. వివాదస్పద భూమిలో బస్టాండ్ భవనం నిర్మించారని ఓ ప్రైవేటు వ్యక్తి కోర్టులో కేసు వేయడంతో ప్రారంభానికి నోచుకోకుండా నిరూపయోగంగా ఉందని గ్రామస్థులు తెలిపారు. వివాదాన్ని పరిష్కరించి బస్టాండ్‌ను వినియోగంలోకి తీసుకరావలసిన ఆర్టీసీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

ఇప్పటికైన అధికారులు స్పందించి మౌలిక సౌకర్యాలు కల్పించి బస్టాండ్‌ను వినియోగంలోకి తీసుకురావాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేసీఆర్

సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆకుల రాజు



సమావేశంలో మాట్లాడుతున్న ఆకుల రాజు

మహబూబాబాద్ టౌన్ : రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నారని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజు విమర్శించారు. స్థానిక పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెట్టుబడి దారులకు రెడ్‌కార్పేట్ వేస్తూ కార్మికులను విస్మరిస్తున్నారని మండిపడ్డారు. కార్మికుల సమస్యలను చర్చించి భవిష్యత్ పోరాటాలకు దిశనిర్ధేశం చేసేందుకు మహబూబాబాద్ కిరాణవర్తక సంఘం భవనంలో ఈ నెల 16, 17 తేదిలో సీఐటీయూ తొలి జిల్లా మహసభలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కుంట ఉపేందర్, ఉపాధ్యక్షులు తోట బిక్షం, పట్టణ కార్యదర్శి కుమ్మరికుంట్లనాగన్న పాల్గొన్నారు.

బయ్యారంలో ఉక్కు పరిశ్రమ నెలకొల్పాలి



కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఐలయ్య

మహబూబాబాద్‌టౌన్ : రాష్ట్ర పునర్విభజన చట్టంలో ఇచ్చిన హామీ మేరకు బయ్యారంలో ఉక్కు పరిశ్రమ నెలకొల్పాలని బయ్యారం ఉక్కు పరిశ్రమ సాధన కమిటీ కన్వీనర్, బయ్యారం జడ్పీటీసీ గౌని ఐలయ్య కోరారు. ఈమేరకు కలెక్టర్ ప్రీతిమీనాకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2014 ఫిబ్రవరి 18నపార్లమెంట్ ఆమోదించిన రాష్ట్ర విభజన చట్టంలో 13వ అంశంగా పేర్కొన్న బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తామనిహామి ఇచ్చినట్లు చెప్పారు. సర్వేల పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నాయే తప్ప ఫ్యాక్టరీ విషయంలో పురోగతి లేదని విమర్శించారు. కార్యక్రమంలో మండరాజన్న, గంగుల సత్యనారాయణ, రంగయ్య, ముసలయ్య, దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

15 సంవత్సరాల్లోపు పిల్లలందరికీ రూబెల్లా వ్యాక్సిన్

డీఎంహెచ్‌వో శ్రీరాం



రూబెల్లా పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్పీ కోటిరెడ్డి

మహబూబాబాద్ రూరల్: తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలందరికి తట్టు, రూబెల్లా వ్యాక్సిన్‌లు తప్పనిసరిగా అందేలా చూడాలని డీఎంఅండ్ హెచ్‌వో శ్రీరాంవైద్య సిబ్బందిని ఆదేశించారు. మహబూబాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో కార్యక్రమంపై శుక్రవారం శిక్షణ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, పీహె చ్‌సీ, సబ్ సెంటర్లలో టీకాలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఈనెల 17న తట్టు, రూబెల్లా వ్యాక్సిన్‌లు వేయించాలని సూచించారు. సమావేశంలో డిప్యూటీ డీఎం అండ్‌హెచ్‌వో వెంకటరమణ, డీఐవో అంబరీష, ప్రోగ్రాం ఆపీసర్ మల్లం రాజేష్, సీసీ గోవర్ధన్, వడ్డెబోయిన శ్రీనివాస్, రామకృష్ణ, నాగేశ్వర్‌రావు, సూరమ్మ, రాధ పాల్గొన్నారు.

ప్రచార పోస్టర్లను ఆవిష్కరించిన ఎస్పీ

మహబూబాబాద్ క్రైం : జిల్లా వ్యాప్తంగా తట్టు, రూబెల్లా వ్యాధులను పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రచురించిన ప్రచార పోస్టర్లను శుక్రవారం ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి జిల్లా కేంద్రంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ నెల 17 నుంచి సెప్టెంబర్ 25 వరకు తట్టు, రూబెల్లా వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఈ పోస్టర్ల ద్వారా ప్రచారం నిర్వహించడం అబినందనీయన్నారు. కార్యక్రమంలో మహబూబాబాద్‌శాఖ లయన్స్ అధ్యక్షుడు అనుమాళ్ల వెంకటేశ్వర్లు, కార్యదర్శి బానోత్ వీరన్న, కోశాధికారి పుప్పాల నాగార్జున, జోన్‌చైర్మన్ బవిరిశెట్టి నాగేశ్వర్‌రావు, లయన్స్‌మెంబర్ రవిచంద్రారెడ్డి పాల్గొన్నారు.

'అనుమతి లేకుండా డీజేలు వాడోద్దు'

మహబూబాబాద్ క్రైం : జిల్లా కేంద్రంలో పోలీసుల అనుమతి లేకుండ డీజేలు వాడవద్దని టౌన్ సీఐ జబ్బార్ అన్నారు. టౌన్ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతు ఎస్పీ కోటిరెడ్డి, డీఎస్పీ రాజమహేంద్రనాయక్ ఆదేశాల మేరకు పట్టణంలో అనుమతి లేకుండ డీజే సౌండ్‌సిస్టంలు నిర్వహించవద్దని తెలిపారు. పెళ్లిలు, ఫంక్షన్‌లకు విచ్చలవిడిగా డీజేలను ఉపయోగిస్తున్నారని, దీంతో ప్రయాణికులు, స్థానికులకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వచ్చే వినాయక చవితతి ఉత్సవాలకు తప్పకుండ పోలీస్‌స్టేషన్ నుంచి అనుమతి తీసుకున్న వారు మాత్రమే డీజేలు ఉపయోగించాలన్నారు. లేనిచో చర్యలు తీసుకుంటామన్నారు.

పాఠశాలలను సమర్థవంతంగా నిర్వహించాలి

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : జిల్లాలోని మండల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాఠశాలలను సందర్శించి సమర్థవంతంగా నిర్వహించేలా కృషి చేయాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతు జిల్లాలోని అన్ని పాఠశాలలను సంబంధిత అధికారులు సందర్శించి పాఠశాల నిర్వహణ, రికార్డులు పరిశీలించాలన్నారు. సకాలంలో విధులకు హాజరు కానీ ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలను సందర్శించిన సమయంలో ఆయా పాఠశాలల్లో ఉన్న రికార్డులకు సంబంధించిన రిపోర్టులను జిల్లా కార్యాలయానికి సకాలంలో నివేదికలు అందజేయాలన్నారు.

స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించాలి

కలెక్టర్ ప్రీతిమీనా

మహబూబాబాద్ టౌన్: ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్ని కన్నుల పండువగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రీతిమీనా కోరారు. కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ శాఖల అధికారులు ఉదయం 7:30 గంటల్లోపే కార్యాలయాల్లో జెండా పండుగను నిర్వహించుకుని 8 గంటలకు కలెక్టరేట్‌లో జరిగే వేడుకలను హాజరు కావాలన్నారు. 8:30 గంటలకు స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే వేడుకలకు హాజరుకావాలని సూచించారు. బతుకమ్మ చీరలు జిల్లా వ్యాప్తంగా 2.69 లక్షల మందికి అందించనున్నట్లు తెలిపారు. ఎస్పీకోటిరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనేందుకు ముందస్తుగా పరేడ్ శిక్షణిస్తున్నట్లు చెప్పారు. జిల్లావ్యాప్తంగా కట్టుదిట్టమైన బందోబస్తు నడుమవేడకలను నిర్వహించడానికి ప్రణాళికలు సిద్దం చేసినట్లు తెలిపారు. సమావేశంలో డీఆర్వో రాంబాబు, డీఆర్‌డీఏ వైవి. గణేష్, ఆర్డీవో భాస్కర్ రావు, డీఎస్పీ రాజమహేంద్రనాయక్ పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా మత్స్యశాఖ అధికారి ఆంజనేయస్వామి



సమావేశంలో మాట్లాడుతున్న ఆంజనేయస్వామి

మహబూబాబాద్ అగ్రికల్చర్: మత్స్య కార్మిక కుటుంబాలు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మత్స్యశాఖ అధికారి ఆంజనేయస్వామి అన్నారు. మహబూబాబాద్ ముదిరాజ్ భవన్‌లో శుక్రవారం మత్స్య కార్మికులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మత్స్యకార్మికుల కోసం వేలకోట్ల నిధులను ప్రభుత్వం కేటాయించిందని చెప్పారు. జిల్లాలో 10 వేలకు పైగా మత్స్యకార్మిక కుటంబాలకు లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకుంటుందన్నారు. ఉచిత చేపపిల్లల పంపిణీకి రంగం సిద్దం చేసినట్లు తెలిపారు. చేపల చెరువుల నిర్మాణం చేపపిల్లల పెంపక కేంద్రాలను ఏర్పాటు చేయడానికి ముదిరాజ్ మత్స్యకార్మిక నాయకులతో చర్చించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మదిరాజ్‌మహాసభ కార్యదర్శి గొడుగుశ్రీనివాస్, జిల్లాకార్యదర్శి పెద్దిసైదులు, మల్లం విజయ్‌కుమార్, కొల్ల రవి, వెలుగు శ్రీను, నీలం నాగరాజు, సాయిలు పాల్గొన్నారు.

ఎంఎస్ఎఫ్ విద్యాసంస్థల బంద్ ప్రశాంతం

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : ఎస్సీ వర్గీకరణ చట్టబద్దత సాధన కోసం మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ శుక్రవారం ప్రశాంతంగా ముగిసింది. ఆసంఘం జిల్లా అధ్యక్షుడు పోలెపాక ప్రవీణ్ జిల్లా కోఇన్‌చార్జి శాగంటి రమేష్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ విద్యాసంస్థల బంద్‌ను నిర్వహించామన్నారు. ఈ బంద్‌కు సహాకరించిన పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గుగ్గిళ్ల పీరయ్య, ధర్మారపు కనకయ్య, పులి సోమయ్య, కందిపాటి బిక్షపతి, ఎల్లయ్య, ఉప్పలయ్య, స్వాతి, మమత, అరుణ, స్వప్న, మయూరి, నందిని, సందీప్, లవన్‌కుమార్ పాల్గొన్నారు.

చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించాలి

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి

మహబూబాబాద్ టౌన్ : సమాజంలో సగభాగం ఉన్న మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మహిళ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక నలంద కళాశాలలో శుక్రవారం సంతకాల సేకరణ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వాలు మహిళలకు రక్షణ కల్పించడంలో పూర్తిగ వైఫల్యం చెందాయని విమర్శించారు. రాష్ట్ర మంత్రివర్గంలో ఒక్క మహిళకు కూడ అవకాశం కల్పించలేదని విమర్శించారు. యూపీఏ హయంలో చట్టసభలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని ప్రయత్నించగా ప్రతిపక్షాల కుట్రల వల్ల సాధ్యం కాలేదన్నారు. మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గుగులోతు సుచిత్ర మాట్లాడుతూ దేశ అత్యున్నత పదవులను మహిళలకు అందించిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డోలి సత్యనారాయణ, జడ్పీ ఫ్లోర్‌లీడర్ మూలగుండ్ల వెంకన్న, వార్డు కౌన్సిలర్ యాళ్ల పుష్పలత, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు బానోత్ ప్రసాద్, తిపర్తి శ్రీధర్, పులి కిరణ్, రమేష్, రియాజ్ పాల్గొన్నారు.

బస్‌షెల్టర్లు లేక ఇబ్బందులు

నిరూపయోగంగా నెల్లికుదురు బస్టాండ్





నెల్లికుదురులో నిరూపయోగంగా ఉన్న బస్టాండ్, శిథిలావస్థకు చేరిన బంజర బస్‌షెల్టర్

నెల్లికుదురు : మండలంలోని వివిధ గ్రామాల స్టేజీల వద్ద బస్సు షెల్టర్ లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంతో పాటు చిన్ననాగారం గ్రామాలు మాత్రమే ప్రధాన రోడ్డు గుండా ఉన్నాయి. మండలంలోని మిగతా గ్రామాలు ప్రధాన రోడ్డుకు 2 నుంచి 3 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. ఆర్టీసీ బస్సు ఎక్కాలంటే రెండు కిలోమీటర్ల దూరం నడిచి వచ్చి స్టేజి వద్ద బస్సు ఎక్కాల్సిన పరిస్థితి నెలకొంది. నెల్లికుదురు నుంచి మహబూబాబద్ వెపు మధనతుర్తి, శ్రీరామగిరి, రావిరాల, బంజర స్టేజీల వద్ద మాత్రమే బస్‌షెల్టర్లు ఉన్నాయి. అవి కుడా శిథిలావస్థకు చేరి కూలిపోయే దశలో ఉన్నాయి. రామన్నగూడెం, నైనాల, పార్వతమ్మగూడెం, మునిగలవీడు, ఆలేరు, వావిలాల స్టేజీలవద్ద బస్‌షెల్టర్లు లేకపోవడంతో వేసవి, వర్షాకాలంలో ప్రయాణీకులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. బస్సుల కోసం ఎండలోనే నిరిక్షించవలసి వస్తోంది. మండల కేంద్రంలో ప్రయాణికుల సౌకర్యం కోసం పదేళ్ల క్రితం నిర్మించిన బస్టాండ్ ప్రారంభించకుండా నిరుపయోగంగా ఉంది. వివాదస్పద భూమిలో బస్టాండ్ భవనం నిర్మించారని ఓ ప్రైవేటు వ్యక్తి కోర్టులో కేసు వేయడంతో ప్రారంభానికి నోచుకోకుండా నిరూపయోగంగా ఉందని గ్రామస్థులు తెలిపారు. వివాదాన్ని పరిష్కరించి బస్టాండ్‌ను వినియోగంలోకి తీసుకరావలసిన ఆర్టీసీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

ఇప్పటికైన అధికారులు స్పందించి మౌలిక సౌకర్యాలు కల్పించి బస్టాండ్‌ను వినియోగంలోకి తీసుకురావాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

శ్మశాన వాటిక ఏర్పాటు చేయాలి

మరిపెడ: మండల కేంద్రంలో శ్మశాన వాటికను ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని సీపీఎం మండల కార్యదర్శి దుండి వీరన్న అన్నారు. శుక్రవారం మరిపెడ ఆర్అండ్‌బీ అతిథి గృహం ఎదుట రెండో రోజు సంతకాల సేకరణ చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించి 70 సంవత్సరాలు అయినప్పటికి మండల కేంద్రంలో శ్మశానవాటిక లేకపోవడం దురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో నందిపాటి వెంకన్న, ఐనాల పరుశురాములు, తాటికొండ అనంతాచారీ, నలబోలు సత్తిరెడ్డి, యాఖుబ్, ఇమామ్‌సాహెబ్, తూము మల్లయ్య, ఆంజనేయులు, యామిని పుల్లయ్య, కందాల రమేష్ పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చేయాలి

రైతు కూలీ సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి రామచంద్రయ్య

మరిపెడ: మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి దేశెట్టి రామచంద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మరిపెడ ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1994లో అంగడిలో ఉన్న 7 ఎకరాల 18 గుంటల భూమిలో వ్యవసాయ మార్కెట్‌ను ఏర్పాటు చేసి, ఆవెంటనే తీసివేశారన్నారు. దీంతో మరిపెడ, చిన్నగూడురు, నర్సింహులపేట, దంతాలపల్లి మండలాల్లో ఉన్న రైతులు పండించిన పంటలను మార్కెట్‌కు తీసుకువెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎడ్ల మల్లయ్య, సూరయ్య, నారాయణ, హట్టినాయక్, గూడురు వెంకన్న పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల వద్ద నిలిచిన నీరు

తొర్రూరు: పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం సమీపంలో భారీగా వర్షపు నీరు నిలిచిపోయింది. రోడ్డుపై నీరు నిలువడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దోమలు స్వైర విహారం చేస్తున్నట్లు సమీప ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల స్థాయి అధికారులు ఉండేచోట పారిశుధ్యాన్ని పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా వర్షపు నీరు తొలగించేలా చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు.



తహసీల్దార్ కార్యాలయ సమీపంలో రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

15 సంవత్సరాల్లోపు పిల్లలందరికీ రూబెల్లా వ్యాక్సిన్

డీఎంహెచ్‌వో శ్రీరాం



రూబెల్లా పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్పీ కోటిరెడ్డి

మహబూబాబాద్ రూరల్: తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలందరికి తట్టు, రూబెల్లా వ్యాక్సిన్‌లు తప్పనిసరిగా అందేలా చూడాలని డీఎంఅండ్‌హెచ్‌వో శ్రీరాంవైద్య సిబ్బందిని ఆదేశించారు. మహబూబాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో కార్యక్రమంపై శుక్రవారం శిక్షణ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, పీహెచ్‌సీ, సబ్ సెంటర్లలో టీకాలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఈనెల 17న తట్టు, రూబెల్లా వ్యాక్సిన్‌లు వేయించాలని సూచించారు. సమావేశంలో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో వెంకటరమణ, డీఐవో అంబరీష, ప్రోగ్రాం ఆఫీసర్ మల్లం రాజేష్, సీసీ గోవర్ధన్, వడ్డెబోయిన శ్రీనివాస్, రామకృష్ణ, నాగేశ్వర్‌రావు, సూరమ్మ, రాధ పాల్గొన్నారు.

ప్రచార పోస్టర్లను ఆవిష్కరించిన ఎస్పీ

మహబూబాబాద్ క్రైం : జిల్లా వ్యాప్తంగా తట్టు, రూబెల్లా వ్యాధులను పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రచురించిన ప్రచార పోస్టర్లను శుక్రవారం ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి జిల్లా కేంద్రంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ నెల 17 నుంచి సెప్టెంబర్ 25 వరకు తట్టు, రూబెల్లా వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఈ పోస్టర్ల ద్వారా ప్రచారం నిర్వహించడం అబినందనీయన్నారు. కార్యక్రమంలో మహబూబాబాద్‌శాఖ లయన్స్ అధ్యక్షుడు అనుమాళ్ల వెంకటేశ్వర్లు, కార్యదర్శి బానోత్ వీరన్న, కోశాధికారి పుప్పాల నాగార్జున, జోన్‌చైర్మన్ బవిరిశెట్టి నాగేశ్వర్‌రావు, లయన్స్‌మెంబర్ రవిచంద్రారెడ్డి పాల్గొన్నారు.

'అనుమతి లేకుండా డీజేలు వాడోద్దు'

మహబూబాబాద్ క్రైం : జిల్లా కేంద్రంలో పోలీసుల అనుమతి లేకుండ డీజేలు వాడవద్దని టౌన్ సీఐ జబ్బార్ అన్నారు. టౌన్ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతు ఎస్పీ కోటిరెడ్డి, డీఎస్పీ రాజమహేంద్రనాయక్ ఆదేశాల మేరకు పట్టణంలో అనుమతి లేకుండ డీజే సౌండ్‌సిస్టంలు నిర్వహించవద్దని తెలిపారు. పెళ్లిలు, ఫంక్షన్‌లకు విచ్చలవిడిగా డీజేలను ఉపయోగిస్తున్నారని, దీంతో ప్రయాణికులు, స్థానికులకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వచ్చే వినాయక చవితతి ఉత్సవాలకు తప్పకుండ పోలీస్‌స్టేషన్ నుంచి అనుమతి తీసుకున్న వారు మాత్రమే డీజేలు ఉపయోగించాలన్నారు. లేనిచో చర్యలు తీసుకుంటామన్నారు.

పాఠశాలలను సమర్ధవంతంగా నిర్వహించాలి

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : జిల్లాలోని మండల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాఠశాలలను సందర్శించి సమర్ధవంతంగా నిర్వహించేలా కృషి చేయాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతు జిల్లాలోని అన్ని పాఠశాలలను సంబంధిత అధికారులు సందర్శించి పాఠశాల నిర్వహణ, రికార్డులు పరిశీలించాలన్నారు. సకాలంలో విధులకు హాజరు కానీ ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలను సందర్శించిన సమయంలో ఆయా పాఠశాలల్లో ఉన్న రికార్డులకు సంబంధించిన రిపోర్టులను జిల్లా కార్యాలయానికి సకాలంలో నివేదికలు అందజేయాలన్నారు.

స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించాలి

కలెక్టర్ ప్రీతిమీనా

మహబూబాబాద్ టౌన్: ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్ని కన్నుల పండువగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రీతిమీనా కోరారు. కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ శాఖల అధికారులు ఉదయం 7:30 గంటల్లోపే కార్యాలయాల్లో జెండా పండుగను నిర్వహించుకుని 8 గంటలకు కలెక్టరేట్‌లో జరిగే వేడుకలను హాజరు కావాలన్నారు. 8:30 గంటలకు స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే వేడుకలకు హాజరుకావాలని సూచించారు. బతుకమ్మ చీరలు జిల్లా వ్యాప్తంగా 2.69 లక్షల మందికి అందించనున్నట్లు తెలిపారు. ఎస్పీకోటిరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనేందుకు ముందస్తుగా పరేడ్ శిక్షణిస్తున్నట్లు చెప్పారు. జిల్లావ్యాప్తంగా కట్టుదిట్టమైన బందోబస్తు నడుమవేడకలను నిర్వహించడానికి ప్రణాళికలు సిద్దం చేసినట్లు తెలిపారు. సమావేశంలో డీఆర్వో రాంబాబు, డీఆర్‌డీఏ వైవి. గణేష్, ఆర్డీవో భాస్కర్‌రావు, డీఎస్పీ రాజమహేంద్రనాయక్ పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా మత్స్యశాఖ అధికారి ఆంజనేయస్వామి



సమావేశంలో మాట్లాడుతున్న ఆంజనేయస్వామి

మహబూబాబాద్ అగ్రికల్చర్: మత్స్య కార్మిక కుటుంబాలు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మత్స్యశాఖ అధికారి ఆంజనేయస్వామి అన్నారు. మహబూబాబాద్ ముదిరాజ్ భవన్‌లో శుక్రవారం మత్స్య కార్మికులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మత్స్యకార్మికుల కోసం వేలకోట్ల నిధులను ప్రభుత్వం కేటాయించిందని చెప్పారు. జిల్లాలో 10 వేలకు పైగా మత్స్యకార్మిక కుటంబాలకు లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకుంటుందన్నారు. ఉచిత చేపపిల్లల పంపిణీకి రంగం సిద్దం చేసినట్లు తెలిపారు. చేపల చెరువుల నిర్మాణం చేపపిల్లల పెంపక కేంద్రాలను ఏర్పాటు చేయడానికి ముదిరాజ్ మత్స్యకార్మిక నాయకులతో చర్చించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మదిరాజ్‌మహాసభ కార్యదర్శి గొడుగుశ్రీనివాస్, జిల్లాకార్యదర్శి పెద్దిసైదులు, మల్లం విజయ్‌కుమార్, కొల్ల రవి, వెలుగు శ్రీను, నీలం నాగరాజు, సాయిలు పాల్గొన్నారు.

ఇనుగుర్తి కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

కేసముద్రం : మండలంలోని ఇనుగుర్తి కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కొట్టం మహేందర్‌ను నియమిస్తున్నట్లు గూడూరు బ్లాక్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ గుగులోత్ దస్రూనాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యక్షులుగా గుజ్జునూరి వెంకన్న, బానోత్ సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా మలిశెట్టి శ్యాం, కార్యదర్శిగా అల్లపు రాములు, నోముల నాగేశ్వర్‌రావు, సహాయ కార్యదర్శులుగా ధీకొండ నరేందర్, నాగెల్లి వెంకటేష్, కోశాధికారిగా గంజి రాజేందర్‌రెడ్డి, సలహాదారులుగా సత్తూరి యాదగిరి, ముత్తయ్య, ఓర్సు తిమ్మయ్యలను నియమించినట్లు తెలిపారు.


మహేందర్

అణిచివేతకు వ్యతిరేకంగా ఉద్యమించాలి


మహబూబాబాద్ లో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కేవీపీఎస్ నేతలు

కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మహేష్

మహబూబాబాద్ టౌన్ : దళితులు, అట్టడుగు వర్గాల అణిచివేతకు వ్యతిరేకంగా ఉద్యమించాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కుర్ర మహేష్ పిలుపునిచ్చారు. కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) జాతీయ సంఘం దళిత్ శోషద్ ముక్తి మంచ్ (డీఎస్ఎస్ఎం) జాతీయ సమావేశాల వాల్ పోస్టర్‌ను స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట శుక్రవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పున్నయ్య కమిషన్ సాధన, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం కోసం సంఘం అవిశ్రాంత పోరాటాలు చేసిందన్నారు. హైదరాబాద్‌లో ఈనెల 27,28 తేదీల్లో జరిగే జాతీయ సమావేశాలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో దుడ్డెల రాంమూర్తి, అల్వాలఆనంద్, గడ్డం భిక్షపతి, రవి, చిందు, రమేష్, భీమానాయక్, రవీందర్, ఐలేష్, ముత్తయ్య, ఓంజీ, ఉమాశంకర్, శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ షెడ్డు నిర్మాణంలో విద్యుత్ చౌర్యం

కేసముద్రం : కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో నూతనంగా నిర్మిస్తున్న కవర్‌షెడ్డు నిర్మాణ పనుల్లో బాహాటంగా విద్యుత్‌చౌర్యం జరుగుతోంది. ఇటీవలె రూ.1.8కోట్ల వ్యయంతో మంజూరైన షెడ్డు నిర్మాణానికి పిల్లర్ల కోసం అడుగు భాగంలో సీసీని తవ్వేందుకు ఎలక్ట్రానిక్ డ్రిల్లింగ్ యంత్రాలను వినియోగిస్తున్నారు. ఈడ్రిల్లింగ్ యంత్రాలకు రెండు రోజులుగా మార్కెట్ యార్డులో ఉన్న విద్యుత్ వైర్లకు అనధికారికంగా తగిలించుకుని విద్యుత్‌ను వాడుకుంటూ సీసీని తవ్వుతున్నారు. కోట్లాది రూపాయల వ్యయంతో జరిగే నిర్మాణంలో ఇలా బాహాటంగా విద్యుత్ చౌర్యం చేయడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. యార్డులో జరుగుతున్న పనులతో తమకు సంబంధం లేదని మార్కెట్ అధికారులు చెబుతున్నారు. ఈ విషయంపై విద్యుత్ ఏఈ శశిధర్‌ను వివరణ కోరగా విద్యుత్ వినియోగం కోసం ఎలాంటి అనుమతి తీసుకోలేదని, సదరు నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.


విద్యుత్ కోసం వైర్లను తగిలిస్తున్న కూలీలు

108 సేవల్లో మానుకోటకు ప్రథమ స్థానం


నరేందర్‌కు ఉత్తమ అవార్డును అందజేస్తున్న తెలంగాణ చీఫ్ ఆఫీసర్ బ్రహ్మానందరావు

మహబూబాబాద్ క్రైం : రాష్ట్రంలో 108 సేవల విభాగంలో మానుకోట జిల్లాకు ప్రథమస్థానం లభించిందని జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నరేందర్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఆస్పత్రిలో ఆయన మాట్లాడుతూ జీవీకే 108 నిర్వహణలో జిల్లాకు ప్రథమస్థానం రావడం గర్వంగా ఉందన్నారు. తెలంగాణ చీఫ్ ఆపరేటర్ అధికారి బ్రహ్మానందరావు మెమోంటోను హైదరాబాద్‌లో గురువారం అందజేశారని తెలిపారు. కార్యక్రమంలో 108 పైలెట్‌లు, టెక్నిషియన్‌లు పాల్గొన్నారు.

వృక్షాల ప్రయోజనాలు తెలుసుకోండి..మొక్కలు నాటండి

మునిసిపల్ వైస్‌చైర్మన్ సూర్నపు సోమయ్య

మహబూబాబాద్ టౌన్: వృక్షాల వల్ల కలిగే ప్రయోజనాలు తెలుసుకొని ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలని మున్సిపల్ వైస్‌చైర్మన్ సూర్నపు సోమయ్య అన్నారు. పట్టణ శివారు హోలియదాసరివీధిలో శుక్రవారం జీవవైవిధ్య యాజమాన్య కమిటీ ఆధ్వర్యంలో మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుల జీవితానికి స్వచ్ఛమైన గాలి, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేది వృక్షాలు మాత్రమే నన్నారు. కార్యక్రమంలో దైద వెంకన్న, గాడిపల్లి ప్రమీల, సారయ్య, పూలమ్మ, రాజేశ్వరీ, సుశీల, హేమ, నవీన్, సుధాకర్, కొమురమ్మ, వెంకటేష్, సమ్మయ్య పాల్గొన్నారు.


హోలియదాసరి వీధిలో మొక్కలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ వైస్‌చైర్మన్ సూర్నపు సోమయ్య

ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలి

మహబూబాబాద్ రూరల్ : గ్రామాల్లో ప్రతీ ఒక్కరు మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని మహబూబాబాద్ ఎంపీపీ గోనె ఉమారాణిశ్రీపతి అన్నారు. వికాస్ విద్యాసంస్థల కరస్పాండెంట్ బిక్కి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండలంలోని జమాండ్లపల్లి గ్రామంలో శుక్రవారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఘణపురపు వీరయ్య, శ్రీపతి, జనార్ధన్, మధుకర్, సారంగపాణి, సహదేవ్ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న ప్రభుత్వం

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : నిజామాబాద్ జిల్లాలో జేఏసీ యాత్రను అధికార పార్టీ నాయకులు, పోలీసులు అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని తెలంగాణ విద్యావంతుల వేదిక (టీవీవీ) జిల్లా అధ్యక్షుడు చుంచు శ్రీశైలం అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో జరిగిన ఆసంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిక్కనూరులో జేఏసీ చైర్మన్ కోదండరామ్ యాత్రను పోలీసులు అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికే వ్యతిరేకమన్నారు. అధికార పార్టీకి చెందిన నాయకులు పోలీసుల అండదండలతో యాత్రను అడ్డుకోవడానికి ప్రయత్నించడమే కాకుండ సమావేశ వేదిక ప్రాంగణాన్ని కూల్చివేయడమనేది నియంతృత్వ పాలనకు నిదర్శనమన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన ప్రభుత్వం వాటిని కాలరాస్తుందని విమర్శించారు. సమావేశంలో కోట సుధాకర్, విద్యాసాగర్, ఉపేందర్, రాంచంద్రు, సత్యనారాయణ, వీరారెడ్డి, ఐలయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు టై,బెల్టుల పంపిణీ

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ మండలం వేంనూరు గ్రామశివారు అడ్డాసికుంట ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి వివేకనంద విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ చేశారు. అనంతరం ఎంఈవో మాట్లాడుతూ మారుమూల తండాలకు కనీస రోడ్డు సౌకర్యం లేనప్పటికి ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థులను విద్యావంతులుగా తీర్చిదిద్దుతున్నారన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బి.దేవ్‌సింగ్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కె.శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు బి.రాందాస్, సీఆర్పీ వీరన్న, తండావాసులు, అమృనాయక్, బద్యానాయక్, లింగ్యానాయక్, రజిత పాల్గొన్నారు.

మంత్రి తుమ్మలను పరామర్శించిన ఎమ్మెల్యే శంకర్‌నాయక్

మహబూబాబాద్ టౌన్: హైదరాబాద్‌లో రాష్ట్ర రోడ్లు భవనాలు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును మానుకోట ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ శుక్రవారం పరామర్శించారు. ఇటీవల మంత్రి అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్సపొందిన విషయం విధితమే. ఎమ్మెల్యే మంత్రి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

'స్వచ్ఛ వీక్‌లో లక్ష్యాలను పూర్తి చేయాలి'


సదస్సులో మాట్లాడుతున్న వెంకట్‌లాల్

గార్ల : స్వచ్ఛ భారత్ మిషన్ పథకం కింద చేపట్టిన స్పెషల్ డ్రైవ్ స్వచ్ఛ-వీక్ (వారం)లో మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేసి లక్ష్యాన్ని సాధించాలని ఎంపీపీ వెంకట్‌లాల్ సూచించారు. ఓడీఎఫ్ గ్రామాలపై శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. నిర్ణీత కాలవ్యవధిలో మరుగుదొడ్ల నిర్మాణాలను చేపట్టే విధానంపై అవగాహన కల్పించారు. ఈసదస్సులో ఎంపీపీ వెంకట్‌లాల్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రతీ ఇంట మరుగుదొడ్డి నిర్మించే విధంగా కృషి చేయాలన్నారు. సర్పంచ్‌లు ఎంపీటీసీలు గ్రామీణ ప్రాంతాల్లో చైతన్యం చేయాలని కోరారు. లబ్ధిదారులకు అవసరమైన మెటీరియల్ అందించడంలో అధికారులు చొరవ చూపాలన్నారు. ఇసుక కొరతను అధిగమించేందుకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం ఎస్‌బీఎం జిల్లా కో ఆర్డినేటర్ రవి కుమార్ అవగాహన కల్పించారు.

సదస్సులో ఎంపీడీవో అనురాధ, ఈవోపీఆర్డీ బాలరాజు, ఏఈ కిషోర్‌కుమార్, సర్పంచ్‌లు రమేష్, బుజ్జి, భూక్య రాందాస్, ఎంపీటీసీలు కిషన్, పద్మ, పాల్గొన్నారు.

వృత్తిలో నైపుణ్యం పెంపొందించుకోవాలి

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : స్వర్ణకారులు వృత్తిలో నైపుణ్యం పెంపొందించుకోవాలని ప్రధానమంత్రి కౌశల్ వికాస యోజన శిక్షకులు గురుఆనందన్, ఉల్లివెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో జిల్లాలోని 50 మంది స్వర్ణకారులకు పీఎంకేవీవై పథకంలో భాగంగా మధురైకి చెందిన గోల్డ్‌స్మిత్ ఆకాడమీ వారిచే అభరణాల తయారీలో శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో మోత్కూరి శంకర్, నారోజు మనోరమ, పమ్మి సనాతనాచారి, రాగి వెంకటమల్లాచారి, విజయగిరి వెంకటరాజయ్య, శివ, మహేష్, బ్రహ్మాచారి, సాంబశివరావు, సర్వేందర్, సోమేశ్వర్‌రావు, రాజేష్, నాగేంద్రచారి, నాని, పూర్ణచారి, రాము, వంశీకృష్ణ ఉన్నారు.

ఇనుగుర్తి హైస్కూల్లో తీజ్ వేడుకలు

కేసముద్రం : మండలంలోని ఇనుగుర్తి జడ్పీహైస్కూల్లో శుక్రవారం తీజ్ పండుగను నిర్వహించారు. పాఠశాల ఆవరణలో మంచె ఏర్పాటు చేసి గోదుమ బుట్టల్లో నారును పెంచారు. చివరి రోజున ఊరేగింపుగా చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గణపతిరావును అభినందించిన ప్రిన్సిపాల్


గణపతిరావు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : ఢిల్లీలో ఈనెల7 నుంచి 9వరకు జరిగిన జాతీయ విశ్వవిద్యాలయం విద్యాప్రణాళిక అంతర్జాల బోధన, మూల్యంకనంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర అధ్యాపకులు గణపతిరావు పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి.పోశయ్య తెలిపారు.

శుక్రవారం కళాశాలలో గణపతిరావును అభినందించారు. ఈ సందర్భంగా పోశయ్య మాట్లాడుతూ జాతీయస్థాయి వర్క్‌షాప్‌కు 5వేల మందికి పైగా దరఖాస్తులు చేసుకోగా 24 రాష్ట్రాల నుంచి 38 మందిని ఎంపిక చేయగా తె లంగాణ రాష్ట్రం నుంచి ముగ్గురిని ఎంపిక చేసినట్లు చెప్పారు. అందులో గణపతిరావు ఎంపిక కావడం హర్షనీయమన్నారు.

సరిహద్దు బోర్డుల ఏర్పాటు

కేసముద్రం : మండల పోలీస్‌స్టేషన్ పరిధిని సూచిస్తూ శుక్రవారం ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి బోర్డులను ఏర్పాటు చేశారు. కోరుకొండపల్లి గ్రామ శివారులో మహబూబాబాద్ జిల్లా సరిహద్దును సూచించే బోర్డును ఏర్పాటు చేశారు. ఇనుగుర్తి దాటిన తర్వాత నెల్లికుదురు మండలం వైపు, తాళ్లపూసపల్లి తర్వాత మహబూబాబాద్ వైపున, పెనుగొండ శివార్లలో మహబూబాబాద్, అర్పనపల్లి దాటిన తర్వాత గూడూరు మండలం వైపున పోలీస్‌పరిధిని సూచిస్తూ బోర్డులను ఏర్పాటు చేశారు.

పాము భయంతో బయటే ఉంటున్న పిల్లలు

కేసముద్రం : విలేజి కేసముద్రం చైతన్యనగర్‌కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో పాము భయం నెలకొంది. మూడు రోజుల క్రితం కేంద్రంలో పాము కనిపించడంతో పిల్లలను ఆగదిలోకి పంపించడంలేదు. కేంద్రం వెలుపలే భోజనం చేస్తూ ఇళ్లకు వెళ్లిపోతున్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో అడుగు భాగంలో బండరాళ్ల మధ్య సందులు ఉండడంతో పాము ఏ బండ కింద ఉందోనని నిర్వాహకులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు తెలిపినప్పటికీ పట్టించుకోవడంలేదని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

‘చెక్‌డ్యామ్‌లకు మరమ్మతు చేయాలి’

తొర్రూరు: మండల పరిధిలో వివిధ గ్రామాల్లో తెగిపోయిన చెక్‌డ్యాంలను మరమ్మతు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి మేకల కుమార్ కోరారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొర్రూరులోని గుండ్లవాగు వద్ద నిర్మించిన చెక్‌డ్యామ్‌లు నాసిరకం పనుల మూలంగా తెగిపోయినట్లు తెలిపారు. మండలంలోని జమస్థాన్‌పురం గ్రామంలో ఆకేరు వాగుపై నిర్మించిన చెక్‌డ్యామ్‌కు బుంగలు పడ్డాయన్నారు. తక్షణం తెగిపోయిన చెక్‌డ్యామ్‌ల స్థానంలో నూతనంగా చెక్‌డ్యాంలను నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జె.సోమిరెడ్డి, బొల్లం అశోక్, డొనుక దర్గయ్య, సాంబయ్య, శ్రీను, స్వామి, కుమార్, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

చినుకు పడితే చిత్తడే..

పలు గ్రామాల్లో వీధులన్నీ బురదమయం

నర్సింహులపేట: మండలంలోని పలు గ్రామాల్లో వీధులన్నీ బురదమయమై చినుకుపడితే చిత్తడే అన్నట్లుగా ఉన్నాయి. గ్రామాల్లో అంతర్గత రోడ్లకు సీసీ రోడ్డు సౌకర్యం లేకపోవడంతో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండల కేంద్రం, శివారు తండాలు, కౌసల్యదేవిపల్లి, కొమ్ములవంచ, శివారు సబ్‌స్టేషన్‌తండ, మధుతండ, బీల్యాతండ, జయపురం, శివారు తండలు, పెద్దనాగారం, రామన్న గూడెం, ముంగిమడుగు, బొజ్జన్నపేట, శివారు బీమ్లాతండ, పడమటి గూడెం గ్రామాల్లో అంతర్గత రోడ్లపై వర్షం నీరు చేరి బురద మయమైయ్యాయి. ప్రజలు ఇంటి నుంచి బయటకు వెళ్లే పరిస్థితి లేక పోవడం గమనార్హం. సైడ్ కాల్వల్లో చెత్తా చెదారం పేరుకుపోవడంతో మురికి నీరు వీధుల్లో చేరి దుర్గంధ భరితంగా మారి పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉన్నది. కాగా, ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకొన్న ఫలితం లేదని ప్రజలు వాపోతున్నారు. పాలకులు జీపీ సిబ్బంది సకాలంలో స్పందించి పారిశుధ్యం పనులు చేపట్టి ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



కౌసల్యదేవిపల్లిలో బురదమయంగా అంతర్గత రోడ్డు

పారిశుధ్య పనులు చేపట్టాలి

- బేతమల్ల రమేష్, బొజ్జన్నపేట



వర్షాల తీవ్రతకు గ్రామాలు, శివారు తండాల్లో అంతర్గత రోడ్లన్ని బురద మయంగా మారాయి. పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉన్నది. ప్రజలకు సీజనల్ వ్యాధుల ముప్పు పొంచి ఉన్నది. పంచాయతీ అధికారులు, పాలకులు చొరువ తీసుకొని సకాలంలో పారిశుధ్యం పనులు చేపట్టాలి.

‘అక్రమ కేసులు ఎత్తివేయాలి’



ఆర్‌డీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న న్యూడెమోక్రసీ నాయకులు

తొర్రూరు: న్యూడెమోక్రసీ నేత మధుపై అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరుతూ శుక్రవారం పట్టణ కేంద్రంలోని ఆర్‌డీవో కార్యాలయం వద్ద న్యూడెమోక్రసీ నాయకులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు చంద్రన్న మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో వామ పక్షాలను మిత్రులుగా భావించిన టీఆర్‌ఎస్ నేడు శత్రువులుగా భావించడం తగదన్నారు. పోడు రైతులు, దళిత గిరిజనులు ఆదివాసుల హక్కుల కోసం పోరాడిన న్యూడెమోక్రసీ నేత మధుపై అక్రమ కేసులు 16 బనాయించడం దారుణమన్నారు. ప్రజా ఉద్యమాల అణిచివేత ధోరణి కేసీఆర్ మానుకోవాలన్నారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్‌డీవో కార్యాలయంలో అందించారు. కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నాయకులు కొత్తపల్లి రవి, ముంజంపల్లి వీరన్న, భాస్కర్‌రెడ్డి, యాకయ్య, వెంకటయ్య, యాక సోములు, బాలకృష్ణ, శ్రీను పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

తొర్రూరు: నేడు వడ్డెకొత్తపల్లి ప్రధాన సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ పట్టణ ఏఈ రమేష్‌బాబు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ప్రజలు సహకరించాలని కోరారు.

నులిపురుగు మందు పంపిణీ

నర్సింహులపేట: మండల కేంద్రంతో పాటు, కౌసల్యదేవిపల్లి, ముంగిమడుగు గ్రామాల పరిధిలోని అంగన్‌వాడీ సెంటర్లల్లో ఉన్న చిన్నారులకు నులిపురుగు నివారణ మందులను శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు ఉన్నారు.

‘మోదీ నాయకత్వంలో దేశాభివృద్ధి’

చిన్నగూడూరు: ప్రధాని మోదీ నాయకత్వంలో దేశంలో అవినీతి, దోపిడి అంతమైందని, పేదల అభ్యున్నతికి కేంద్రం కృషి చేస్తోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాప సీతయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న శాసనసభ ఎన్నికల్లో బలం పుంజుకుటుందన్నారు. జాతీయ పార్టీలను యువత బలపర్చాలన్నారు. కార్యక్రమంలో నాయకులు దేవరశెట్టి లక్ష్మినారయణ, సతీష్, వెంకన్న, రాము తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి గాయాలు

దంతాలపల్లి: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదివే ఎన్.మహేష్‌కు ఖోఖో ఆడుతున్న క్రమంలో ఎడమ చేతికి గాయమైంది. దీంతో స్థానిక ఉపాధ్యాయులు పీహెచ్‌సీలో ప్రథమ చికిత్స చేయించి తొర్రూరులోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

నర్సింహులపేట: మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు శుక్రవారం మండల ఇన్‌చార్జి ఎంఈవో బి.వెంకన్న ముఖ్యఅతిథిగా పాల్గొని దుస్తులు పంపిణీ చేశారు. పాఠశాలకు చెందిన 210 మంది విద్యార్థులకు యూనిఫాంలను పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం లలీత, పూర్ణచందర్, వెంకటయ్య, ప్రసాద్, విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఫైలేరియా వ్యాధిని రూపుమాపాలి

డీఎంహెచ్‌వో శ్రీరాం

మరిపెడ : ఫైలేరియా(బోదకాలు) వ్యాధిని రూపుమాపాలని డీఎంహెచ్‌వో శ్రీరాం అన్నారు. శుక్రవారం మండలంలోని గుండెపుడి గ్రామంలో జాతీయ నులి పురుగుల నివారణలో భాగంగా అల్బెండాజోల్, ఫైలేరియా వ్యాధి వచ్చిన 19 మందికి ట్యాబ్లెట్(మాత్రలు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురికి నీటి వల్ల దోమలు చేరి గుడ్లు పెట్టి తద్వారా అధిక సంఖ్యలో పెరిగి దోమలు కాటు వేయడం తో ఈ వ్యాధి సంక్రమిస్తుందన్నారు. అందుకే ప్రజలంతా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే ఫైలేరియా దరి చేరదన్నారు. కార్యక్రమంలో మలేరియా అధికారి ఏ శ్రీనివాస్, ప్రాథమిక వైద్యాధికారి గుగులోతు రవి, సీసీ గోవర్ధన్, హెల్త్ సూపర్‌వైజర్లు మాణిక్యం, సదానందం, ఏఎన్‌ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



గుండెపుడి గ్రామంలో ఫైలేరియా మాత్రలను ఇస్తున్న డీఎంహెచ్‌వో శ్రీరాం ←

‘డీఎస్సీ వెంటనే నిర్వహించాలి’

మరిపెడ: రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 16 వేల ఉపాధ్యాయ పోస్టులకు డిఎస్సీని వెంటనే నిర్వహించాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పోలేపాక వెంకన్న డిమాండ్ చేశారు. శుక్రవారం మరిపెడలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ఎన్నికల ముందు లక్ష ఉద్యోగాలు ఇస్తామని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఉండవని ప్రగల్భాలు పలికిందన్నారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం మూడు సంవత్సరాలు గడుస్తున్న నేటి వరకు డిఎస్సీ వేయలేదన్నారు. కార్యక్రమంలో ప్రశాంత్, కృష్ణ, చంద్, సుమన్, రాజునాయక్, ప్రవీణ్ పాల్గొన్నారు.

‘నేడు సమావేశానికి హాజరు కావాలి’

తొర్రూరు: నేడు తొర్రూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉదయం 10 గంటలకు మధ్యాహ్న భోజనం నిర్వహణపై అవగాహన సమావేశం నిర్వహించనున్నట్లు ఎంఈవో మహంకాళి బుచ్చయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొర్రూరు, పెద్దవంగర, దంతాలపల్లి మండలాలకు చెందిన హెచ్‌ఎంలు, మధ్యాహ్న భోజనం వర్కర్లు హాజరుకావాలన్నారు.

‘నల్లబెల్లం విక్రయిస్తే కఠిన చర్యలు’

తొర్రూరు: గుడుంబా తయారికి ఉపయోగించే నల్లబెల్లం, పట్టిక, తెల్లబెల్లం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని తొర్రూరు ఎక్సైజ్ సీఐ కిషన్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని నెల్లికుదురు, నర్సింహులపేట, దంతాలపల్లి, మరిపెడ తొర్రూరు మండలాల పరిధిలో నిఘాను పెంచినట్లు తెలిపారు. బెల్లం విక్రయించే వారిపై పీడీయాక్టు ప్రకారం కేసులు నమోదు చేస్తామన్నారు.

బీజేపీ మండల అధ్యక్షుడిగా లక్ష్మణ్



చిన్నగూడూరు: భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులుగా గుగులోతు లక్ష్మణ్, దాసని నరేందర్‌ను నియమించినట్లు ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు యాప సీతయ్య తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకొన్నసందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

దంతాలపల్లి: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో శుక్రవారం 70వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తంతి తపాలా శాఖ ఆధ్వర్యంలో ‘గాంధీజీ స్ఫూర్తి దాత’ అనే అంశంపై విద్యార్థులకు వ్యాస రచన పోటీలను నిర్వహించారు. ఈసందర్భంగా 52 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈపోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో నగదు పారితోషకం ఇవ్వనున్నట్టు సబ్ పోస్ట్‌మాస్టర్ సతీష్ తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది ఉమేష్, క్రిష్ణ, ఉపాధ్యాయులు కుమారస్వామి, దస్రూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాలనే ఏర్పాటు చేయాలి : సీఐ

మరిపెడ: మట్టి వినాయక విగ్రహాలనే ఏర్పాటు చేయాలని సీఐ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం మరిపెడ పోలీస్ స్టేషన్‌లో డీజే యాజమానులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మండలంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద డీజే సిస్టమ్‌కు పర్మిషన్ తీసుకోవాలన్నారు. రాత్రి వేళల్లో డ్యాన్స్‌లు, అసభ్యకరమైన పాటలు పెట్టినట్లయితే దానికి బాధ్యులు డీజే యాజమానులే అన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు లావుడ్యా నరేష్, యాస నందీప్, పీసీలు మంగిలాల్, సమ్మిలాల్, బిచ్యానాయక్ పాల్గొన్నారు.

‘ప్రజలను అసౌకర్యానికి గురి చేయవద్దు’

చిన్నగూడూరు: వివాహ వేడుకలు,వినయక చవితి నవరాత్రుల ఉత్సవాలు ఇతర వేడుకల్లో మితిమీరిన సౌండ్ సిస్టంతో ప్రజలను అసౌకర్యానికి గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై చీరాల అరుణ్‌కూమార్ నిర్వహకులను హెచ్చరించారు.శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో డి జె సిస్టం అద్దెకు ఇచ్చేవారికి కౌన్సిలింగ్ నిర్వహించి పలు జాగ్రత్తలు, సూచనలు చేశారు.ముందస్తు అనుమతి పొందిన తరువాత డీజే సిస్టం వినియోగించాలన్నారు.

‘మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి’

దంతాలపల్లి: మరుగుదొడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో గవర్రాజు అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని గున్నేపల్లిలో ఇంటింటా మరుగుదొడ్ల నిర్మాణం కోసం సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అప్సర పాషా పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఎర్రబెల్లి పరామర్శ

తొర్రూరు(పెద్దవంగర): మండలంలోని గంట్లకుంట గ్రామంలో శుక్రవారం గుండెబోయిన కొమురయ్య(75) అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబాన్ని పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, సుధాకర్, యాదగిరిరావు పాల్గొన్నారు.

‘పిల్లల ఎదుగుదల అభివృద్ధిపై ప్రత్యేక పరిశీలన’

తొర్రూరు: అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లల ఎదుగుదల అభివృద్ధిపై ప్రత్యేక పరిశీలన చేపడుతున్నట్లు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆశాదేవి తెలిపారు. శుక్రవారం మండలంలోని మడిపెల్లి అంగన్‌వాడీ కేంద్రంలో ఆమె మాట్లాడుతూ పిల్లల్లో శారీరక, మానసిక ఎదుగుదల ప్రతీ మూడు నెలలకు ఒకసారి పరిశీలించి ఆరోగ్య సమస్యలు ఉన్న వారిని వైద్యులతో పరీక్షలు చేయిస్తామన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయులు అరుణ, ఉష శ్రీ పాల్గొన్నారు.

ఘనంగా తీజ్ పండుగ వేడుకలు

తొర్రూరు: మండలంలోని వెలికట్ట గ్రామ శివారు బోజ్యా తండా, హరిపిరాల గ్రామ శివారు భీముడు తండాలో శుక్రవారం గిరిజనులు ఘనంగా తీజ్ పండుగ వేడుకలను నిర్వహించారు. ప్రత్యేకంగా రూపొందించిన బుట్టల్లో గోధుమ విత్తనాలు చల్లి తొమ్మిది రోజుల పాటు పెళ్లి కాని యువతులు నీటిని పోస్తే కోరుకున్న భర్త లభిస్తాడని గిరిజనుల విశ్వాసం.

పేదల నోళ్లు కొట్టి పెట్టుబడిదారులకు పెడుతున్న పాలకులు

సీపీఎం జిల్లా కార్యదర్శి సాదులశ్రీనివాస్

మహబూబాబాద్ టౌన్ : దేశంలో బీజేపీ, రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వాలు పేదల నోళ్లు కొట్టి పెట్టుబడిదారులకు లక్షల కోట్లు దోచి పెడుతున్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ విమర్శించారు. పెద్దలకు అనుకూలంగా ఉండే విధంగా ఆర్థిక విధానాలు అమలు చేస్తూ పేదలపై ఆర్థిక భారాన్ని మోపుతున్నారని ధ్వజమెత్తారు. స్థానిక పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో శుక్రవారం తోట శ్రీనివాస్ అధ్యక్షతన సీపీఎం పట్టణ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో విదేశీబ్యాంకుల్లో ఉన్న స్వదేశి నగదును తీసుకువచ్చి ప్రతిపేదవాడి బ్యాంకు ఖాతాలో జమచేస్తామని మోదీ చెప్పిన మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. పెద్దనోట్లు రద్దుచేసి దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీశారని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజల పక్షాన పోరాడే ప్రతిపక్షాల గొంతును సీఎం కేసీఆర్ నొక్కుతున్నారని విమర్శించారు. నిర్బంద పాలన సాగిస్తూ ప్రశ్నించే వారిపై దాడులు చేస్తూ కేసులు నమోదు చేయిస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబం మాటల గారడీ చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. జీఎస్టీతో రాష్ట్రానికి రూ.20వేల కోట్ల నష్టం వస్తుందని చెబుతున్న కేసీఆర్ కేంద్రం నిర్ణయానికి ఎందుకు మద్దతు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పట్టణ కార్యదర్శి రాజమౌళి, సూర్నపు సోమయ్య, ప్రమీల, నాగన్న, మల్లయ్య, సీతారాం, రాజు, లలిత పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సాదుల శ్రీనివాస్



WANTED
★ Wanted Trained & Experienced P.E.T & Telugu Teacher for I to VII Classes Intrested Candidates Can Contact: 9440150436

AJW- 10906

WANTED
★ WGL లో ప్రముఖ ఆసుపత్రి ఫార్మసీలో కంప్యూటర్ ఆపరేటర్స్ & హెల్పర్స్‌గా పనిచేయుటకు అనుభవంగల అభ్యర్థులు కావలెను. సంప్ర: 9491326286, 9000363463

AJW-226

WANTED
★ ప్రముఖ రెసిడెన్సియల్ విద్యసంస్థలో వంటచేయుటకు ఆడవంట మనిషి కావలెను. హాస్టల్‌లో ఉండేవారికి ప్రాధాన్యత. IV & V Class to Teach EVS & Maths Female వార్డెన్స్ కావలెను. Cell: 9963203554, 9542692397

AJW-395691

డ్రైవర్ కావలెను
★ హన్మకొండ స్వచ్ఛంద సంస్థ స్కూల్ కొరకు బ్యాడ్జి ఉండి 40 సంII పై వయస్సు కలిగి ఉన్నవారు మరియు 24గంII స్వచ్ఛంద సంస్థలో ఉండేవారు డ్రైవర్ కావలెను. సంప్ర: 9849038142

AJW-5937

WANTED
★ హన్మకొండ లోకల్‌లో పనిచేయుటకు రిసెప్షనీస్ట్‌లు, టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్ కావలెను. జీతం: 8000/- నుండి 10.000/- వరకు. సంప్ర: 8297193237

AJW-395692

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను
★ హన్మకొండ, వరంగల్‌లో సెక్యూరిటీగార్డ్స్, సూపర్‌వైజర్స్, హౌస్ కీపింగ్ స్త్రీలు / పురుషులు కావలెను. జీతం: 8000/- నుండి 12000/- వరకు. సంప్ర: 8297193271

AJW-395693

కావలెను
★ నర్సంపేట పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు (ఐడియా కంపెనీ) లో యువతీ, యువకులు కావలెను. మంచి జీతంతో పాటు ఇన్సెంటివ్ కలదు. ఆసక్తి గలవారు ఆ క్రింది నెంబర్‌కి సంప్ర: 9912001471

AJW- 395720

పాఠకులకు సూచన:
క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.

బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.

పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

HOUSE FOR SALE
★ 50 లక్షలకే ఉప్పల్ దగ్గర H.M.D.A అప్రూవుడ్‌తో Delux IN.D.P బీబీనగర్‌లో I.N.D.P House's 16 లక్షలకే ఫుల్ ఫర్నిచర్ కలవు. సంప్ర: 9010230303

AJW-395829

కుడా లే అవుట్ ప్లాట్లకై
★ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో అభివృద్ధి చేసిన కుడా ఆమోదించిన లే అవుట్ ప్లాట్ల కై సం.ప్ర : 9032111600

AJW-386969

PLOT FOR SALE
★ నర్సంపేట్ రోడ్ జాన్‌పీరీలు పెట్రోల్‌పంప్ ప్రక్కన మేన్‌రోడ్‌కు 565 గజాల North Facing ప్లాట్ అమ్మకానికి కలదు, సంప్ర: 8008552558

AJW-10838

PLOTS FOR SALE
★ వరంగల్ భట్టుపల్లిలో వైష్ణవి ఎన్ క్లేవ్ మరియు ఆవాస ఎన్ క్లేవ్‌లో కూడా లే అవుట్ ప్లాట్లు అమ్మబడును. సంప్ర : 7660008666, 8897157403

AJW- 22796

కేవలము 2 1/2 నెలల్లోనే ఇంటర్/డిగ్రీ
★ కేవలము 21/2 నెలల్లోనే ఇంటర్ / డిగ్రీ, బి.టెక్, ఎమ్.టెక్, MBA, M.Phil, Phd పూర్తి Eligible for Govt & Private Jobs C/o DSR కాలేజీ HNK. Cell: 9346634381

AJW-10903

MBBS / BDS సీట్ల కొరకు సంప్రదించగలరు
★ MBBS / BDS సీట్ల కొరకు సంప్రదించగలరు. Note: Neet Qualified Mobile No: 9000256006

AJW-10907

3+2 స్కీం కలదు

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-

గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

SEXOLOGIST
★ అన్ని రకాల సెక్స్ సమస్యలు మరియు చర్మ వ్యాధులకు సంప్ర॥ డా॥ ఎల్. కృపాదానం, MD, DVL, DA, FCSEPI, FACS (USA), S.R. కాలేజ్ ప్రక్కన, కాకాజీ కాలనీ, హన్మకొండ. సెల్ : 9394337099

AJW-5935

FREEDOM OFFER
★ Freedom Offer : ఉచిత కంప్యూటర్ శిక్షణ, ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్, ఎటువంటి ఫీజు లేదు. 200 స్టూడెంట్స్‌కి మాత్రమే. Softech Computers, HNK విద్యార్థి కంప్యూటర్స్. WGL 9290363636

AJW-10893

మేరి క్యాండిల్స్
★ మా వద్ద క్యాండిల్ తయారి శిక్షణ ఇవ్వబడును. And 100% బై బ్యాక్ సౌకర్యం కలదు. 250/- రుసుము వర్తించును. హోమ్‌నీడ్స్ తయారి శిక్షణ ఇవ్వబడును. Hnk సంప్ర: 8297263586, 8074135594

AJW-395887

పర్సనల్ లోన్స్
★ Govt, Pvt ఉద్యోగస్తులకు పర్సనల్ లోన్స్ ఇవ్వబడును మరియు బిజినెస్ లోన్స్, మార్టిగేజ్ లోన్స్, Housing లోన్స్, పర్చేసింగ్ లోన్స్, కన్‌స్ట్రక్షన్ లోన్స్ మరియు వ్యవసాయ (అగ్రికల్చర్) మార్టిగేజ్ లోన్స్ ఇవ్వబడును. HNK Cell: 7036139928

AJW-911

లోన్స్
★ Govt & Pvt బ్యాంక్‌లో పర్సనల్, మార్టిగేజ్, బిజినెస్ & హోమ్‌లోన్స్ చేయబడును. సిబిల్ ప్రాబ్లమ్ ఉన్న చేయబడును. సంప్ర: 7207182367, 7989382686

AJW-395695

కేవలము 3 నెలల్లోనే డిగ్రీ
★ కేవలము 3 నెల్లో B.A, B.Com, B.Sc, డిప్లొమా B.Tech, M.Tech పూర్తి చేసుకోవచ్చు. UGC (Approved) Cont: శ్రీ వైష్ణవి ఎడ్యుకేషనల్ అకాడమి, మయూరిమాల్, నయిమ్‌నగర్ HNK. Cell: 9866157999, 0870-2557999

AJW-10886

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ
9985400013
9985406217

వరంగల్
9985406505
9985406150

జనగామ
9985406775

మహబూబాబాద్
9985408211

భూపాలపల్లి
9985401232

తొర్రూర్
9985408003

పరకాల
9985411677

నర్సంపేట
9985418040

❖ సినిమాలు ❖

వరంగల్ అర్బన్ జిల్లా

వరంగల్
దేవి: వాసుకి
ఎస్-2 సినిమాస్: గౌతమ్‌నంద, ఫిదా, నక్షత్రం, డున్‌కిర్క్, నిన్నుకోరి
వెంకట్రామ: నక్షత్రం
రాధిక: దర్శకుడు
రామ్: ఫిదా
లక్ష్మణ్: ముబారకన్ (హిందీ)
జెమిని స్క్రీన్-1: గౌతమ్‌నంద
జెమిని స్క్రీన్-2: నిన్నుకోరి
రామకృష్ణ: గ్రీన్‌కార్డ్

హన్మకొండ
అమృత: ఫిదా
అశోక: గౌతమ్‌నంద
శ్రీ విజయ: నక్షత్రం
శ్రీదేవి మాల్: లై,జయజానకినాయక
శ్రీదేవి మాల్: ఫిదా, గౌతమ్‌నంద
శ్రీదేవి మాల్: నేనేరాజునేనే మంత్రి

కాజీపేట
భవాని: ఫిదా
శాంభవి:గౌతమ్‌నంద

● మహబూబాబాద్

మహబూబాబాద్
ముకుంద్ : జయ జానకి నాయకి
లక్ష్మి : ఫిదా
వెంకట్రామ : నక్షత్రం
శ్రీనివాస : నేనేరాజు నేనే మంత్రి

కేసముద్రం
మోహన్ : నక్షత్రం

మరిపెడ
వెంకటేశ్వర: వైశాఖం
లక్ష్మి : ఫిదా
శాంతి : గౌతమ్‌నందా

డోర్నకల్
శ్రీలక్ష్మి : డీజే దువ్వాడ జగన్నాథం

తొర్రూరు
రామకృష్ణ : ఫిదా
అశ్విని : జయజానకినాయక
వెంకటేశ్వర : లై

-మహబూబాబాద్ టౌన్

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 8




మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. చిట్‌ఫండ్‌లు, పొదుపు పథకాలు లాభిస్తాయి. చిన్నారుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సంకల్పం నెరవేరుతుంది.




వృషభరాశి: (ఏప్రిల్21-మే20): దూరంలో ఉన్న ప్రియతములు ఇల్లు చేరుతారు. వేడుకలు, బృందకార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తారు. రాజకీయ, సినీరంగాల వారు కీలక పదువులు అందుకుంటారు. కీలక పత్రాలు అందుకుంటారు.



మిథునరాశి: (మే21-జూన్21): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రముఖుల్ని కలుసుకుంటారు. బహుమతులు ఇచ్చి పుచ్చుకుంటారు. లక్ష్యం నెరవేరుతుంది.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): కొత్త వ్యూహాలు అమలు చేసి సత్ఫలితాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రవాణా రంగాల వారికి అనుకూలం. నూతన ప్రాజెక్టులను విజయవంతంగా చేపడతారు. మనసు ఉల్లాసంగా ఉంటుంది.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సంస్మరణలు, ఆధ్యాత్మిక సమావేశాల్లో పాల్గొంటారు. పూర్వ మిత్రులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. యోగ, ధ్యానాలపై దృష్టి పెడతారు.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆస్పత్రులు, ఫార్మా, రెస్టారెంట్లు, రిక్రియేషన్ రంగాల వారు పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి ప్రోత్సాహకరం. విందు వినోదాల్లో ఉల్లాసంగా పాల్గొంటారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతములకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. బంధుమిత్రులతో సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): గృహావసరాల కోసం అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల సహకారం లభిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకర సమయం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బంధుమిత్రుల కలయిక ఆనందం కలిస్తుంది. జనసంబంధాలు విస్తరిస్తాయి. స్టేషనరీ, ప్రింటింగ్, కమ్యూనికేషన్ల రంగాల వారికి శుభప్రదం. ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అనుకూలం. సహోద్యోగుల ఆర్థిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, చిట్‌ఫండ్‌లలో పనిచేసే వారికి ప్రోత్సాహకరం

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

విడుదలైన ఖైదీలకు ఉపాధి కల్పిస్తున్నాం

అన్ని జైళ్లను ఆధునీకరిస్తున్నాం..

గణనీయంగా తగ్గిన నేరస్తుల సంఖ్య

రాష్ట్ర జైళ్ల శాఖ ఐజీ ఆకుల నర్సింహ



సెంట్రల్ జైలు ఆవరణలో పర్యటిస్తున్న రాష్ట్ర జైళ్ల శాఖ ఐజీ నర్సింహ

వరంగల్ అర్బన్ క్రైం : తెలంగాణలోని అన్ని జైళ్లలో శిక్ష అనుభవించి విడుదలైన ఖైదీలు మానసికంగా, శారీరకంగా కుంగిపోకుండా ఉండేందుకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని రాష్ట్ర జైళ్ల శాఖ ఐజీ ఆకుల నర్సింహ అన్నారు. ఇటీవల ఐజీగా పదోన్నతి పొందిన ఆయన శుక్రవారం వరంగల్ సెంట్రల్ జైలుకు తొలిసారిగా వచ్చారు. సిబ్బంది గౌరవ వందనం స్వీకరించి జైలులో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం జైలు ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఐజీ మాట్లాడుతూ రాష్ట్ర జైళ్ల శాఖ విధి విధానాల్లో చాలా మార్పులు వచ్చాయన్నారు.

డీజీ వీకే సింగ్ నేతృత్వంలో చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఖైదీల సంక్షేమం కోసం పలు సంస్కరణలు చేపడుతున్నట్లు చెప్పారు. ఖైదీల మానసిక పరివర్తనలో మార్పు తేవడానికి 'ఉన్నతి' కార్యక్రమం చేపట్టడంతో విడుదలైన వారు జైలుకు రావాలంటేనే అనాసక్తి చూపుతున్నారన్నారు. అలాగే జైళ్లలో ఖైదీల సంఖ్య గణనీయంగా తగ్గిందని అన్నారు. 2016లో కేసీఆర్ ప్రభుత్వం 250మంది ఖైదీలకు సత్ప్రవర్తన కింద క్షమాభిక్ష పెట్టి విడుదల చేయడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జైళ్ల అభివృద్ధికి ప్రభుత్వం రూ.10కోట్ల ప్రత్యేక బడ్జెట్ విడుదల చేయగా జిల్లా జైళ్లు, సబ్ జైళ్లలో సీసీకెమెరాలు, వైర్‌లెస్ సెట్లు, అధునాతన సాంకేతిక పరికరాలు అమర్చినట్లు పేర్కొన్నారు.

రాష్ట్రంలోని జైళ్లు కారాగారాలుగా కాకుండా కర్మాగారాలుగా విలసిల్లుతున్నాయని ఐజీ నర్సింహ తెలిపారు. ఇక్కడ తయారైన స్టీల్, ఉడ్ ఫర్నిచర్, డ్రెస్ దేశ వ్యాప్తంగా 'మైనేషన్' పేరుతో మంచి విక్రయాలు జరుగుతున్నాయన్నారు. గతంలో జైళ్ల శాఖ ఆధ్వర్యంలో 3 పెట్రోల్ పంపులుఉండగా, ఇప్పుడు 15కు చేరాయని, మరికొద్ది రోజుల్లో 100 పెట్రోల్ పంపులకు చేరుకుంటామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జైళ్లలో వందకు వంద శాతం అక్షరాస్యత కార్యక్రమం చేపడుతూ గ్రాండ్ విజన్‌లో భాగంగా ఎంప్లాయిమెంట్ జనరేట్ చేస్తున్నామన్నారు. ప్రపంచంలో ఎక్కడా ఖైదీల కుటుంబాలకు, పిల్లల పెళ్లిళ్లు, చదువులకు రుణాలు ఇచ్చే సదుపాయం లేదని గుర్తుచేశారు. జైళ్ల శాఖ పెట్రోల్ పంపులలో విడుదలైన ఖైదీలకు పట్టణాల్లో రూ.12వేలు గ్రామీణ ప్రాంతాల్లో రూ.9వేల వేతనం ఇస్తున్నామని చెప్పారు. అలాగే 2018లో కొందరు క్రమశిక్షణ కలిగిన ఖైదీల విడుదల కోసం డీజీ ప్రత్యేక కమిటీని వేశారన్నారని ఆయన వివరించారు. అలాగే చర్లపల్లిలో కారాగారంలో నడుస్తున్న 'ఆయుర్వేద విలేజ్' ద్వారా నెలకు రూ.4లక్షల ఆదాయం వస్తుందని అన్నారు. కాగా, విడుదలైన ఖైదీలకు జైళ్ల శాఖ ఆశాజ్యోతిగా వెలుగుతుందని ఐజీ నర్సింహ పేర్కొన్నారు.

16న రూరల్ జిల్లాకు సీఎం కేసీఆర్

సంగెం మండలంలో టెక్స్‌టైల్ పార్కుకు శంకుస్థాపన

వరంగల్ రూరల్ జిల్లా కేంద్రంపై రానున్న స్పష్టత?

వరంగల్ రూరల్, ఆంధ్రజ్యోతి : ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఈ నెల 16న వరంగల్ రూరల్ జిల్లాకు రానున్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన పర్యటన ఖరారైంది. సంగెం మండలంలోని చింతలపెల్లి గ్రామంలో ఏర్పాటుచేయనున్న టెక్స్‌టైల్ పార్కు శంకుస్థాపనకు సీఎం వస్తున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. 1200 ఎకరాల్లో ఏర్పాటు చేయబోయే టెక్స్‌టైల్ పార్కుకు ఇప్పటికే స్థల సేకరణ సహా మిగతా పనులన్నింటినీ అధికారులు పూర్తిచేశారు. శంకుస్థాపన తర్వాత పనులు శరవేగంగా సాగనున్నాయి. ఈ పార్కుతో లక్ష మందికి ఉపాధి అవకాశాలు ఏర్పడనున్నాయి. ఇది అందుబాటులోకి వస్తే తెలంగాణ నుంచి సూరత్, ఇతర ప్రాంతాలకు ప్రతీ ఏటా జరిగే వలసలు తగ్గుతాయని ప్రభుత్వం భావిస్తోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డప్పటి నుంచి చేనేత కార్మికుల బతుకులను బాగు చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం చేపట్టిన పలు పథకాలు చేనేతలకు ఉపాధి కల్పించేవిధంగా ఉన్నాయి. పాఠశాలలు, కళాశాలలు హాస్టళ్లలో విద్యార్థులకు అందించే దుస్తులు, తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ చీరలు,రంజాన్, క్రిస్మస్ పర్వదినాల సందర్భంగా వారికి అందించే దుస్తులను అందించే బాధ్యతలను స్థానిక నేతన్నలకు అప్పగిస్తున్నారు. ఈక్రమంలో రూరల్ జిల్లాలో టెక్స్‌టైల్ పార్కును ప్రారంభిస్తే లక్ష మందికిఉపాధితో పాటు జిల్లాకు పార్కు తలమాణికం కానుంది.



జిల్లా కేంద్రంపై రానున్న స్పష్టత..

టెక్స్‌టైల్ పార్కుకు శంకుస్థాపన అనంతరం నిర్వహించే బహిరంగ సభలో సీఎం రూరల్ జిల్లా కేంద్రంపై స్పష్టత ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే మొగిలిచర్లలో కలెక్టరేట్‌ఏర్పాటును ఉపసంహరించుకున్న ప్రభుత్వం జిల్లా కేంద్రాన్ని అజంజాహి మిల్లులో ఖరారు చేసే అవకాశాలున్నాయి. ఈ మేరకు 16న స్పష్టమైన ఆదేశాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని జిల్లా ప్రజలు భావిస్తున్నారు.

ఎట్టకేలకు పరిశ్రమకు అడుగులు..

జిల్లాలో వస్త్ర పరిశ్రమ ఏర్పాటుకు ఎట్టకేలకు అడుగులు పడుతున్నాయి. టెక్స్‌టైల్ పార్కుకు కేంద్ర ప్రభుత్వం రూ.1200 కోట్లు అందిస్తున్నందున కేంద్ర జౌళి శాఖ మంత్రి స్మృతిఇరానీని సైతం శంకుస్థాపన కార్యక్రమానికి ఆహ్వానించాలని బీజేపీ నేతలు అంటున్నారు. కేంద్ర మంత్రిని ఆహ్వానించకపోతే శంకుస్థాపనను అడ్డుకుంటామంటున్నారు.

కోటగుళ్ల శిల్పసంపద అద్భుతం

అమెరికా ప్రొఫెసర్ వ్యాగనర్

గణపురం(జయశంకర్ జిల్లా) : గణపురం మండల కేంద్రంలో కాకతీయులు నిర్మించిన కోటగుళ్ల(గణపేశ్వరాలయం) శిల్ప కళా సంపద అద్భుతమని అమెరికా ప్రొఫెసర్ ఫిలప్ బి వ్యాగనర్ అన్నారు. పురావస్తుశాఖ విశ్రాంత డిప్యూటీ డైరెక్టర్ రంగాచార్యులతో కలిసి శుక్రవారం ఆయన కోటగుళ్లను సందర్శించారు. అమెరికాలోని బోస్టన్ యూనివర్సిటీకి చెందిన తాను డక్కన్ హెరిటేజ్ ఫౌండేషన్ సహకారంతో గైడ్ ఆన్ కాకతీయ మాన్యుమెంట్స్ అనే పుస్తక రచనలో భాగంగా కోటగుళ్లను సందర్శించడం జరిగిందని తెలిపారు.

కాకతీయుల శిల్ప సంపదకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడానికి టూర్ గైడ్ అండ్ కాకతీయ హెరిటేజ్ బుక్‌ను తయారు చేస్తున్నామని ఆయన చెప్పారు. దానిలో భాగంగా పురాతన ఆలయాల వివరాలు తెలుసుకోవడంతో పాటు వాటి చిత్రాలను పుస్తకంలో పొందుపర్చడానికి ఫొటోలు తీస్తున్నామన్నారు. ఇందుకోసం అనుభవజ్ఞులైన ఫొటోగ్రాఫర్లను హంపీ నుంచి తీసుకురావడం జరిగిందని ప్రొఫెసర్ ఫిలప్ బి వ్యాగనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్లు సురేంద్రనాథ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసంతోనే విజయం

వ్యక్తిత్వ వికాస నిపుణుడు బీవీ పట్టాభిరామ్



మాట్లాడుతున్న బీవీ పట్టాభిరామ్

నిట్‌క్యాంపస్(కాజీపేట) : విద్యార్థులు ఏ రంగంలో ఎదగాలనుకున్నా ఆత్మవిశ్వాసం ఉంటేనే విజయం సాధిస్తారని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు డాక్టర్ బీవీ పట్టాభిరామ్ అన్నారు. కాజీపేటలోని నిట్ ఆడిటోరియంలో శుక్రవారం సామాజిక సంస్థ ఇంపాక్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మూడు రోజుల వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతుల కార్యక్రమం ప్రారంభమైంది. సంస్థ నిర్వాహకుడు గార్లపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీవీ పట్టాభిరామ్ హాజరై మాట్లాడారు. కష్టపడటంలో విద్యార్థులు రాజీ పడకూడదని అన్నారు. విద్యార్థులు ఒత్తిడి తగ్గించుకునే మార్గాలను అవలంభించాలని సూచించారు. ఎవరైనా మానసిక స్థితిగతులను క్రమపద్ధతిలో ఉండే విధంగా చూసుకోవాలని చెప్పారు.

నిట్ డైరెక్టర్ జీఆర్‌సీ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కెరియర్‌లో ఎదగాలంటే నిరంతర కృషి అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయకుమార్, కార్పొరేటర్ గుండా ప్రకాశ్‌రావు, ఇంపాక్ట్ ఫౌండర్ గంపా నాగేశ్వర్‌రావు, డాక్టర్ చిరంజీవి, జగన్ గురూజీ, ఇంపాక్ట్ శిక్షకులు కొత్తగట్టు అశోక్, పృథ్వీరాజ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ వ్యవసాయ మార్కెట్‌కు

మూడు రోజులు సెలవులు

వరంగల్ టౌన్ : వరంగల్ వ్యవసాయ మార్కెట్‌కు వరుసగా మూడు రోజుల పాటు సెలవులు ప్రకటించినట్లు మార్కెట్ చైర్మన్ కొంపల్లి ధర్మరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం సాధారణ సెలవు, సోమవారం కృష్ణాష్టమి, మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్కెట్‌కు సెలవులు ప్రకటించినట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఉమ్మడి జిల్లా రైతులు గమనించాలని ఆయన కోరారు.

ఎస్సారెస్పీ కాదు...టీఆర్ఎస్ పునరుజ్జీవ సభ

● ప్రజల పక్షాన మాట్లాడితే ప్రాజెక్టులను అడ్డుకున్నట్టా.. ● టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రేవూరి ప్రకాశ్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రేవూరి ప్రకాశ్‌రెడ్డి

కలెక్టరేట్(వరంగల్ అర్బన్): ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టింది ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకం కాదని... అది టీఆర్ఎస్ పునరుజ్జీవ సభ అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రేవూరి ప్రకాశ్‌రెడ్డి విమర్శించారు. గత మూడు రోజులుగా ముఖ్యమంత్రి మాటలు వింటుంటే ప్రజలను మరోసారి మోసం చేయడానికి సిద్ధమవుతున్నారని అన్నారు. హన్మకొండలోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాము ప్రాజెక్టుల నిర్మాణానికి వ్యతిరేకం కాదని...పునరుజ్జీవం పేరుతో ప్రజాధనం వృథా చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. తెలంగాణకే తలమాణికం అయిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు కేసీఆర్ కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలోనే అన్యాయం జరిగిందన్నారు. మహారాష్ట్రతో 'మహా'ఒప్పందం అన్న టీఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేయడానికి చూస్తోందన్నారు. తుమ్మిడిహట్టి నుంచి 160 టీఎంసీల నీటిని తెలంగాణ వాడుకోవడానికి మహారాష్ట్ర అభ్యంతరం తెలుపలేదన్నారు. తుమ్మిడిహట్టి ఎత్తు పెంచితే 1800 ఎకరాలు ముంపునకు గురవుతున్నాయని ఎత్తు 148 అడుగులకు ఒప్పుకోవడం వలన తెలంగాణ ప్రజలు భారీ ఎత్తున నష్టపోవాల్సి వస్తోందన్నారు. దేవాదుల ప్రాజెక్ట్ ఇప్పటి వరకు పూర్తిచేయని తెలంగాణసర్కార్ రీడిజైన్ పేరుతో ఆంధ్రావాళ్ళకు కాంట్రాక్టులు అప్పగిస్తుందని అనుమానం వ్యక్తం చేశారు. రైతులకు న్యాయం చేయండని అడిగితే ప్రతిపక్షాలు ప్రాజెక్టులు అడ్డుకుంటున్నాయని అనడం సరైంది కాదన్నారు. కుట్రపూరిత ఆలోచనలతో ప్రతిపక్షాలపై విమర్శలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. నేరేళ్ళ ఘటన జరిగిన నెలరోజులకు మంత్రి కేటీఆర్ వెళ్ళడం సిగ్గుచేటన్నారు.

టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈగ మల్లేశం మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అధికారంలోకి రాకముందు ప్రజల అభిప్రాయంమేరకే నిర్ణయాలు తీసుకుంటానని చెప్పిన కేసీఆర్ ఇప్పుడు ఏకపక్ష నిర్ణయాలతో ప్రజలను దోచుకుంటున్నారని విమర్శించారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రజా ధనాన్ని దండుకోవడం కోసం మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాలు ప్రారంభించారని అనుమానం వ్యక్తం చేశారు. తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ విఫలమయ్యారని, రాజరిక పాలన తప్ప ప్రజాస్వామ్య పాలన రాష్ట్రంలో లేదని మండిపడ్డారు. ఈ సమావేశంలో జనగామ జిల్లా అధ్యక్షుడు కొండెం మధుసూదన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి అశోక్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జాటోతు సంతోష్ నాయక్, మార్గం సారంగం, బైరపాక ప్రభాకర్, సతీష్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

నేరేళ్ల ఘటనపై హైకోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరపాలి

శ్రీరాంసాగర్ కాదు.. సీఎం రాజకీయ పునరుజ్జీవ సభ : మాజీ చీఫ్ విప్ గండ్ర


మాట్లాడుతున్న గండ్ర

వరంగల్ సిటీ : సిరిసిల్ల జిల్లా నేరేళ్లలో దళితులు, బడుగు బలహీనవర్గాలపై జరిగిన అమానుషదాడులపై రాష్ట్ర హైకోర్టు సిట్టింగ్ జడ్జిచేత విచారణ జరపాలని మాజీ చీఫ్ విప్ గండ్ర వెంకటరమణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం హన్మకొండ వడ్డేపల్లిలోని తననివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రమణారెడ్డి మాట్లాడారు. నేరేళ్ల ఘటనపై కాంగ్రెస్ నిరసన తెలిపితే రాద్ధాంతం అన్న మంత్రి కేటీఆర్.. ఎస్ఐని ఎందుకు సస్పెండ్ చేశారో తెలపాలన్నారు. కాంగ్రెస్ నేతలను టూరిస్టులన్న కేటీఆర్.. ఇప్పుడేం చెబుతారని ప్రశ్నించారు. ఎస్ఐ సస్పెండ్‌తో సరిపోదని సిరిసిల్ల ఎస్పీని సస్పెండ్ చేయాలని రమణారెడ్డి డిమాండ్ చేశారు. 2గంటల పాటు మీడియా సమావేశంలో మాట్లాడిన సీఎం కేసీఆర్.. నేరేళ్ల గురించి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు.

టీఆర్ఎస్ డౌన్‌ఫాల్ అవుతుందని, కాంగ్రెస్‌కు పెరుగుతున్న ఆదరణ చూసి సీఎం కేసీఆర్ శ్రీరాంసాగర్ పునరుజ్జీవ సభ నిర్వహించారని రమణారెడ్డి విమర్శించారు. పోచంపాడు సభను కేసీఆర్ రాజకీయ పునరుజ్జీవం కోసం పెట్టుకున్న సభగా అభివర్ణించారు. నాడు టీఆర్ఎస్‌ను దూషించి పదవుల కోసం ఆ పార్టీలో చేరిన తలసాని శ్రీనివాస్ యాదవ్, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్‌రెడ్డిలు నైతికతను మరిచి ఇతరులను దూషిస్తున్నారని మండిపడ్డారు.

నేతలు పశ్చాతాపపడుతున్నారు..

కాంగ్రెస్‌లోకి తిరిగి డి.శ్రీనివాస్ వస్తున్నారనే ప్రచారంపై రమణారెడ్డి స్పందిస్తూ.. టీఆర్ఎస్‌లోకి వెళ్లిన కాంగ్రెస్ నేతలంతా పశ్చాతాపపడుతున్నారని అన్నారు. 'ఘర్ వాపసీ' ఆరంభం కానుందని రమణారెడ్డి మీడియా ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు. ఈ సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నమిండ్ల శ్రీనివాస్, గ్రేటర్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి, వీసం సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

101 కిలోల ఎండు గంజాయి పట్టివేత

ఆరుగురు నిందితుల అరెస్టు

పోలీసు కమిషనర్ సుధీర్‌బాబు వెల్లడి


స్వాధీనం చేసుకున్న గంజాయితో పాటు నిందితుల అరెస్టు చూపిస్తున్న సీపీ సుధీర్‌బాబు

వరంగల్ అర్బన్ క్రైం: వరంగల్ కమిషనరేట్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన నార్కోటిక్స్ విభాగం పోలీసులు రూ.5లక్షల విలువైన ఎండు గంజాయిని పట్టుకున్నట్లు పోలీసు కమిషనర్ జి.సుధీర్‌బాబు తెలిపారు. హన్మకొండలోని కమిషనరేట్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్వాధీనం చేసుకున్న గంజాయిని ప్రదర్శించి నిందితుల అరెస్టు చూపించారు. ఈ సందర్భంగా సీపీ సుధీర్‌బాబు మాట్లాడుతూ వరంగల్ రూరల్ జిల్లా నెక్కొండ మండలం దీక్షకుంట గ్రామానికి చెందిన బానోతు సక్రూ, మెరుగు గణేష్ అలియాస్ గణపతి, నర్సంపేట మండలం ముత్తోజీపేట కొండసముద్రంకు చెందిన దరావత్ వీరన్న, నర్సంపేట మండలం దాసరిపల్లెకు చెందిన ముద్దం చిన్నమల్లు, కూకట్ల ఐలయ్యలతో పాటు శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన రూపిరెడ్డి బుచ్చిరెడ్డిలు గత ఖరీఫ్ సీజన్‌లో తమ వ్యవసాయ భూముల్లో పత్తి, మిరప పంటల్లో మిశ్రమ పంటగా గంజాయిని సాగు చేశారు. అయితే గంజాయిని శుద్ధిచేసి ఇళ్లలో భద్రపర్చారు.

ఇటీవల కమిషనరేట్ పరిధిలో ఏర్పడిన నార్కోటిక్స్ అధికారులకు పక్కా సమాచారం అందడంతో స్థానిక పోలీసు సిబ్బంది సహకారంతో గంజాయి సాగుదారుల ఇళ్లపై మూకుమ్మడిగా దాడులు చేశారు. ఈ దాడుల్లో దీక్షకుంటలో 42కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. అదేవిధంగా నర్సంపేట దాసరిపల్లిలో 39కిలోల గంజాయిని పట్టుకుని ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పత్తిపాక గ్రామంలో 20కిలోల గంజాయిని పట్టుకుని ఒకరిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. మొత్తంగా ఆరుగురు వ్యక్తుల నుంచి 101కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్టు సీపీ వెల్లడించారు. ఈ మేరకు గంజాయి సాగుదారులను అదుపులోకి తీసుకుని విచారించగా వ్యవసాయ భూముల్లో సాగు చేసిన గంజాయిని ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వ్యక్తులు కొనుగోలు చేసి తీసుకెళ్తారని చెప్పారన్నారు. డీజీపీ అనురాగ్‌శర్మ ఆదేశాల మేరకు కమిషనరేట్‌లో నార్కోటిక్స్ విభాగం ఏర్పాటు చేశామని, కొద్ది రోజుల్లోనే సత్ఫలితాలు వస్తున్నాయని సీపీ సంతోషం వ్యక్తం చేశారు. కమిషనరేట్ పరిధిలో ఎక్కడైనా గంజాయి అమ్మకాలు జరిపినా లేదా పండించినా తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ప్రస్తుతం గంజాయితో పట్టుబడిన వారిపై కేసు తీవ్రత ఆధారంగా పీడీ యాక్ట్ నమోదు చేస్తామని తెలిపారు. కాగా, గంజాయి పట్టుకున్న పోలీసు అధికారులను, సిబ్బందిని సీపీ అభినందించారు. ఈ సమావేశంలో కమిషనరేట్ ఈస్ట్ జోన్ డీసీపీ ఇస్మాయిల్, నర్సంపేట రూరల్, అర్బన్ సీఐలు బోనాల కిషన్, కొత్తదేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.


నవదంపతులను ఆశీర్వదిస్తున్న ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి, మంత్రులు నాయిని, అల్లోల, ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

స్పీకర్ కుమారుడి వివాహానికి సీఎం

భూపాలపల్లి, ఆంధ్రజ్యోతి : తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి సిరికొండ మధుసూదనాచారి చిన్నకుమారుడు క్రాంతికుమార్ వివాహానికి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు హాజరయ్యారు. హైదరాబాద్‌లోని శంషాబాద్ కేఎల్‌సీసీ కల్యాణ మండపంలో శుక్రవారం జరిగిన వివాహ మహోత్సవానికి కేసీఆర్ హాజరై నవదంపతులు క్రాంతికుమార్, నవ్యలను ఆశీర్వదించారు. అలాగే మంత్రులు కేటీఆర్, ఈటల రాజేందర్, ఎంపీ కవిత, ఎమ్మెల్యేలు రెడ్యానాయక్, రసమయి బాలకిషన్, సినీ ప్రముఖులు రామోజీరావు, చిరంజీవి, సుమన్, బ్రహ్మానందంతో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరై నవదంపతులను ఆశీర్వదించారు.

మహాకాళిగా రుద్రేశ్వరుడు

శ్రావణ శుక్రవారం ప్రత్యేక అలంకరణ

మంచిర్యాల కలెక్టర్ దంపతులు

వరంగల్ కల్చరల్ : వరంగల్ మహానగరంలోని ప్రసిద్ధ వేయిస్తంభాల రుద్రేశ్వరాలయంలో పవిత్ర శ్రావణ మాసంలో శుక్రవారం వేళ రుద్రేశ్వరుని హరిద్రాచూర్ణ కుంకుమలేపనంతో మహాకాళి ఆకారంగా అలంకరింపచేసి భక్తుల దర్శనానికి అనుమతించారు. ఆలయ వేదపండితుడు గంగు మణికంఠ శర్మ ఆధ్వర్యంలో మహాకాళి ఆకారంలో పరమశివున్ని కాళి, సరస్వతి, మహాలక్ష్మి దేవతగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ క్రమంలో అమ్మవారిని దర్శించిన భక్తులందరికీ ధన, కనక వస్తు, వాహనాలు సమకూరి దరిద్ర బాధలన్నీ తొలగిపోతాయని గంగు ఉపేంద్రశర్మ తెలిపారు. అమ్మవారికి భక్తులు పసుపు, కుంకుమ, వస్త్రాలు, గాజులు కానుకగా సమర్పించారు. వేయిస్తంభాల రుద్రేశ్వరాలయాన్ని శుక్రవారం సాయంత్రం మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ దంపతులు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.




సమావేశంలో మాట్లాడుతున్న పోటీల నిర్వాహకుడు ఊరుగొండ చంద్రశేఖర్

వరంగల్‌లో జాతీయ స్థాయి కరాటే పోటీలు

మామునూరు(వరంగల్): గ్రేటర్ వరంగల్‌లోని మునిసిపల్ కార్పొరేషన్ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 13వ తేదీన నాలుగో జాతీయ స్థాయి కరాటే పోటీలు నిర్వహించనున్నట్లు గురు షాటోకాన్ కరాటే అకాడమీ చైర్మన్, పోటీల నిర్వాహకుడు ఊరుగొండ చంద్రశేఖర్ తెలిపారు. ఖిలావరంగల్ మండలం తిమ్మాపురం శివారులోని వీఎస్‌వీ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పోటీల్లో ఢిల్లీ, ముంబయి, పంజాబ్, హరియాణా, చండీఘడ్ తదితర రాష్ట్రాలకు చెందిన సుమారు 900 మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. స్పారింగ్ విభాగంలో బెల్ట్, వయస్సు, బరువు ఆధారంగా పోటీలు నిర్వహిస్తామన్నారు. గెలుపొందిన విజేతలకు ప్రథమ స్వర్ణం, ద్వితీయ రజతం, తృతీయ బహుమతిగా కాంస్య పతకాలు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. బాలికలు, బాలురకు గ్రాండ్ ఛాంపియన్ షిప్ కింద రూ.5వేల నగదుతో పాటు ట్రోఫీ అందజేస్తామని చెప్పారు. ఈ పోటీలకు హాజరయ్యే క్రీడాకారులకు నగరంలోని వివిధ హోటళ్లలో బస ఏర్పాటు చేయనున్నట్లు చంద్రశేఖర్ తెలిపారు. ఈ సమావేశంలో కరాటే షాటోకాన్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బైరి మహేందర్, గణపాక రవి, బంగారి లక్ష్మణ్, రిటైర్డు ఫిజికల్ డైరెక్టర్ చీకటి సమ్మయ్య, ఊరుగొండ సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
9
డోర్నకల్
మహబూబాబాద్ ● శనివారం 12 ఆగస్టు 2017
డోర్నకల్ । కురవి । గార్ల । బయ్యారం । కొత్తగూడ । గంగారం

'మైనార్టి గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలి'

డోర్నకల్ : డోర్నకల్ మండల కేంద్రంలోని మైనార్టి గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బృందాదరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డోర్నకల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మైనార్టీలు ఎక్కువగా ఉన్న డోర్నకల్‌లో ప్రభుత్వ స్థలము లేదని ఎమ్మెల్యే రెడ్యానాయక్ మైనార్టి గురుకుల పాఠశాలను కురవికి తరలించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. డోర్నకల్‌లో చెరువు శిఖం భూములు చాలా ఎకరాలు ఉన్నాయని ఆ భూముల్లో పక్కా బిల్డింగ్ నిర్మాణం చేసి గురుకుల పాఠశాలను ఏర్పాటు చేస్తే బాగుంటుందని వివరించారు. కురవిలో ఉన్న గురుకుల పాఠశాలను డోర్నకల్‌కు తరలించాలని కోరారు.

పబ్లిక్ వాయిస్..

బీసీ ఫెడరేషన్ రుణాలు అందించాలి


సంగెం రవి, పార్వతమ్మగూడెం

బీసీలకు ప్రభుత్వం ఫెడరేషన్ నిధులను విడదల చేసి రుణాలు అందజేయాలి. ఫెడరేషన్ రుణాలకోసం ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించినప్పటికీ నేటికి అందడంలేదు. దీంతో నిరుద్యోగులు ఉపాధిని కోల్పోతున్నారు. రుణాలు అందజేస్తే చిన్నతరహా పరిశ్రమలను ఏర్పాటు చేసుకొని అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంది. త్వరలో నిధులు విడుదల చేసి అర్హులైన బీసీ కులాలకు అందజేయాలి.
- నెల్లికుదురు

హలో.. హలో..

నెల్లికుదురు మండల పంచాయతీ కార్యదర్శులు

పార్థసారధి, నెల్లికుదురు	8341126924
సమర్జీత్‌కుమార్, మేచరాజుపల్లి	8978774361
వెంకటేశ్వర్లు, రత్తిరాంతండ	9989493323
షకీల్ అహ్మద్, చిన్నముప్పారం	9700941689
ఎమ్డీ అమ్జద్ అలీ, శ్రీరామగిరి	9963223373
రాజు, ఎర్రబెల్లిగూడెం	9666282292
రవీకర్‌బాబు, మునిగలవీడు	8978774251
వెంకటేశ్వరచారి, వావిలాల	8008805559
సోందఖాన్, రాజుల కొత్తపల్లి	9160529969

- నెల్లికుదురు

ఆస్పత్రి సమాచారం

జిల్లా ఆస్పత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ భీమ్‌సాగర్, ఆర్ఎంవో డాక్టర్ జగదీశ్వర్‌లు అందుబాటులో ఉంటారు. వైద్యులు చంద్రశేఖర్, సురేందర్, మధుసూదన్‌రావు, సత్యనారాయణ, ప్రవీణ్‌రెడ్డి, సాయిబాబా, బాలునాయక్ మానునాయక్, రాజ్‌కుమార్, చాపల అన్నపూర్ణరెడ్డి, వినీల్‌రెడ్డి, శిరీష్, వైదేహి, శిరీష్‌కుమార్‌లు ప్రతీ రోజు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు ఓపీలో విధులు నిర్వహిస్తారు. గైనకాలజీ విభాగంలో డాక్టర్లు ఆశాదేవి, కవిత, వీరన్న, పూర్ణిమ, ప్రత్యేక నవజాతశిశువు కేంద్రంలో ప్రమోద్‌రెడ్డి, ప్రవంతి, భవానిచక్రవర్తి, రేఖలు వైద్య సేవలందిస్తారు. గురువారం ఓపీ విభాగంలో డాక్టర్ ఈ.వెంకటేశ్వర్లు అందుబాటులో ఉంటారు. గైనకాలజిస్టు విభాగంలో మాలతి అందుబాటులో ఉంటారు. - మహబూబాబాద్ రూరల్

విశ్రాంత ఉద్యోగి మృతి

డోర్నకల్ : డోర్నకల్ సుభాష్ వీధికి చెందిన రైల్వే రిటైర్డ్ ఉద్యోగి బరిగెల రాములు(60) గుండెపోటుతో శుక్రవారం మృతి చెందాడు. రైల్వే ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తీసుకువెళ్తుండగా పరిస్థితి విషమించి మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

నిరుద్యోగులపై జీఎస్టీ ప్రభావం

పీవైఎల్ రాష్ట్ర నాయకుడు తుడుం వీరభద్రం

బయ్యారం : కేంద్ర ప్రభుత్వం ఆర్భాటంగా ప్రవేశపెట్టిన వస్తుసేవల పన్నుల విధానం (జీఎస్టీ) నిరుద్యోగులపై తీవ్ర ప్రభావం చూపుతోందని పీవైఎల్ రాష్ట్ర నాయకుడు తుడుం వీరభద్రం పేర్కొన్నారు. శుక్రవారం బయ్యారంలో ఆ సంఘం మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మేకిన్ ఇండియా.. మేకిన్ తెలంగాణ అంటూ పాలన కొనసాగిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగుల ఆశలపై నీళ్లచల్లేలా వ్యవహరిస్తున్నాయన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై తీవ్ర ప్రభావం చూపే జీఎస్టీ, ఆర్‌సీఈపి ఒప్పందాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. బహుళజాతీ కంపెనీలకు ప్రయోజనం చేకూర్చే ప్రాంతీయ సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (ఆర్‌సీఈపి)తో పాడి పరిశ్రమ ఆధారిత పరిశ్రమలు కుదేలయ్యే ప్రమాదముందన్నారు. రాష్ట్రంలో ఖాళీగా వున్న లక్షా 70వేల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, పెట్టుబడిదారుల స్వప్రయోజనాలకు మేలు జరిగేలా పాలకులు అనుసరిస్తున్న విధానాలు అరికట్టాలని ఆయన పిలుపునిచ్చారు. కాగా అనంతరం పీవైఎల్ గ్రామస్థాయి నిర్మాణ కమిటీని ఎన్నుకున్నారు. సమావేశంలో నాయకులు పృథ్వీ, రవి, ఉపేందర్, గాంధీ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న వీరభద్రం

'రెడ్యానాయక్‌పై ఆరోపణలు మానుకోవాలి'

దంతాలపల్లి: ఎమ్మెల్యే రెడ్యానాయక్‌పై కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ ఇన్‌చార్జి రాంచందర్ నాయక్ చేసే అసత్యపు ఆరోపణలను వెంటనే మానుకోవాలని టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నూకల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ కనబడని అభివృద్ధి డోర్నకల్‌లో కనబడుతోందన్నారు. ప్రతీ గిరిజన తండాలకు రోడ్డు, తాగునీటి వసతి కల్పించిన ఘనత రెడ్యానాయక్‌దేనన్నారు. ఇప్పటికైన రెడ్యానాయక్ పై ఆరోపణలు మానుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వేణు, పీఏసీఎస్ చైర్మన్ దేవేందర్, సర్పంచ్ కిషన్ నాయక్, ఎంపీటీసీ కిషోర్, వెంకటరాములు, జిల్లా నాయకులు రాము పాల్గొన్నారు.

'మధుపై అక్రమ కేసులను ఎత్తివేయాలి'

గార్ల : వరంగల్ రీజియన్ కార్యదర్శి దళకమాండర్ మధుపై ప్రభుత్వం మోపిన అక్రమ కేసులను ఎత్తివేయాలని ఎన్డీ డివిజన్ నాయకుడు జీ.సత్ర డిమాండ్ చేశారు. మధుపై తప్పుడు కేసులను నిరసిస్తు నగరం, బాలాజీ తండాలో శుక్రవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పోడుభూముల రక్షణ కోసం గిరిజనుల పక్షాన నిలచిన మధును అడ్డుతొలగించేందుకు కేసీఆర్ ప్రభుత్వం కుట్రపన్నిందని ఆరోపించారు. ప్రభుత్వ కుట్రలు భగ్నం కావడంతో తట్టుకోలేక మధుపై రాజద్రోహం, ఆయుధ కేసులు మోపిందన్నారు. ప్రజల సమక్షంలో నిరాయుధుడిగా పట్టుబడిన మధుపై ఆయుధాల కేసు మోపడం ప్రభుత్వ కుట్రలకు నిదర్శనమన్నారు. వెంటనే తప్పుడు కేసులను ఎత్తివేయాలని సత్ర డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎన్డీ నాయకులు బాలు, మంగయ్య, మనోహర్, కోటేష్, కాంతి, శాంతి, సరోజ, హచ్చి పాల్గొన్నారు.

కొత్తగూడలో...

కొత్తగూడ : నిరాయుధుడిగా పోలీసులకు పట్టుబడిన సీపీఐ(ఎంఎల్) పార్టీ రీజినల్ కార్యదర్శి, రాష్ట్ర నాయకుడు అవునూరి మధుపై అక్రమంగా మోపిన రాజద్రోహం కేసులను ఎత్తివేయాలని పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు పరికి రత్నం డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన నిర్బంధ వ్యతిరేక సదస్సులో ఆయన మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా పోడు వ్యవసాయం చేసుకుంటున్న ప్రజల భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటు హరితహారం పేరుతో మొక్కలు నాటుతున్నారని ఆరోపించారు. ఎన్డీ పార్టీ నాయకత్వంలో ప్రజలు అడ్డుకునే ప్రయత్నం చేశారన్నారు. దానితో ప్రజల కోసం పోరాడుతున్న ఎన్డీ పార్టీపై టీఆర్ఎస్ ప్రభుత్వ నిర్బంధాన్ని కొనసాగిస్తుందన్నారు. తప్పుడు కేసులను నమోదు చేస్తుందన్నారు. ఏజెన్సీలో కూంబింగుల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోందన్నారు. అక్రమ కేసులను ఎత్తివేసి, కూంబింగులను ఆపాలన్నారు. సదస్సులో పీవోడబ్ల్యు జిల్లా నాయకురాలు ఆగబోయిన నర్సక్క, గుండె శ్రీను, సిద్దబోయిన లక్ష్మయ్య, చిర్రబోయిన యాకయ్య, మాడ అశోక్, కొనకటి కొమురయ్య, అబ్బనపురి రాజేశ్వర్ పాల్గొన్నారు.

బురదరోడ్డును పరిశీలించిన డీఈ

బయ్యారం : స్థానిక ముస్తఫనగర్‌లో బురదమయంగా మారిన ప్రధాన రహదారిని ఆర్అండ్‌బీ డీఈ సుందర్‌రావు, ఏఈ మోతీలాల్‌లు శుక్రవారం పరిశీలించారు. బయ్యారం పీహెచ్‌సీ, శివాలయం, ఎస్సీ కాలనీ ముస్తఫనగర్ మీదుగా గాంధీసెంటర్ వైపు ఐటీడీఏ మిషన్‌భగీరథ లో అంతర్గత పైప్‌లైన్ వేసిన సంగతి తెలిసిందే. కాగా, వర్షాలు కురుస్తుండటంతో బురదమయంగా మారింది. ఈ సందర్భంగా డీఈ మాట్లాడుతూ రహదారికి మరమ్మతులు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మూల మధుకర్‌రెడ్డి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.


బయ్యారంలో బురదరోడ్డును పరిశీలిస్తున్న ఆర్అండ్‌బీ డీఈ

ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలి

ఈనెల 15 చివరి తేది : ఎంపీడీవో

కురవి : కురవి మండలానికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 18యూనిట్లు మంజూరైనట్లు ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు. ఈయూనిట్లకు దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు ఈనెల 15లోపు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 15న తేదీ తర్వాత గ్రామసభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. కురవి ఏపీజీవీబీ బ్యాంకు పరిధిలో 7యూనిట్లు, ఏపీజీవీబీ బలపాల పరిధిలో 4యూనిట్లు, ఆంధ్రాబ్యాంక్ సీరోలు పరిధిలో 5యూనిట్లు, ఆంధ్రాబ్యాంక్ కురవి పరిధిలో 2యూనిట్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. ఇందులో రూ.1లక్ష యూనిట్లు-4, రూ.2లక్షల యూనిట్లు-3, రూ.2-10లక్షల యూనిట్లు2, లెదర్‌కు పనివృత్తికి సంబంధించి రూ.లక్షవి 5 యూనిట్లు మంజూరయ్యాయని పేర్కొన్నారు. వీటితో పాటు రూ.2.50లక్షల విలువైన ట్రాలీ ఆటో, రూ.8లక్షల విలువైన టాక్సీ కారు, 2.40వేల విలువైన ప్యాసింజర్ ఆటో, రూ.4.50లక్షల విలువైన అప్పీ ఆటో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరయ్యాయన్నారు.

అపరిచిత వ్యక్తులపై అప్రమత్తంగా ఉండాలి : సీఐ

● గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులకు అవగాహన

బయ్యారం : గణేష్ నవరాత్రులు జరుపుకునే ఉత్సవ కమిటీ సభ్యులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని బయ్యారం సీఐ సాంబయ్య సూచించారు. గణేష్ నవరాత్రులు జరుపుకునే బయ్యారం, గార్ల ఉత్సవ కమిటీ సభ్యులకు శుక్రవారం బయ్యారం పోలీస్ స్టేషన్‌లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు జరుపుకునే వారు తప్పనిసరిగా పోలీసుల అనుమతి పొందాలని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా కూడళ్లలో ఉత్సవాలు జరపాలని, ఉత్సవాల్లో మట్టి గణపతులకు ప్రాధాన్యత కల్పించాలని, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో బయ్యారం ఎస్సై అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీఐ సాంబయ్య

రైతులను మోసం చేస్తున్న కేసీఆర్ : కాంగ్రెస్

డోర్నకల్ : రైతులను మరోసారి మోసం చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఎస్సారెస్పీ పునరుజ్జీవ శంకుస్థాపనతో కొత్తనాటకం ఆడుతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధరంసోత్ భిక్నానాయక్ ఆరోపించారు. డోర్నకల్ మండలం ముల్కలపల్లి గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పాలనలో అన్నదాతలకు అన్ని విధాలుగా మేలు జరిగిందని చెప్పారు. సమావేశంలో ధరంసోత్ జగదీష్, అచ్చమ్మ, తలారి రవికాంత్, లక్ష్మణ్, కోబల్, లాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

గార్ల: ప్రభుత్వం సరఫరా చేసిన దుస్తులను శుక్రవారం సర్పంచ్ లక్ష్మణ్‌నాయక్ చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు దుస్తులను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో భోజనంతో పాటు దుస్తులు, పుస్తకాలతో పాటు అనేక సౌకర్యాలు కల్పిస్తోందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రాంప్రసాద్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మండల జాగృతి కన్వీనర్‌గా వెంకన్న



కురవి : తెలంగాణ జాగృతి కురవి మండల కన్వీనర్‌గా రాజోలు గ్రామానికి చెందిన ఎడ్ల వెంకన్నను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం కురవిలో వెంకన్నకు నియామకపత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ మండలంలో తెలంగాణ జాగృతిని పటిష్టం చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో జాగృతి నాయకులు మట్ట సైదులు, పెద్ది అనిల్ పాల్గొన్నారు.

'ఇంకుడు గుంతల వలన ఎన్నో ప్రయోజనాలు'

డోర్నకల్ : ఇంకుడు గుంతల వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని డోర్నకల్ బ్రిలియంట్ స్కూల్ కరస్పాండెంట్ అప్పారావు వివరించారు. ఇంకుడు గుంతలపై పదో తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం అప్సరబేగం, పీఈటీ కృష్ణమోహన్ పాల్గొన్నారు.

'ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి'

గార్ల : ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని సీపీఎం మండల కార్యదర్శి కె.శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడి మూడున్నర ఏళ్ళు గడుస్తున్న ప్రజలకు కొత్తగా ఒరిగింది ఏమిలేదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలను చైతన్య పర్చే కార్యక్రమంలో భాగంగా ఈ నెల 13 నుంచి రెండు రోజుల పాటు గార్లలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు వివరించారు. శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. సమావేశంలో సీపీఎం మండల నాయకులు కె ఈశ్వర్‌లింగం, ఎం.గిరిప్రసాద్, బాలా, ఆర్ శ్రీను, సంపత్, వీరన్న, పాల్గొన్నారు.

కాకతీయ పట్టణాభివృద్ధి (కుడా) పరిధిలోని గ్రామాల్లోని రైతులు దరఖాస్తు చేసుకున్న సాదాబైనామాల క్రమబద్ధీకరణ మందకొడిగా సాగుతోంది. తహసీల్దార్ కార్యాలయాల్లో ఇప్పటివరకు కొంత మేరే సాదాబైనామాల దరఖాస్తులను పరిశీలించగా.. మిగతావి అలాగే ఉన్నాయి. ప్రభుత్వం నుంచి అనుమతి రాక సుమారు లక్ష దరఖాస్తులు పేరుకుపోయాయి. కుడా పరిధిలో సాదాబైనామాల క్రమబద్ధీకరణ పరిస్థితులపై ప్రత్యేక కథనం..





కొందరికి మోదం

సాదాబైనామాలు



కొందరికి ఖేదం

రైతులు వీఆర్వోలకు అందజేసిన సాదాబైనామాల దరఖాస్తులు

- సాదాబైనామాల దరఖాస్తుల స్వీకరణలో విచిత్ర పరిస్థితి
- కుడా పరిధిలోని రైతులపై ప్రభుత్వం చిన్నచూపు
- మీ సేవ దరఖాస్తులకే మోక్షం.. వీఆర్వో దరఖాస్తుల తిరస్కరణ
- ఆందోళనలో రైతులు.. అవకాశమివ్వాలని వేడుకోలు
- లక్షకు పైగా పెండింగ్‌లో దరఖాస్తులు

ఐనవోలు (వరంగల్ అర్బన్ జిల్లా)

రాష్ట్ర ప్రభుత్వం పట్టేదార్ పాస్ పుస్తకాలు లేని భూముల క్రమబద్ధీకరణకు 2016 జూన్‌లో నోటిఫికేషన్ జారీచేసింది. రిజిష్ట్రేషన్ ఫీజు ప్రభుత్వమే భరించి పట్టేదార్ పాస్ పుస్తకం అందిస్తామని ప్రకటించడంతో రైతుల్లో హర్షాతిరేకాలు వెల్లువెత్తాయి. రైతులు మీ సేవ లేదా వీఆర్వోలకు నేరుగా దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. దీంతో కుడా పరిధిలోని గ్రామాల్లోని రైతులు కొందరు మీసేవలో.. ఎక్కువ మంది వీఆర్వోలకు దరఖాస్తు చేసుకున్నారు. సరిగ్గా ఇక్కడే అసలు సమస్య మొదలైంది. హైదరాబాద్ హెచ్ఎండీఏ, వరంగల్ కుడా, మున్సిపాలిటీ, కార్పొరేషన్, నగర పంచాయతీ పరిధిలోని (రాష్ట్ర వ్యాప్తంగా) గ్రామాల్లో దరఖాస్తులను తీసుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. దీంతో వీఆర్వోలు రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించలేదు. అలాగే వెబ్‌సెట్‌ను కూడా ప్రభుత్వం లాక్ చేసేసింది.

సడలింపు ఇచ్చి కొర్రీ పెట్టి..

కుడా, పట్టణ, పరిధిలోని గ్రామాల్లో రైతులు గ్రామీణ నేపథ్యం ఉన్న వారేనని, వారికీ సాదాబైనామాల క్రమబద్ధీకరణ అవకాశం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తులు వెల్లువెత్తాయి. దీంతో 2017 ఫిబ్రవరినెలలో రాష్ట్ర ప్రభుత్వం సడలింపు ఇచ్చింది. గతంలో మీసేవ నుంచి దరఖాస్తు చేసుకున్నవారికే ఈ అవకాశం కల్పిస్తూ.. వీఆర్వోల దగ్గర ఉన్న దరఖాస్తులను తిరస్కరిస్తున్నట్లు పేర్కొంది. దీంతో వీఆర్వోల దగ్గర దరఖాస్తు చేసుకున్న రైతులు ఆందోళన చెందారు. అయితే వాస్తవంగా వీఆర్వోల దగ్గర ఉన్న దరఖాస్తులే వేల సంఖ్యలో ఉన్నాయి. ఉదాహరణకు ఐనవోలు మండలంలోని 10 రెవెన్యూ గ్రామాలకు ఒకటి సింగారం గ్రేటర్ వరంగల్‌లో విలీనం కాగా, 7 గ్రామాలు కుడా పరిధిలో ఉన్నాయి. మీసేవ నుంచి 4,687 దరఖాస్తులు వచ్చాయి. వీఆర్వోల దగ్గర ఇంకా 5 వేలకుపైగా వెబ్‌సెట్‌లో నమోదు కానివి మిగిలి ఉన్నాయి.

లక్షకు పైగా దరఖాస్తులు పెండింగ్

కుడా పరిధిలోకి అర్బన్ జిల్లాలో 11 మండలాలు, జనగామ జిల్లాలో 3, వరంగల్ రూరల్ జిల్లాలో 5 మండలాలు కలుపుకుని మొత్తం 19 మండలాలు కాగా, 181 గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాల నుంచి వీఆర్వోలకు వచ్చిన దరఖాస్తులు లక్ష వరకు ఉన్నాయి. కాగా, తొలుత వీఆర్వోలకు దరఖాస్తులు ఇవ్వొచ్చని ప్రభుత్వం చెప్పడం వలనే వారికి ఇచ్చామని, అలాకాక మీ సేవ కేంద్రాల్లోనే దరఖాస్తు చేసుకోమని చెబితే అలాగే చేసేవారమని రైతులు పేర్కొంటున్నారు. "మా పక్కన ఉన్న భూమి రైతు మీసేవలో దరఖాస్తు చేస్తే 13-బి వచ్చింది. రేపో మాపో పట్టేదార్ పాస్ వస్తుంది.. మేము వీఆర్వోకు ఇవ్వడమే పాపమైందా" అని ఆవేదన చెందుతున్నారు. తాము కూడా సాధారణ రైతులమేనని.. ఈ శిక్ష తమకెందుకు అని రైతులు ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు.

అడకత్తెరలో వీఆర్వోలు

రైతుల దరఖాస్తులు వీఆర్వోల మెడకు చుట్టుకున్నాయి. సాదాబైనామాల గురించి రైతులు గ్రామాల్లో వీఆర్వోలను నిలదిస్తున్నారు. దీంతో ఏం సమాధానం చెప్పాలో అర్థం కాక వారు తలలు పట్టుకుంటున్నారు. ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు ఎప్పుడు వస్తాయా.. తమ దగ్గర ఉన్న దరఖాస్తులను ఎప్పుడు మీసేవలో ఆప్‌లోడ్ చేయాలా అని ఎదురు చూస్తున్నారు. గ్రామాలకు వచ్చే జిల్లా అధికారులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులకు రైతులు ఈ విషయమై ఫిర్యాదులు చేస్తుండడంతో వీఆర్వోల పరిస్థితి ఆడకత్తెరలో పోకచెక్కలా తయారైంది. అయితే ప్రభుత్వం మూడోసారి అనుమతిస్తూ సాదాబైనామాల వెబ్‌సెట్ ఓపెన్ చేస్తే కాని వీటి పరిస్థితి పరిష్కారం అయ్యే పరిస్థితి కనిపించడంలేదు.


రాష్ట్ర ప్రభుత్వాన్ని అనుమతి కోరాం..

రాష్ట్ర ప్రభుత్వం హెచ్ఎండీఏ, కుడా పరిధిలోని గ్రామాల్లో సాదాబైనామా దరఖాస్తులను తీసుకోవద్దని సూచించింది. తరువాత సడలింపు ఇచ్చింది. కానీ అప్పుడు వెబ్‌సెట్ లాక్ అయి ఉండటంతో వీఆర్వోలు దరఖాస్తు చేయలేకపోయారు. ఇదే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. అనుమతి కోరుతూ లేఖలు రాశాం. ప్రభుత్వం ఎప్పుడు అనుమతి ఇస్తే అప్పుడు దరఖాస్తులను అప్‌లోడ్ చేసి సాదాబైనామాల క్రమబద్ధీకరణ ప్రక్రియను ప్రారంభిస్తాం.

- దయానంద్, జాయింట్ కలెక్టర్ వరంగల్ అర్బన్ జిల్లా

సిటీకి.. డయాబెటీస్

- వరంగల్ మహానగరంలో పెరుగుతున్న మధుమేహ వ్యాధిగ్రస్తులు
- రాష్ట్రం సగటుకన్నా 1.4 శాతం అధికం
- జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వేలో వెల్లడి
- మానసిక ఒత్తిడి, వ్యాయామలేమి వ్యాధికి కారణం



హన్మకొండ, ఆంధ్రజ్యోతి

వరంగల్ మహానగర పురుషుల్లో మధుమేహవ్యాధి తీవ్రత అధికంగా ఉన్నది. రాష్ట్రంలో సగటు కన్నా నగరవాసుల్లో 1.4శాతం మధుమేహ రోగులు అధికంగా ఉన్నారు. ఇటీవల కేంద్ర, ఆరోగ్య మంత్రిత్వశాఖ విడుదల చేసిన జాతీయ కుటుంబ సర్వే ఈ విషయాన్ని వెల్లడించింది. ఈ సర్వే ప్రకారం.. 15-49 ఏళ్ళ మధ్య వయసున్న పురుషుల్లో రక్తంలో చక్కెర ఆరు శాతం అధికంగా ఉన్నట్టు తేలింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మాత్రం ఇదే వయసు వాళ్ళు 7.4శాతం మంది మధుమేహంతో బాధపడుతున్నారు. ఈ 7.4 శాతం పురుషుల్లో రక్తంలో చక్కెర శాతం అధికంగా ఉంది. అంటే మొత్తం అవిభాజ్య వరంగల్ జిల్లా జనాభా 35లక్షల మందిలో (50 ఏళ్ళ వయసున్న 11.66 లక్షల మంది పురుషులతో కలుపుకొని) 86వేల మంది వ్యాధి బారినపడ్డట్టు సర్వేలో స్పష్టం అయింది. ఇది అత్యంత ఆందోళనకరమైన అంశమని నగరంలోని వైద్యనిపుణులు అభిప్రాయపడుతున్నారు.

పురుషుల్లోనే ఎక్కువ

పాత వరంగల్ జిల్లాలో స్త్రీల కన్నా పరుషుల్లో మధుమేహవ్యాధి ఎక్కువగా ఉండడానికి కారణం.. వారు రోడ్డు పక్కన అపరిశుభ్ర పరిసరాల్లో అమ్మే చిరుతిళ్ళు తరుచూగా తింటుండడమేనని డాక్టర్లు చెబుతున్నారు. దీనికి తోడు మానసికఒత్తిడి, అస్తవ్యస్థ జీవన విధానం, శారీరక వ్యాయామం లేకపోవడం కూడా ప్రధాన కారణమంటున్నారు. అందువల్లనే పరుషులు సునాయాసంగా మధుమేహం బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


చక్కెర మోతాదులు

అంతర్జాతీయంగా ఆమోదించిన ప్రమాణాల ప్రకారం ఆరోగ్యకరమైన వ్యక్తిలో చక్కెర శాతం 100 మిల్లీ గ్రాములకన్నా తక్కువ ఉంటే అతడు సాధారణంగా ఉన్నట్టే. మధుమేహ దశ ప్రారంభానికి ముందు చక్కెర శాతం 100-125 మిల్లీగ్రాముల మధ్య ఉంటుంది. మధుమేహ దశ 126 మిల్లీగ్రాముల నుంచి ప్రారంభమవుతుంది. 140 మిల్లీగ్రాములు దాటితే మధుమేహం అధికంగా ఉన్నట్టే. అవిభాజ్య వరంగల్ జిల్లాలో ఎండోక్రైనాలజీ డాక్టర్లు జనాభా నిష్పత్తి (ప్రస్తుతం ముగ్గురు ఎండోక్రైనాలజిస్టులు మాత్రమే ఉన్నారు)ని బట్టి చూస్తే చాలా తక్కువగా ఉన్నారు. ఫలితంగా మధుమేహ రోగుల చికిత్సకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

అరకొర చికిత్స

మధుమేహ రోగ నిర్ధారణ చికిత్సా కేంద్రాల్లో ఇటీవల ద్వితీయ శ్రేణి నగరాల్లో వేగంగా విస్తరిస్తున్న ఐడియా క్లినిక్స్ (ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డయాబెటీస్, ఎండోక్రైనాలజీ, ఆడిపాసిటీ) వల్ల సమస్య కొంత వరకైనా తీరే అవకాశాలు కనిపిస్తున్నాయి. మధుమేహ చికిత్స విధానాల్లో నాణ్యత కూడా ద్వితీయ శ్రేణి నగరాల్లో అంతంత మాత్రంగానే ఉంటోంది. నైపుణ్యమున్న డాక్టర్లు తగినంత మంది లేకపోవడం, డాక్టర్-రోగి నిష్పత్తి తక్కువగా ఉండడం, అన్ని రకాల సంబంధిత రోగ నిర్ధారణ చికిత్సా సదుపాయాలుండే కేంద్రాలు లేకపోవడం కూడా రోగుల పెరుగుదలకు దోహదం చేస్తోంది. మధుమేహ నెఫ్రోపతి మధుమేహ నేత్ర సమస్యలు, మధుమేహ కాలి సమస్యలు నిర్ధారించే కేంద్రాలు లేకపోవడం పెద్ద సమస్యగా మారింది.





మధుమేహానికి దూరంగా ఉండాలంటే...

- ప్రతి రోజు తప్పనిసరిగా వ్యాయామం చేయాలి
- సమయానికి ఆహారం తీసుకోవాలి
- నూనె పదార్థాలు ఎక్కువ తీసుకోకూడదు
- అదే పనిగా టీవీ చూడకూడదు
- ఆహారపు అలవాట్లు, పద్ధతులు మార్చుకోవాలి
- మూడు నెలలకోసారి షుగర్ పరీక్షలు చేయించుకోవాలి
- ప్రతీ రోజు ఒక గంట వ్యాయామం చేయాలి
- మానసిక ఒత్తిడులకు దూరంగా ఉండాలి



పెరుగుతున్న మధుమేహరోగులు

వరంగల్ నగరంలో మధుమేహ రోగుల సంఖ్య పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది. 1970-80 మధ్య కాలంలో ఉన్న మధుమేహ వ్యాధి పరిస్థితులకు ఇప్పటికీ ఎంతో ఉంది. ఆ రోజుల్లో మధుమేహం బారిన పడిన రోగులు 50-60 ఏళ్ళ వయసులో ఉండేవారు. ఇప్పుడు రోజులు పూర్తిగా మారిపోయాయి. తండ్రీ కొడుకులిద్దరూ మధుమేహ రోగ చికిత్సకు కలిసి వస్తుండడం ఎంతో బాధాకరం. సరైన అవగాహన, క్రమశిక్షణతో కూడిన ఆహారపు అలవాట్లు, వ్యాయామం వల్ల మదుమేహాన్ని నియంత్రించవచ్చు.

- డాక్టర్ సుధాకర్‌రావు, ప్రముఖ ఎండోక్రైనాలజిస్టు



వరంగల్‌లో ఐడియా క్లినిక్

వరంగల్ నగరంలో ఐడియా క్లినిక్ అందుబాటులోకి రాబోతోంది. 2015లో హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా ప్రారంభమైన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డయాబెటిస్, ఎండోక్రైనాలజీ అండ్ ఆడిపాసిటీ (ఐడియా) మధుమేహ వ్యాధిగ్రస్తులకు అత్యాధునిక సదుపాయాలతో రోగ నిర్ధారణ చికిత్సలు అందిస్తోంది. ఒక చోట పన్నెండు మందికిపైగా డాక్టర్లు మధుమేహ సంబంధిత వ్యాధులైన న్యూరోపతి నెఫ్రోపతి, పౌష్టికాహర సూచనలు, హృద్రోగం, రోగ నిర్ధారణలు, ఫిజియోతెరపీ, మానసిక వ్యాధి నిర్ధారణ వంటివెన్నో వైద్య చికిత్సలు చేస్తుంటారు. ఈ కేంద్రం హన్మకొండ నక్కలగుటలోని ఆశ్విని ఆస్పత్రిలో ఈనెల 13వ తేదీన ప్రారంభమవుతుంది.

- డాక్టర్ కలహాలపల్లి శ్యామ్, ఐడియా సెంటర్స్ సంచాలకుడు



కలెక్టరేట్ (వరంగల్ అర్బన్)

ప్రతీ రోజు కార్యాలయంలో ఫైళ్లతో కుస్తీ.. పనిభారం భరించలేక పోతున్నాం.. కాస్త విశ్రాంతి తీసుకునే సమయం దొరికితే బాగుండు.. అంటూ ఎదురుచూస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు ఇది సదావకాశం. నేడు శనివారం నుంచి వరుసగా నాలుగు రోజులు(ఈనెల 12 నుంచి 15వరకు) సెలవులు వచ్చాయి. రెండో శనివారం, ఆదివారం, శ్రీ క్రిష్ణాష్టమి, ఆగస్టు 15 వేడుకలు.. ఇలా నాలుగు రోజులు ప్రభుత్వ సెలవులు రావడంతో కుటుంబసభ్యులతో టూర్ ప్లాన్ చేసుకుంటున్నారు.

కొత్త జిల్లాలు ఏర్పడిన తర్వాత సుమారు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సిబ్బంది కొరత కారణంగా ప్రతీ ఉద్యోగిపై

- **వరుసగా నాలుగు సెలవులు**
- **ఆనందం వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు**
- **కుటుంబ సభ్యులతో గడిపే అవకాశం**
- **సందడిగా మారనున్న పర్యాటక ప్రాంతాలు, సినిమా హాళ్ళు, హోటళ్ళు**

తీవ్రమైన పని ఒత్తిడి ఉంది. అంతకుముందు నగరంలో పని చేసిన ఉద్యోగులు ప్రస్తుతం జయశంకర్, మహబూబాబాద్, జనగామ, రూరల్ జిల్లాల్లో ఉద్యోగం చేస్తున్నారు. వీరు రోజూ పనిచేసే ప్రాంతం నుంచి వరంగల్ నగరానికి రాకపోకలు సాగిస్తుంటారు. అటు పని ఒత్తిడితో పాటు ప్రయాణ బడలికతో అలసిపోతున్నారు. కొన్ని శాఖల్లో రాత్రి 10గంటల సమయం వరకు విధులు నిర్వర్తిస్తున్నారు. ఇలా ప్రతీరోజు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్న ఉద్యోగులకు నాలుగు రోజుల సెలవులు ఊరట నిచ్చాయి. నాలుగురోజుల పాటు కుటుంబ సభ్యులతో గడుపుదామని సిద్ధమవుతున్నారు.



హైదరాబాద్, బెంగుళూరు, ఢిల్లీ వంటి నగరాల్లో కార్పొరేట్ సంస్థల్లో పనిచేస్తున్న తమ పిల్లలకు సైతం వీకెండ్‌తో కలిపి రెండు రోజులు సెలవు రావడంతో వారిని పిలిపించుకుంటున్నారు. దీనికితోడు కొత్త సినిమాలు సైతం విడుదల అయ్యాయి. దీంతో ఉద్యోగులు కాలక్షేపం కోసం సినిమాలు, షాపింగ్ మాల్స్, టూరిజం ప్రదేశాలను పెద్ద ఎత్తున సందర్శించనున్నారు. ఆగస్టు 15 వేడుకల కారణంగా ఉద్యోగస్తులకు కాస్త పని ఉన్నప్పటికీ ఫైళ్ళ ఒత్తిడి నుంచి మాత్రం తప్పించుకుంటున్నామనే ఆనందం ఉంది. ఈ నాలుగు రోజుల పాటు సినిమా హాళ్ళు, షాపింగ్ మాల్స్, పర్యాటక ప్రాంతాలు, హోటళ్ళు సందడిగా మారనున్నాయి. అయితే ఇంకేందుకు ఆలస్యం.. మీరు కూడా ఈ నాలుగు రోజులు కుటుంబసభ్యులతో హ్యాపీగా గడపండి..



ఘాటెక్కిన ఉల్లి

- కిలో హోల్‌సేల్‌గా రూ.30, రిటేల్‌గా రూ.50
- మరింత పెరిగే అవకాశం ఉందంటున్న వ్యాపారులు

వరంగల్‌టౌన్



ఉల్లి ధరలకు రెక్కొలొచ్చాయి. నాలుగు రోజుల కిందటి వరకు కిలో రూ.10 ఉండగా, అమాంతం ఉల్లిగడ్డ ధర పెరిగిపోయింది. హోల్‌సేల్ దుకాణాలలోనే కిలో రూ.30 కాగా, రిటేల్ కిరాణాషాపుల వరకు వచ్చేసరికి కిలో ఉల్లి రూ.50కి ఎగబాకింది. ఇంకా పెరిగే అవకాముందని వ్యాపారులు చెబుతుండడంతో సామాన్య జీవులు కలవరపడుతున్నారు. నిన్న మొన్నటి వరకు టామాట ధరలు కొండెక్కి కూర్చుంటే... ఇప్పుడు ఉల్లి వంతు వచ్చింది. దీంతో సామాన్యుడి పరిస్థితి మూలిగే నక్కపై తాటిపండు పడ్డచందంగా మారింది. ఉల్లి ధరలు మరింత పెరగక ముందే సంబంధిత అధికారులు, ప్రభుత్వం చొరవ తీసుకుని ధరలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. లేదంటే గతంలో లాగా సబ్సిడీతో ఉల్లిగడ్డల పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ధర ఎందుకు పెరిగిందంటే..

ఇటీవల కురిసిన వర్షాలకు ఉల్లిగడ్డలు పాడైపోయాయి. అలాగే మన ప్రాంతాలలో ఉల్లి సాగు తగ్గడంతో ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, హర్యాణా రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకోవడం వల్ల ధరలు పెరుగుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం కూడా ఉందని చెబుతున్నారు. విషయం తెలిసిన వాళ్లు ఇప్పటికే ఐదు, పది కిలోల చొప్పున తీసుకు వెళుతున్నారని కూడా చెబుతున్నారు.

ప్రభుత్వం సబ్సిడీతో ఉల్లిగడ్డ పంపిణీ చేయాలి



ఉల్లి గడ్డలు కిలో రూ.30 దాటితే ప్రభుత్వమే సబ్సిడీ మీద ప్రతీ కుటుంబానికి నెలకు ఐదు కిలోల చొప్పున పంపిణీ చేయాలి. గతంలో కూడా ఉల్లిగడ్డలను ప్రభుత్వం సబ్సిడీపై పంపిణీ చేసింది. అయితే ధరల పెరుగుదలపై అధికారులు వెంటనే స్పందించి ధరల నియంత్రణకు చర్యలను చేపట్టాలి.

- ఉమారాణి ఇందిరమ్మ కాలనీ

1976 మే 25 ఏ వారం అవుతుంది?

మెంటల్ ఎబిలిటి



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

1. **200 కిమీ పొడవైన రహదారిపై రెండు కార్లు చెరోవైపు నుంచి ప్రయాణిస్తున్నాయి. మొదటి కారు 40 కిమీ ప్రయాణించిన తరవాత కుడివైపునకు తిరిగి 20 కిమీ ప్రయాణించింది. మరల ఎడమవైపునకు తిరిగి 35 కిమీ ప్రయాణించింది. తదుపరి ఎడమవైపునకు తిరిగి మెయిన్ రోడ్డుకు చేరుకొంది. రెండో కారు చిన్న లోపంతో కేవలం 55 కిమీ మాత్రమే ప్రయాణించింది. అయితే ప్రస్తుతం ఆ రెండు కార్ల మధ్య దూరం ఎంత?**
ఎ) 60 కిమీ బి) 80 కిమీ సి) 75 కిమీ డి) 70 కిమీ

2. **6842109357 సంఖ్యలో మొదటి అంకెను రెండో స్థానంలోకి, రెండో అంకెను మొదటి స్థానంలోకీ, మూడో అంకెను నాలుగో స్థానంలోకి, నాలుగో అంకెను మూడో స్థానంలోకి ఇలా అన్ని అంకెలు మారగా ఏర్పడిన కొత్త సంఖ్యలో ఎడమ నుంచి అయిదో అంకెకు గల మూడో కుడి అంకె?**
ఎ) 9 బి) 5 సి) 3 డి) 4

3. **కింది సంఖ్యలను ముందుగా వ్యతిరేక దిశలో రాసి తరవాత ఆ సంఖ్యలను అవరోహణ క్రమంలో రాస్తే మధ్య సంఖ్య మధ్య అంకె?**
853, 942, 687, 439, 924, 168, 316
ఎ) 8 బి) 2 సి) 1 డి) 4

4. **80 మంది విద్యార్థులు ఉన్న ఒక వరసలో కిరణ్ ఎడమ నుంచి 32వ స్థానంలోను, తరుణ్ కుడి నుంచి 28వ స్థానంలోను ఉన్నారు. అయితే ప్రస్తుతం వారిద్దరి మధ్య గల విద్యార్థుల సంఖ్య?**
ఎ) 20 బి) 40 సి) 28 డి) 26

5. **ఒక వరసలో అచ్యుత్ ఎడమ నుంచి పదో స్థానంలోను, కుడి నుంచి ఆరోస్థానంలోను ఉన్నాడు. ఆ వరసలో మొత్తం సభ్యుల సంఖ్య 34 ఉండాలంటే ఎంతమంది వ్యక్తులు అవసరం?**
ఎ) 12 బి) 19 సి) 21 డి) 18

6. **వివేక్‌కు అతని సోదరి పుట్టిన రోజు ఆగస్టు 20, 25 మధ్య అని గుర్తు. అతని తండ్రికి తమ కుమార్తె పుట్టిన రోజు సెప్టెంబరు 23, 28 మధ్య అని గుర్తు అయితే వివేక్ సోదరి పుట్టిన రోజు ఎప్పుడు?**
ఎ) ఆగస్టు 24 బి) సెప్టెంబరు 24
సి) చెప్పలేం డి) ఏదీకాదు

7. **పాట్నాకు ఒక రైలు ప్రతి 80 నిలకు ఉంది. విచారణాధికారి తనను కలసిన ప్రయాణి కుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాతి రైలు గం.10.15నిలకు అని చెప్పాడు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పాడు?**
ఎ) గం. 9.10 ని. బి) గం. 10.20 ని.
సి) గం. 9.30 ని. డి) ఏదీకాదు


8. **కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల సరి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?**
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏమీ లేవు

9. **ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి**

8	5	961
7	8	522
9	3	?

ఎ) 843 బి) 441 సి) 924 డి) 462

10. **ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి**



ఎ) 65 బి) 92 సి) 48 డి) 64

11. **ఒక అంకె 3 కన్నా పెద్దది 7 కన్నా చిన్నది. అదే అంకె 5 కన్నా పెద్దది, 9 కన్నా చిన్నది. అయితే ఆ అంకె?**
ఎ) 8 బి) 4 సి) 6 డి) 9

12. **1976 మే 25 ఏ వారం అవుతుంది?**
ఎ) గురువారం బి) మంగళవారం
సి) బుధవారం డి) సోమవారం

13. **కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల బేసి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?**
8 4 3 9 2 5 6 8 5 2 7 3 4 6 8 7 9 2 1 4 8 9 3
ఎ) నాలుగు బి) మూడు సి) రెండు డి) ఏమీలేవు

14. **ఇంటర్వ్యూ నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 11.00 కంటే 15 ని.లు ముందుగా వచ్చారు. ఈయన ఛైర్మన్ కంటే 25ని.లు ముందు వచ్చారు. ఛైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 20 నిలు ముందు వచ్చారు. అయితే ఇంటర్వ్యూని ఎప్పుడు నిర్వహించాలనుకొన్నారు?**
ఎ) గం. 11.00 ని. బి) గం. 11.30 ని.
సి) గం. 11.15 ని. డి) ఏదీకాదు

15. **కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్యలో వచ్చే పదాన్ని తెలపండి?**
1. Mobile 2. Master 3. Manner
4. Market 5. Minister
ఎ) Master బి) Minister
సి) Market డి) Mobile

16. **అపసవ్యదిశ వర్ణమాల ప్రకారం కుడి నుంచి 12 వ అక్షరానికి గల అయిదో ఎడమ అక్షరం?**
ఎ) P బి) R సి) Q డి) J

17. **వర్ణమాలలోని మొదటి సగం అక్షరాలను సవ్య దిశలో రాసి రెండో సగం అక్షరాలను అపసవ్య దిశలో రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల అయిదో కుడి అక్షరం?**
ఎ) Z బి) Y సి) X డి) W

18. **సవ్యదిశ వర్ణమాలలో కుడి ఆరో అక్షరం నుంచి పది అక్షరాలను అపసవ్యదిశలో రాసి మిగిలిన అక్షరాలను యధాతథంగా రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల నాలుగో కుడి అక్షరం?**
ఎ) U బి) R సి) T డి) S

19. **1956 ఆగస్టు 2న ఏవారమవుతుంది?**
ఎ) శుక్రవారం బి) శనివారం
సి) గురువారం డి) బుధవారం

20. **ఈ రోజు ఆగస్టు 19 గురువారం. ఇది లీపు సంవత్సరమయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?**
ఎ) ఆదివారం బి) శనివారం
సి) సోమవారం డి) బుధవారం

21. **2001 జనవరి 1 శుక్రవారం అయితే తదుపరి వచ్చే ఏ సంవత్సరంలో జనవరి 1 శుక్రవారమవుతుంది?**
ఎ) 2001 బి) 2007 సి) 2008 డి) ఏదీకాదు

22. **ఈ రోజు నవంబరు 14 గురువారం. ఇది లీపు సంవత్సరం. అయితే అయిదేళ్ల తరవాత ఇదే తేదీకి ఏ వారమొస్తుంది?**
ఎ) బుధవారం బి) మంగళవారం
సి) గురువారం డి) ఏదీకాదు

23. **గడియారంలో సమయం గం.1.30ని. అయితే నిముషాల ముల్లు, గంటల ముల్లు మధ్య కోణం?**
ఎ) 180° బి) 120° సి) 135° డి) 140°

24. **విక్రం 50 మీ ఉత్తరానికి నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 40 మీ నడిచాడు. మరల కుడివైపునకు తిరిగి 35 మీ నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 25 మీ నడిచాడు. చివరగా ఎడమవైపునకు తిరిగి 15 మీ నడిచాడు. అయితే ప్రస్తుతం విక్రం బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?**
ఎ) 15 మీ తూర్పు బి) 15 మీ పడమర
సి) 15 మీ ఉత్తరం డి) 15మీ దక్షిణం

25. **గడియారంలో సమయం గం.12.00 అయింది. గంటల ముల్లు తూర్పును చూపిస్తోందనుకొంటే గం3.30నిల సమయంలో నిముషాల ముల్లు ఏ దిక్కును సూచిస్తోంది?**
ఎ) తూర్పు బి) ఉత్తరం సి) దక్షిణం డి) పడమర

26 - 30

A, B లు భార్యాభర్తలు. X, Y లు సోదరులు. A కుమార్తె K. Y తల్లి B. M తండ్రి Y. Z కుమార్తె M. F భార్య K. T కుమారుడు A. K కుమారుడు N. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి?

26. **T కి B ఏమవుతారు?**
ఎ) కోడలు బి) అత్తగారు
సి) మామగారు డి) ఏదీకాదు

27. **M కి K ఏమవుతారు?**
ఎ) మేనల్లుడు బి) మేనత్త
సి) మేనమామ డి) మేనకోడలు

28. **Z కి A ఏమవుతారు?**
ఎ) అత్తగారు బి) కోడలు
సి) అల్లుడు డి) మామగారు

29. **X కి N ఏమవుతారు?**
ఎ) మేనకోడలు బి) మేనమామ
సి) మేనల్లుడు డి) మేనత్త

30. **B కి F ఏమవుతారు?**
ఎ) అల్లుడు బి) కోడలు
సి) మేనల్లుడు డి) మేనకోడలు

31 - 35

1. ఒక కళాశాలలో A, B, C, D, E, F, G, H, I, J అనే పది పరీక్షలను వారం రోజుల్లో నిర్వహించదలిచారు. ఆదివారం సెలవు. ప్రతి రోజు ఒకటి/ రెండు పరీక్షలు జరుగుతాయి.
2. B పరీక్షతోపాటు మరో పరీక్ష ఉంటుంది. కాని గురువారం కాదు.
3. A తో పరీక్షలన్నీ మంగళవారం మొదలౌతాయి
4. చివరి రోజు, శుక్రవారంనాడు ఒక పరీక్ష మాత్రమే ఉంటుంది. శుక్రవారం నాడు J పరీక్ష నిర్వహిస్తారు.
5. H పరీక్ష, D తరవాత ఉంటుంది. D పరీక్ష, F తరవాత ఉంటుంది.
6. చివరి రోజున E పరీక్ష ఉంటుంది. J పరీక్ష తరవాతి రోజు G, సెలవు రోజుకి ముందు రోజు I పరీక్ష ఉంటాయి. ఈ సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

31. **సెలవు రోజుకి ముందు నిర్వహించే పరీక్షలు?**
ఎ) D, B బి) G, I సి) H, C డి) ఏదీకాదు

32. **H పరీక్ష రోజున ఉన్న మరో పరీక్ష?**
ఎ) B బి) F సి) C డి) ఏదీకాదు

33. **బుధవారం రోజున ఉన్న పరీక్ష?**
ఎ) C, H బి) B, D సి) G, I డి) ఏదీకాదు

34. **C పరీక్ష తరవాతి రోజు ఉండే పరీక్ష?**
ఎ) E బి) F సి) J డి) ఏదీకాదు

35. **మొదటి రోజు జరిగే పరీక్షలు?**
ఎ) A, F బి) C, H సి) G, I డి) D, B

36. **వినయ్ పడమరకు 80 మీ నడచిన తరవాత ఎడమవైపునకు తిరిగి 30 మీ నడిచాడు. మరల ఎడమకు తిరిగి 20 మీ నడిచాడు. చివరగా ఉత్తరానికి 110 మీ నడిచాడు. అయితే ఇప్పుడు వినయ్ బయలు దేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?**
ఎ) 100 మీ నైరుతి బి) 100 మీ వాయవ్యం
సి) 100 మీ ఈశాన్యం డి) 100 మీ ఆగ్నేయం

37 - 38

కింది పదాలకు అర్థవంతమైన రీతిలో సరైన క్రమాన్ని meaningful sequence of order తెలపండి

37. 1. Walls 2. Windows 3. Foundation
4. Roof 5. Room 6. Floor
ఎ) 3, 2, 5, 4, 1, 6 బి) 3, 1, 2, 4, 6, 5
సి) 3, 1, 2, 6, 4, 5 డి) 3, 1, 2, 4, 5, 6

38. 1. Rain 2. Rainbow 3. Child
4. Sun 5. Happy
ఎ) 1, 4, 2, 3, 5 బి) 1, 2, 3, 4, 5
సి) 1, 2, 4, 5, 3 డి) 1, 3, 4, 2, 3

సమాధానాలు

1) డి	7) ఎ	13) ఎ	19) సి	26) ఎ	33) బి
2) ఎ	8) సి	14) బి	20) ఎ	27) బి	34) సి
3) సి	9) బి	15) ఎ	21) బి	28) డి	35) ఎ
4) ఎ	10) ఎ	16) సి	22) ఎ	29) సి	36) బి
5) బి	11) సి	17) బి	23) సి	30) ఎ	37) బి
6) సి	12) బి	18) డి	24) ఎ	31) బి	38) ఎ
			25) డి	32) సి	

ఉద్యోగాలు

టిఎస్‌సిఎబి

తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ (టిఎస్‌సిఎబి)- ఆర్‌బిఐ/ నాబార్డ్ సహకారంతో కింది అయిదు డిసిసిబి బ్యాంకుల్లో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.

డిసిసిబి బ్యాంకులు: హైదరాబాద్, మహబూబ్‌నగర్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.

వయసు: 55 ఏళ్లు మించరాదు

అర్హత: పీజీ/ సీఏ/ డిగ్రీ + సిఏఐఐబి/ డిబిఎఫ్/ డిప్లొమా(కో ఆపరేటివ్ బిజినెస్ మేనేజ్‌మెంట్)/ పీజీడిసిఆర్‌ఎస్ పూర్తిచేసి ఉండాలి. బ్యాంకింగ్ రంగంలో కనీసం ఎనిమిదేళ్లు మిడిల్/ సీనియర్ మేనేజ్‌మెంట్ కేడర్‌లో పనిచేసి ఉండాలి.

దరఖాస్తు ఫీజు: రూ.500

ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తుఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.

దరఖాస్తు డౌన్‌లోడింగ్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 31

దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7

చిరునామా: Managing Director, TSCAB, Head Office, Troop Bazar, Hyderabad- 500001

వెబ్‌సైట్: www.tscab.org

స్కాలర్‌షిప్

టైమ్-క్యాట్ మాక్ టెస్ట్

మేనేజ్‌మెంట్ ఎంట్రెన్స్ టెస్ట్‌లకు శిక్షణ ఇచ్చే ప్రముఖ సంస్థ **'టైమ్'** క్యాట్ ఔత్సాహికుల కోసం దేశ వ్యాప్తంగా ఆగస్టు 13న ఆల్ ఇండియా ఫ్రీ మాక్ టెస్ట్‌ను నిర్వహించనుంది. ఇన్విజిలేట్, నాన్ ఇన్విజిలేట్ పద్ధతుల్లో ఈ మాక్ టెస్ట్ ఉంటుంది. ఈ టెస్ట్‌లో చక్కని ప్రతిభ చూపిన వారికి 2017/18 క్యాట్ క్లాస్ రూమ్ ప్రోగ్రామ్, టెస్ట్ సిరీస్‌లపై ఫీజులో రాయితీ ఇస్తారు. అయితే ఈ అవకాశం ఇన్విజిలేట్ మోడ్‌ను ఎంపిక చేసుకున్న వారికి మాత్రమే వర్తిస్తుంది. రియల్ టైమ్ ఎగ్జామ్ ఎక్స్‌పిరీయెన్స్ కల్పించేలా ఈ మాక్ టెస్ట్‌ను రూపొందించినట్లు టైమ్ క్యాట్ కోర్స్ డైరెక్టర్ రామనాథ్ కనకదండి తెలిపారు.

రిజిస్ట్రేషన్ లింక్:
http://www.time4education.com/local/articlecms/page.php?id=1030

వెబ్‌సైట్: www.time4education.com

మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?

మానవ శరీరం

1. మానవ శరీరంలోని అతిపెద్ద గ్రంథి ఏది?
ఎ) అవటు గ్రంథి బి) క్లోమ గ్రంథి
సి) కాలేయం డి) పీయూష గ్రంథి

2. మానవ దేహంలోని అతి పెద్ద అవయవం ఏది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) అవటు గ్రంథి డి) గుండె

3. మానవ శరీరంలోని అంతర్గత అవయవాల్లో పెద్దది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) గుండె డి) పీయూష గ్రంథి

4. మానవ దేహంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) మూత్రపిండాలు బి) ప్లీహం
సి) క్లోమం డి) కాలేయం

5. మానవ శరీరంలో పొడవైన ఎముక ఏది?
ఎ) స్టెపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్

6. మానవ శరీరంలోని చిన్న ఎముక ఏది?
ఎ) స్టపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్

7. వయోజన మానవునిలో ఉండే మొత్తం ఎముకలెన్ని?
ఎ) 180 బి) 306 సి) 156 డి) 206

8. మానవునిలో ఉండే పక్కటెముకల సంఖ్య?
ఎ) 33 బి) 26 సి) 12 జతలు డి) 14

9. వయోజన మానవుని వెన్నుముకలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 33 బి) 26 సి) 22 డి) 14

10. మానవుని కపాలంలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 22 బి) 14 సి) 8 డి) 18

11. మానవుని పుర్రెలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 14 బి) 8 సి) 22 డి) 26

12. మానవుని ముఖ భాగంలో ఉండే ఎముకలు ఎన్ని?
ఎ) 14 బి) 22 సి) 8 డి) 30

13. మానవ శరీరంలోని థర్మోస్టాట్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైమస్ బి) కాలేయం
సి) హైపోథాలమస్ డి) ప్లీహం

14. మానవ శరీరంలో రక్తనిధి అని దేన్ని పిలుస్తారు?
ఎ) కాలేయం బి) ప్లీహం సి) గుండె డి) ఎముక

15. ఎర్రరక్త కణాల శ్మశానవాటిక అని దేన్ని అంటారు?
ఎ) ఎముక బి) గుండె సి) కాలేయం డి) ప్లీహం

16. మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?
ఎ) మస్థిష్కం బి) అనుమస్థిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్

17. జ్ఞాపకశక్తిని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) మస్థిష్కం బి) అనుమస్థిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్

18. కోపాన్ని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) ద్వారగోర్థం బి) హైపోథాలమస్
సి) అనుమస్థిష్కం డి) మస్థిష్కం

19. మెదడులోని ఏ భాగాన్ని అనుమస్థిష్కం అని అంటారు?
ఎ) ముందు భాగం బి) మధ్య భాగం
సి) వెనుక భాగం డి) హైపోథాలమస్



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

19. పోరాట, పలాయన హార్మోన్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైరాక్సిన్ బి) ఎపినెఫ్రిన్
సి) పారాథైరాక్సిన్ డి) ఇన్సులిన్

21. మాస్టర్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) పీయూష గ్రంథి బి) అవటు గ్రంథి
సి) క్లోమ గ్రంథి డి) అధివృక్క గ్రంథి

పోటీ పరీక్షల ప్రత్యేకం - బయాలజీ

22. ఆడమ్స్ ఆపిల్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) అవటు గ్రంథి(థైరాయిడ్) బి) పీయూష గ్రంథి
సి) అధివృక్క గ్రంథి డి) క్లోమం

23. కింది వాటిలో మిశ్రమ గ్రంథి ఏది?
ఎ) క్లోమం బి) కాలేయం సి) థైమస్ డి) పైవన్నీ

24. మూత్రపిండాలపై ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) క్లోమం
సి) అధివృక్క గ్రంథి డి) అవటు గ్రంథి

25. ఇన్సులిన్ హార్మోన్‌ను స్రవించే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) ప్లీహం డి) పీయూష గ్రంథి

26. మరుగుజ్జుల్లో తక్కువగా ఉండే హార్మోన్ ఏది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) పెరుగుదల హార్మోన్ డి) పైవన్నీ

27. 'క్రెటినిజం' వ్యాధి ఉన్న పిల్లల్లో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) థైరాక్సిన్ బి) ఇన్సులిన్
సి) వాసోప్రెసిన్ డి) ఎపినెఫ్రిన్

28. ప్రసవ సమయంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్ ఏది?
ఎ) ఆక్సిటోసిన్ బి) ప్రొజెస్టిరాన్
సి) ప్రోలాక్టిన్ డి) ఈస్ట్రోజన్

29. రక్తంలో ఉండే పాస్ఫేట్ల స్థాయిని నియంత్రించే గ్రంథి?
ఎ) అవటు గ్రంథి బి) పార్శ్వ అవటు గ్రంథి
సి) పీయూష గ్రంథి డి) క్లోమ గ్రంథి

30. ఉరఃకుహరంలో ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) పీయూష గ్రంథి
సి) అవటు గ్రంథి డి) ఏదీకాదు

31. పేస్ మేకర్ ఏ అవయవానికి సంబంధించింది?
ఎ) గుండె బి) మూత్రపిండం
సి) కాలేయం డి) మెదడు

32. లింఫోసైట్ కణాలను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) థైమస్ డి) జఠర గ్రంథి

33. లాలాజల గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) టైలిన్

34. జఠర గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) అమైలేజ్

35. ఎంజైములు, హార్మోన్‌లను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) పీయూష గ్రంథి బి) కాలేయం
సి) క్లోమం డి) జఠర గ్రంథి

36. క్లోమ గ్రంథి స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) లైపేజ్ సి) అమైలేజ్ డి) పైవన్నీ

37. డయాబెటిస్ ఇన్ సిపిడస్ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) వాసోప్రెసిన్ డి) గ్లూకగాన్

38. టిటనీ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ లోపిస్తుంది?
ఎ) పారాథైరాక్సిన్ బి) థైరాక్సిన్
సి) ప్రోలాక్టిన్ డి) ఇన్సులిన్

39. మెదడులోని ఏ భాగాన్ని చిన్న మెదడు అని అంటారు?
ఎ) మస్థిష్కం
బి) అనుమస్థిష్కం
సి) హైపోథాలమస్
డి) ద్వారగోర్థం



40. వ్యాధికారక బ్యాక్టీరియాను చంపే రక్తకణాలు?
ఎ) రక్త ఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) తెల్లరక్త కణాలు డి) పైవన్నీ

41. వయోజన మానవుని శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 18 సి) 72 డి) 10

42. మెదడు : మెనింజెస్ :: ఊపిరితిత్తులు : ....
ఎ) వాయుగోణులు బి) క్షయ
సి) ప్లూరా డి) వృక్కాలు

43. హిమోసైటోమీటర్‌ను దేని కోసం ఉపయోగిస్తారు?
ఎ) రక్త పీడనం కొలిచేందుకు
బి) రక్తకణాలను లెక్కించేందుకు
సి) రక్తాన్ని శుద్ధి చేయడం కోసం
డి) గుండె పనితీరు తెలుసుకోవడం కోసం

44. ఎర్రరక్త కణం సగటు జీవితకాలం ఎన్ని రోజులు?
ఎ) 180 బి) 90 సి) 120 డి) 13


45. మానవునిలో ఉండే జ్ఞానదంతాలు ఎన్ని?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6

46. కింది ఏ జంతువులో రధనికలు క్షీణించి ఉంటాయి?
ఎ) పులి బి) గేదె సి) కుక్క డి) ఏదీకాదు

47. మానవ శరీరంలోని అతిచిన్న కణం?
ఎ) అండం బి) నాడీకణం
సి) ఎర్రరక్తకణం డి) శుక్రకణం

48. ఏ అవయవం పనిచేయనప్పుడు డయాలసిస్ చేస్తారు?
ఎ) గుండె బి) ఊపిరితిత్తులు
సి) మూత్రపిండాలు డి) కాలేయం

49. పైత్య రసాన్ని స్రవించే గ్రంథి ఏది?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) థైమస్ డి) ప్లీహం



50. కింది వాటిలో జ్ఞానేంద్రియం కానిది?
ఎ) చర్మం బి) కన్ను సి) నాలుక డి) ఉండుకం

51. ఫారన్ హీట్ డిగ్రీల్లో మానవుని సాధారణ ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 37 బి) 72 సి) 98.4 డి) 104

52. ఎలర్జీ ఉన్న వ్యక్తి రక్తంలో ఏ కణాలు పెరుగుతాయి?
ఎ) రక్తఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) ఇసినోఫిల్స్ డి) లింఫోసైట్లు

53. ఆరోగ్యవంతుడైన మానవుని నాడీ పీడనం ఎంత?
ఎ) 72 బి) 120 సి) 40 డి) 18

54. బ్లడ్ బ్యాంకుల్లో రక్తాన్ని నిల్వ చేసేందుకు రక్తంలో కలిపే పదార్థం?
ఎ) సోడియం క్లోరైడ్ బి) సోడియం సిట్రేట్
సి) అమ్మోనియం క్లోరైడ్ డి) పైవన్నీ

55. మానవ గర్భావధి కాలం?
ఎ) 360 రోజులు బి) 270 రోజులు
సి) 180 రోజులు డి) 240 రోజులు

సమాధానాలు

1) సి	9) బి	17) ఎ	27) ఎ	37) సి	47) డి
2) బి	10) సి	18) ఎ	28) ఎ	38) ఎ	48) సి
3) ఎ	11) సి	19) సి	29) బి	39) బి	49) ఎ
4) డి	12) ఎ	20) బి	30) ఎ	40) సి	50)డి
5) బి	13) సి	21) ఎ	31) ఎ	41) బి	51) సి
6) ఎ	14) బి	22) ఎ	32) సి	42) సి	52) సి
7) డి	15) డి	23) ఎ	33) డి	43) బి	53) సి
8) సి	16) డి	24) సి	34) బి	44) సి	54) బి
		25) ఎ	35) సి	45) ఎ	55) బి
		26) సి	36) డి	46) బి	

JOBS ఉద్యోగాలు

పిజెటిఎస్ఎయు

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్(ఎస్సీ& ఎస్టీ బ్యాక్‌లాగ్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 18
విభాగాలవారీ ఖాళీలు: అగ్రికల్చర్ 10, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ 5, హోం సైన్స్ 3
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 21
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

ఐటిబిపి

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపి)- **సబ్ ఇన్‌స్పెక్టర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21 (మహిళలకు 3, పురుషులకు 18)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.iitbpolice.nic.in
www.itbpolice.nic.in

విఎస్ఎస్‌సి

ఇస్రో ఆధ్వర్యంలోని విక్రం సారాభాయ్ స్పేస్ సెంటర్ (విఎస్ఎస్‌సి)- **టెక్నీషియన్ అప్రెంటిస్**ల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.
మొత్తం ఖాళీలు: 158
విభాగాలవారీ ఖాళీలు: ఆటొమొబైల్ 8, కెమికల్ 25, సివిల్ 8, కంప్యూటర్ సైన్స్ 15, ఎలక్ట్రికల్ 10, ఎలక్ట్రానిక్స్ 40, ఇన్‌స్ట్రుమెంట్ టెక్నాలజీ 6, మెకానికల్ 46
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో మూడేళ్ల డిప్లొమా పూర్తిచేసి ఉండాలి. అయితే 2015 ఏప్రిల్ తరవాత డిప్లొమా పూర్తిచేసినవారు మాత్రమే దరఖాస్తుకు అర్హులు. శాండ్‌విచ్ డిప్లొమాస్/ ప్రైవేట్ డిప్లొమాస్/ షార్ట్ టర్మ్ కోర్సులు/ సర్టిఫికెట్ కోర్సులను పరిగణనలోకి తీసుకోరు.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 30 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నెలకు రూ.3542
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **ఇంటర్వ్యూ:** ఆగస్టు 19
వేదిక: Govt.polytechnic College, kalamassery, Ernakulam District, Kerala
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా www.mhrdnats.gov.in/ www.sdcentre.org వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలి.
వెబ్‌సైట్: http://www.vssc.gov.in/VSSC V4/images/

కొచ్చిన్ షిప్‌యార్డ్

కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్, టెక్నీషియన్ అప్రెంటిస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ **ఖాళీలు:** 72
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 12, మెకానికల్ 27, ఎలక్ట్రానిక్స్ 6, సివిల్ 12, కంప్యూటర్ సైన్స్/ కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి 8, సేఫ్టీ 3, మెరైన్ 2, నేవల్ ఆర్కిటెక్చర్ & షిప్ బిల్డింగ్ 2
అర్హత: సంబంధిత విభాగంలో బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.8,000
టెక్నీషియన్ అప్రెంటిస్ **ఖాళీలు:** 100
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 22, మెకానికల్ 28, ఎలక్ట్రానిక్స్ 8, ఇన్‌స్ట్రుమెంటేషన్ 7, సివిల్ 9, కంప్యూటర్ 6, కమర్షియల్ ప్రాక్టీస్ 20
అర్హత: సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.7,000
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.cochinshipyard.com/ career/ Notification



ఏనుగులు చాలా తెలివైనవి. వాటికి జ్ఞాపకశక్తి ఎక్కువ. మనుషుల్లాగే వాటికీ భావోద్వేగాలుంటాయి. మనుషులతో చాలా స్నేహంగా ఉంటాయి. కానీ రోజు రోజుకూ వాటి సంఖ్య తగ్గిపోతోంది. దంతాల కోసం, శరీర భాగాల కోసం అమానుషంగా వాటిని కొందరు చంపేస్తున్నారు. అయినా ఆ భారీ జంతువులకు మనుషుల మీద కోపం రాలేదు. ఆకారం భారీగా ఉన్నా అందరితో ప్రేమగా మెదిలే ఏనుగులను కాపాడాలనే ఉద్దేశంతో 'ప్రపంచ ఏనుగుల దినోత్సవం' మొదలైంది.



ఏనుగమ్మ.. ఏనుగు

ఏనుగులు మనుషులతో ఇట్టే కలిసిపోతాయి. భారతీయ సంస్కృతిలోనూ ఏనుగులకు విశిష్ట స్థానం ఉంది. నాలుగు వేల సంవత్సరాల నుంచి మానవులతో మైత్రి కొనసాగిస్తున్న గజరాజులకు.. మానవుల వల్లే ప్రమాదం పొంచి ఉంది. గత పది సంవత్సరాల్లో ఏనుగుల సంఖ్య 62 శాతం తగ్గింది. ప్రతిరోజు దాదాపు 100కు పైగా ఏనుగులు చనిపోతున్నాయి. ఏనుగు మాంసం, శరీర భాగాలు, దంతాల కోసం వేటగాళ్లు వాటిని చంపుతున్నారు. ఇది ఇలానే కొనసాగితే మరో పది హేను, ఇరవై సంవత్సరాల్లో ఏనుగులు అంతరించిపోతాయని అంటున్నారు పర్యావరణవేత్తలు. అరణ్యంలో దొరికిన అనాథ ఏనుగుల్ని 'టూరిజమ్ ఇండస్ట్రీ', 'సర్కస్', 'టూరిస్ట్ పార్కు'లకు విక్రయించడంతో పాటు, అడవుల సంఖ్య తగ్గడం వల్ల కూడా వీటి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ఇది గమనించిన కెనడియన్ ఫిల్మ్‌మేకర్ ప్యాట్రిసియా సిమ్స్, 'థాయ్‌లాండ్ రీ ఇంట్రడక్షన్ ఫౌండేషన్' సాయంతో ఆగస్టు 12న 'ప్రపంచ ఏనుగుల దినోత్సవా'న్ని జరుపుకోవాలని పిలుపునిచ్చాడు. ఏనుగులను కాపాడుకోవటం అందరి బాధ్యతంటూ సిమ్స్ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాడు.

రక్షించుకుందాం !

WORLD elephant DAY
August 12th

- అరణ్యాల్లో పోలీసుల సంఖ్య పెంచడం వల్ల వేటగాళ్ల నుంచి ఏనుగులను రక్షించుకోవచ్చు.
- గాయపడ్డ ఏనుగులకు ప్రత్యేక చికిత్సలను అందిస్తే, ఎన్నో ఏనుగులను కాపాడుకోవచ్చు.
- అనాథ ఏనుగులను టూరిజం ఇండస్ట్రీకి ఇవ్వకుండా ప్రత్యేక చట్టాలను రూపొందించడం ద్వారా కూడా వీటిని రక్షించుకోవచ్చు.
- ఏనుగుల శరీర భాగాలను స్మగ్లింగ్ చేస్తున్న వారికి కఠిన శిక్షలు విధించడం వల్ల కూడా గజరాజులను కాపాడుకోవచ్చు.



ఎన్నెన్నో ఏనుగులు

ఆసియా ఏనుగులు:

- ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏనుగుల్లో కేవలం పది శాతం మాత్రమే ఆసియా ఏనుగులున్నాయి. జన్యు వ్యత్యాసాల ఆధారంగా ఏనుగులను మూడు ఉప జాతులుగా విభజించారు. ఇవి ఇంచుమించు నాలుగు వేల నుంచి ఐదు వేల వరకు ఉన్నాయి.
- **శ్రీలంక ఏనుగు :** ఆసియా ఏనుగులన్నింటిలోనూ పెద్దది. ఇవి శ్రీలంకలో మాత్రమే ఉన్నాయి.
- **ఇండియన్ ఎలిఫెంట్ :** ఇవి భారత దేశం నుంచి ఇండోనేషియా వరకు విస్తరించి ఉన్నాయి. వీటి సంఖ్య దాదాపు 35 వేల వరకు ఉండొచ్చు.
- **సుమత్రా ఏనుగు :** ఇవి అన్నింటికన్నా చిన్న పరిమాణంలో ఉంటాయి.

ఆఫ్రికా ఏనుగులు :

- ఆఫ్రికా ఖండంలో 37 దేశాల్లో ఇవి విస్తరించి ఉన్నాయి.
- ఇవి ఆసియా ఏనుగులకంటే పెద్దవిగా ఉంటాయి. వీటి చెవులు చాలా విశాలంగా, చెవులు చూడటానికి ఆఫ్రికా ఖండం ఆకారంలో ఉండటం విశేషం.

టంగ్ ట్విస్టర్స్


1. I see a sea down by the seashore.But which sea do you see down by the seashore?
2. There those thousand thinkers were thinking where did those other three thieves go through.
3. Five frantic frogs fled from fifty fierce fishes.

నవ్వుల్ నవ్వుల్


తండ్రి : ఏరా! గౌరీ! ఆవుకి ఆ కళ్లద్దాలు ఎందుకు పెట్టావు రా?
గౌరి : ఈ రోజు పచ్చగడ్డి దొరకలేదు. అందుకే ఆవుకు ఎండుగడ్డి వేసి పచ్చ కళ్లద్దాలు పెట్టాను.
తండ్రి : !!!!!!!!!!!!

సుత్తివేలు : అరేయ్! నువ్వు నిద్రపోయి లేచేసరికి నీకో కోటి రూపాయలు వచ్చాయనుకో! ఏం చేస్తావ్?
మిస్టర్ మేధావి : మళ్లీ పడుకుని ఇంకో కోటి రూపాయలు వస్తాయేమో చూస్తా!
సుత్తివేలు : !!!!!!!!!!!!!!

రంగులు దిద్దండి



చుక్కలు కలపండి



సూక్తి

మనిషికి వివేకాన్ని సంపాదించి పెట్టేవి అతనికి తగిలే ఎదురుదెబ్బలే.

చెప్పగలరా?


పదిలో ఉన్నాను కానీ గదిలో లేను
గర్వంలో ఉన్నాను కానీ సర్వంలో లేను
వాలులో ఉన్నాను కానీ వారులో లేను
అయితే నేనెవర్నో చెప్పగలరా?

ఔనా!

- గోల్డెన్ ఈగల్ గంటకు 250 కిలోమీటర్ల వేగాన్ని కూడా అందుకోగలదు.
- ఇది ఆరు వేల అడుగుల ఎత్తు వరకు ఎగరగలదు.



దారి కనుక్కోండి



పదాలు గుర్తించండి

R	B	Z	B	V	S	W	W	H	K	F	C	T	Q	C
R	S	G	U	O	C	A	W	F	M	O	E	S	F	L
Y	H	M	T	N	K	T	V	X	R	O	B	I	N	K
W	O	Y	T	O	Q	G	R	E	E	N	Y	Q	W	Z
O	W	Z	E	C	T	T	O	X	T	L	A	Z	P	A
T	E	Y	R	L	I	K	R	O	E	V	H	M	W	Y
G	R	Z	F	E	P	D	J	Z	A	T	V	O	Y	K
A	S	D	L	A	Q	A	Y	S	P	P	B	A	G	T
R	I	M	Y	N	G	N	W	E	Y	N	L	J	V	B
D	K	W	K	I	S	D	T	S	I	Q	Y	D	L	L
E	P	A	Z	N	M	E	M	A	Y	F	A	I	W	O
N	G	N	V	G	V	L	R	S	B	I	E	S	H	S
U	L	I	O	Y	K	I	K	J	B	I	Y	T	Y	S
Z	Y	N	R	F	L	O	W	E	R	S	C	K	E	O
Y	Q	K	P	I	C	N	I	C	W	O	B	N	U	M

జంతర్‌మంతర్

1. కచిలు ▸ ....
2. రుపుమ ▸ ....
3. పిపులు ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. STEA ▸ ....
2. RHUS ▸ ....
3. SLEA ▸ ....

జవాబులు

చెప్పగలరా? : పగలు జంతర్‌మంతర్ : 1. చిలుక 2. మరుపు 3. పిలుపు జంబ్లింగ్ వర్డ్స్ : 1. EAST/SEAT 2. RUSH 3. SALE/ SEAL

'ప్రతీ ఒక్కరు మరుగుదొడ్డి నిర్మించుకోవాలి'



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌డీవో చంద్రమౌళి

మొగుళ్లపల్లి: మండలంలోని అన్ని గ్రామాలలో మరుగుదొడ్డి లేని ప్రతీ ఒక్కరు నిర్మించుకోవాలని ఇన్‌చార్జి డీఆర్‌డీవో పీడీ చంద్రమౌళి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని వెలుగు మండల సమాఖ్య కార్యాలయంలో మొగుళ్లపల్లి, చిట్యాల, టేకుమట్ల, రేగొండ మండలాలకు చెందిన వీవోఏలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్వాక్రా మహిళలు బ్యాంక్ లింకేజీ, స్త్రీనిధి రుణాలు టార్గెట్ ప్రకారం చేయాలని, అలాగే పెండింగ్‌లో ఉన్నటువంటి రుణాలను చెల్లించే విధంగా చూడాలని, అంతేకాకుండా నిరుపేదలను సంఘాలల్లో చేర్పించాలని ఆయన తెలిపారు. నిరుద్యోగ యువతి యువకులను పలు ఉద్యోగాలకు ప్రోత్సహించాలని, మూఢనమ్మకాలపై అవగాహన కల్పించాలని ఆయన చెప్పారు. ఐకేపీ సిబ్బంది, వివిధ గ్రామాల వీవోఏలు పాల్గొన్నారు.

వెంకటాపురంలో..

వెంకటాపురం(నూగూరు) : మహిళా సంఘాల సభ్యులు స్త్రీనిధి రుణాల ద్వారా మరుగుదొడ్లను నిర్మించుకోవాలని డీఆర్‌డీవో చంద్రమౌళి అన్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ఫ్) వెంకటాపురం, వాజేడు మండలాల వీపీవోల సమావేశం మండలకేంద్రంలో శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మరుగుదొడ్ల నిర్మాణ పనుల్లో భాగంగా గుంతలు తీసి ఆ ఫొటోలను ఇంటర్నెట్‌లో అప్‌లోడ్ చేసుకుంటే రుణాలు మంజూరు అవుతాయని అన్నారు. బ్యాంకుల అప్పులను చెల్లించడం ద్వారా సంఘాలు ఆర్థికంగా బలోపేతం అవుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఏపీవీ నూరొద్దీన్, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏపీఎం లక్ష్మీదుర్గ, వీఏవోలు పాల్గొన్నారు.

కాళేశ్వరం-కుంట్లం రోడ్డుకు రూ.1.5కోట్లు మంజూరు

మహదేవపూర్: మండలంలోని కాళేశ్వరం- కుంట్లం రోడ్డు ఇసుక లారీలతో పూర్తిగా పాడవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో తిరిగి రోడ్డు నిర్మించేందుకు టీఎస్‌ఎండీసీ ముందుకు వచ్చింది. కాళేశ్వరం-కుంట్లం రోడ్డు నిర్మాణానికి రూ.1.5కోట్లు మంజూరైనట్లు టీఎస్‌ఎండీసీ చైర్మన్ కేఎల్ఎన్ రావు తెలిపారు. రెం డు మూడు రోజుల్లోనే పనులు చేపడతామని ఆయన తెలిపారు. ఇసుక బుక్ చేసుకున్న వారి వద్ద టీఎస్‌ఎండీసీ రోడ్డు మెయింటెనెన్స్ కోసం డబ్బులు వసూలు చేస్తోంది. ఆ నిధుల నుంచి ఈ రో డ్డును నిర్మించనున్నారు.

SUPERHIT.. నేడే చూడండి



PRASADS 9.00,11.45,2.30,5.00,8.15,11.00

PVR INORBIT MALL 10.30,1.35,4.20,7.05,10.10

PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.25,4.05,11.00

PVR CENTRAL MALL 10.55,2.00,4.25,7.15,10.25

PVR FROUM MALL 10.20,11.35,1.25,4.30,7.35,10.40

INOX GVK 10.05,1.10,4.10,7.15,10.20

INOX - 9.50,12.50,4.20,7.20,10.20

BIG Cinemas AMEERPET - 10.30,4.30,7.40,10.30

BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 10.20,4.20,10.40

Cinépolis KUKATPALLY - 10.30,1.30,4.30,7.30,10.30

Cinépolis CCPL - MALKAJGIRI - 10.30,1.30,4.30,7.30,10.30

Cinépolis ATTAPUR - 10.10,1.10,4.10,7.10,10.10

ASIAN SPR MULTIPLEX KUKATPALLY 10.25,4.20,7.40,10.20

ASIAN CINEMAS ATTAPUR 10.25,1.20,1.40,4.15,7.15,10.15

ASIAN RADHIKA 10.30,4.20,7.20,10.20

ASIAN CINE SQUARE UPPAL 10.40,1.40,1.45,4.40,7.25,10.40

Cine Planet 10.35,1.15,4.30,7.20,10.15

MIRAJ - దిల్‌సుఖ్‌నగర్ 10.40,1.30,7.30,10.20

T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,2.15,6.00

BVK MULTIPLEX L.B.NAGAR 10.45,4.15,7.15,10.15

ASIAN CINEMAS 10.40,1.40,4.35,4.45,7.30,10.25

GEETHA ASIAN 10.35,1.25,4.20,7.20,10.20

SVC కరీంనగర్ - 11.15,7.40,10.25

S2 CINEMAS 9.40,10.00,12.40,3.50,6.55,10.00

సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,6.00

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 6.00,9.00

తారకరామ ఎ/సి - కాచిగూడ 11.15,2.15,6.00,9.00

భ్రమరాంబ ఎ/సి- కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

వెంకటాద్రి 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45

టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 10.45,1.30,4.40,7.50,10.50

సినీటౌన్ - మియాపూర్ 11.15,2.15,6.15,9.15

గంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.15,9.00

షా 70 ఎ/సి - చింతల్ 11.15,2.30,6.15,9.30

కుమార్ 70 - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15

గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30

సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00

ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00

స్వప్న - ఆబిడ్స్ 11.15,2.15,6.15,9.15

రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00


శ్రీసాయిపూజ - సూరారం 11.30,2.30,6.30,9.30

స్వప్న 35 ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00

సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

వెంకటసాయి - కీసర 12.00,3.00,7.00,10.00

లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00



సుదర్శన్
35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.15,2.15,6.15,9.15
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 2.15,6.15
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

PRASADS 11.15,2.00,4.45,8.00,10.45
PVR ఇన్ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.20,7.25
PVR ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.05,4.15
PVR ఎ/సి - పంజాగుట్ట 10.30,1.15,7.35
PVR - కూకట్‌పల్లి 10.00,4.10,7.15,10.20
BIG Cinemas AMEERPET బిగ్‌సినీమాస్ - అమీర్‌పేట్ 1.20,4.30
BIG Cinemas SHAMEERPET బిగ్‌సినీమాస్ - శామీర్‌పేట్ 10.30PM
Cinépolis KUKATPALLY మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.00,8.00
Cinépolis CCPL - MALKAJGIRI సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 4.30,11.00

Cinépolis ATTAPUR మంత్రామాల్ - అత్తాపూర్ 6.50PM
TIVOLI SECUNDERABAD టివోలి ఎ/సి -11.00,4.50,7.50
Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి 10.40,4.40,7.40
MIRAJ CINEMAS మీరాజ్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 1.40,4.10
ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.40,1.45,4.45,7.40
T ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 11.15,2.15,9.15
INOX GVK జివికె - బంజారాహిల్స్ 2.00,7.30
INOX ఎంపి మాల్ - కాచిగూడ 1.00,7.00
ASIAN MULTIPLEX KUKATPALLY జిపిఆర్ - కూకట్‌పల్లి 1.30,10.30

ASIAN ATTAPUR - అత్తాపూర్ 10.50,4.40,10.25
ASIAN RADHIKA రాధికా ఎ/సి - కాప్రా 1.45,7.40
ASIAN SHIVA GANGA ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
BVK MULTIPLEX L.B.NAGAR బివికె ఎ/సి - ఎల్‌బినగర్ 1.45,7.45
Cinetown MIYAPUR ఎ/సి - మియాపూర్ 2.45,9.30
ASIAN ఎ/సి - హన్మకొండ - 1.45,4.30
GEETHA ASIAN నిజామాబాద్ - 4.40,10.30
ఎస్2 సినిమాస్ - 12.30,4.15,7.15

విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
నర్తకి మూవీమ్యాక్స్ 70 ఎంఎం ఎ/సి - అల్వాల్
11.30,2.30,6.30,9.30

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
SVC దేవి 70 ఎ/సి - జనగాం
SVC రామకృష్ణ ఎ/సి - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
లక్ష్మీ - మహబూబాబాద్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
రామకృష్ణ ఎ/సి - తొర్రూర్

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం

బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి ఎ/సి- ఇల్లందు

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్లా
సంగీత ఎ/సి - పెద్దపల్లి

లక్ష్మీ 70 ఎ/సి - కోరుట్ల
మురళీ డీలక్స్ - జమ్మికుంట

నిజామాబాద్
విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్

శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
సత్యలక్ష్మి - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ
తిరుమల ఎ/సి- నల్గొండ

శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి

మెదక్
సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్
సీతారామా ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

రంగారెడ్డి
సినీమ్యాక్స్ - వికారాబాద్
లక్ష్మీ ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి

HIT.. SUPERHIT.. నేడే చూడండి



- మూసాపేట్ 11.00,2.15,6.00,9.15
- కూకట్‌పల్లి 10.40,1.40,7.15,10.40
అత్తాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30
కాప్రా 10.40,1.25,4.30,10.30
దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00
- ఉప్పల్ 10.45,1.25,4.30,7.40,10.25,10.40
PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 9.00,11.00, 12.00,5.00,5.15,7.45,10.30,10.45
PVR 10.20,11.25,1.30,4.40,7.50,11.00
PVR ఎ/సి - 10.00,4.10,7.40,11.10
PVR 10.10,1.20,4.20,7.50,11.00
PVR 10.20,11.30,12.40,1.30,4.40,5.15,7.50,10.20,11.00
INOX 10.00,11.00,1.10,4.20,7.30,10.00,10.40
INOX 10.00,1.00,4.05,7.10,10.15
AMEERPET 10.00,1.00,4.10,7.15,10.25
SHAMEERPET ఎ/సి - 10.00,1.00,7.10,10.20
Cinépolis KUKATPALLY 10.00,1.05,4.10,5.00,7.15,10.20
Cinépolis 10.00,1.05,4.10,7.15,8.00,10.20
Cinépolis ATTAPUR 10.00,11.00,1.05,4.10,7.15,10.20,11.00
TIVOLI SECUNDERABAD ఎ/సి - 10.40,1.50,4.40,10.50
Cine Planet కోంపల్లి 10.20,1.30,4.20,7.15,10.30
MIRAJ CINEMAS 10.50,1.50,8.00,11.00
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
BVK MULTIPLEX L.B.NAGAR 10.45,1.45,4.45,10.30
ASIAN - హన్మకొండ 10.30,4.25,10.15
GEETHA ASIAN - నిజామాబాద్ 10.40,1.30,7.40,10.30
- వరంగల్ 9.50,12.55,1.00,4.05,7.15,10.15,10.25
SVC ప్రతిమా - కరీంనగర్ 1.50,4.40

శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00
శ్రీరామ - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
సంతోష్ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15
స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
విమల్ - బాలానగర్ 11.15,2.15,6.15,9.15
కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
యాదగిరి - సంతోష్‌నగర్ 11.30,2.30,6.00,9.00
శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

గూడూరు క్లస్టర్ ఆస్పత్రిలో..

కలెక్టర్ తనిఖీలు



నిర్మాణంలో ఉన్న గూడూరు క్లస్టర్ ఆస్పత్రి భవనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రీతిమీనా

డాక్టర్‌గా మారి ప్రిస్క్రిప్షన్‌ రాసిన ప్రీతిమీనా

ఒక వైద్యుడే అందుబాటులో ఉండటంపై ఆగ్రహం

ఆస్పత్రిని శుభ్రంగా ఉంచాలని ఆదేశాలు

రోగులకు షుగర్ పరీక్షలు చేయాలని సూచన

గూడూరు : కలెక్టర్ ప్రీతిమీనా శుక్రవారం పూర్వపు వృత్తి డాక్టర్ అవతారమెత్తి రోగులకు స్వయంగా వైద్య పరీక్షలు చేసి మందులను రాసి ఇచ్చారు. గూడూరు క్లస్టర్ ప్రభుత్వ ఆస్పత్రిని ఆమె శుక్రవారం ఆకస్మింకంగా తనిఖీ చేశారు.ఆ సమయంలో కేవలం ఒక్కరే వైద్యుడుఅందుబాటులో ఉండడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. రోగుల సంఖ్య ఎక్కువగా ఉండడంతో కలెక్టర్ తానే స్వయంగా వైద్య పరీక్షలు చేసి మందులను రాసిచ్చారు. ప్రభుత్వ ఆస్పత్రిలో సుమారు గంటకు పైగా పర్యటించిన కలెక్టర్ పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఏఏమందులు అందుబాటులో ఉన్నాయని డాక్టర్ మోహన్‌ను అడిగి తెలుసుకున్నారు. విధుల్లో ఇద్దరు వైద్యులు ఉండాల్సి ఉండగా మరో డాక్టర్ ఎక్కడని ప్రశ్నించారు. సూపరింటెండెంట్ సారంగపాణికి ఫోన్ చేసి లీవ్ తీసుకున్నారని డాక్టర్ మోహన్ తెలపగా ఈ ఆస్పత్రిలో సీఎల్ పెట్టడం లాంటివి ఉండవా..?అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజుకు నాలుగు వందల మంది రోగులు వస్తుండగా వైద్యులు అందుబాటులో ఉండకపోతే ఎలాగా..? అని ప్రశ్నించారు. చిన్న చీటీలపై రోగులకు మం దులు రాస్తున్నారని, ప్రిస్కిషన్ చీటీలు లేవా..? అని ప్రశ్నించారు. ప్రతీ సంవత్సరం నిర్వహణ కోసం వస్తున్న రూ.2లక్షలను ఏం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేయగా తనకు తెలియదని, సూపరింటెండెంట్‌కు మాత్రమే నిధుల వివరాలు తెలుస్తాయని వైద్యుడు మోహన్ తెలిపారు. రోగులకు షుగర్ పరీక్షలు చేయాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని చెప్పారు. ప్రతీ రోజు రోగులు ఎంత మంది ఆస్పత్రికి వస్తున్నారని డాక్టర్ మోహన్‌ను ప్రశ్నించగా రోజూ నాలుగు వందల మంది వస్తున్నారని, ఇరుకైన గదులతో ఇబ్బంది అవుతుందని తెలిపారు. ఆస్పత్రిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, డాక్టర్లు 24 గంటలు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.

రెండు నెలల్లో ఆస్పత్రి భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలి..

గూడూరులో రూ.4కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న సీహెచ్‌సీ భవన నిర్మాణ పనులను కలెక్టర్ ప్రీతీమీనా పరిశీలించారు. ఎన్ని రోజుల్లో పూర్తి చేస్తారని రెండు నెలలో పూర్తి చేయాలని వర్క్ ఇన్‌స్పెక్టర్‌ను ఆదేశించారు. విద్యుత్ పనులతో పాటు చిన్న చిన్న పనులు మిగిలి ఉన్నాయని త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. వెంటనే సంబంధిత శాఖ ఈఈ, డీఈలకు ఫోన్ చేసి రెండు నెలల్లో పూర్తి చేయాలని, లేని ఎడల తీవ్రస్థాయిలో చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గతంలోనే తాను కాంట్రాక్టర్‌ను బ్లాక్ లీస్టులో పెడుతానని హెచ్చరించడం జరిగిందని, రెండు నెలల్లో పూర్తి చేయకపోతే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని హెచ్చరించారు. అక్టోబర్11 తర్వాత భవన ప్రారంభోత్సవం ఉండాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎం‌ఎ. రాజు, ఎంపీడీవో సురేందర్‌నాయక్, జడ్పీటీసీ ఎమ్డీ.ఖాసీం, ఎంపీపీ చెల్పూరి వెంకన్న, సర్పంచ్ వాంకుడోత్ మోతీలాల్, ఏపీవో విజయ పాల్గొన్నారు.

హరితహారంతో భవితకు శ్రీకారం : కలెక్టర్ ప్రీతీమీనా

గూడూరు : రోజు రోజుకు అడవులు అంతరించి పోతున్నాయని, అడవులు లేకపోతే పర్యావరణం దెబ్బతింటుందని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమం భవితకు శ్రీకారం చుట్టినట్లు అవుతుందని కలెక్టర్ డాక్టర్ ప్రీతీమీనా అన్నారు. ఫారెస్టు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం గూడూరు శివారు లైన్‌తండాలో హరితహారం కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మొక్కలు నాటి నీరు పోశారు. మొక్కలు నాటడంతోనే సరిపోదని, నాటిన మొక్కలను జాగ్రత్తగా కాపాడాలని, ట్రీగార్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో డీఆర్వో సత్యనారాయణ, జడ్పీటీసీ ఎమ్డీ.ఖాసీం, ఎంపీపీ చెల్పూరి వెంకన్న, సర్పంచ్ వాంకుడోత్ మోతీలాల్, తహసీల్దార్ రాజు, ఎంపీడీవో సురేందర్‌నాయక్, ఏపీఎం విజయ, ఫీల్డ్ అసిస్టెంట్లు సదయ్య,షాబొద్దీన్ పాల్గొన్నారు.

ముత్యాలమ్మకు సహస్ర కలశాభిషేకం

మునిగలవీడు గ్రామంలో వేడుకలు

నెల్లికుదురు : మండలంలోని మునిగలవీడు గ్రామంలో శ్రీముత్యలమ్మ తల్లి ఆలయం నిర్మాణం, విగ్రహన్ని ప్రతిష్ఠించి ఏడాది పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని ముత్యాలమ్మతల్లికి ప్రథమ వార్షికోత్సవ పూజలు నిర్వహించారు. అమ్మవారికి వేద పండితులు అయ్యదేవర సిద్ధార్థ గణేష్‌శర్మ సమక్షంలో శ్రీరామ భక్త మండలి ఆధ్వర్యంలో శుక్రవారం అష్టోతర్త సహస్త్రకలశాభిషేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి గ్రామస్థులు వేలాదిగా తరలివచ్చారు. వేద పండితులు అయ్యదేవర సిద్ధార్థ గణేష్ శర్మతో పాటు 18 మంది వేద పండితులు వైభవంగా హోమం నిర్వహించారు. 1100ల కుండల నీటితో భక్తులు ముత్యాలమ్మ ఆయలం చుట్టూ ప్రదిక్షణలు చేసి అనంతరం అమ్మవారిపై నీటి దారలతో అష్టోత్తర సహస్ర కలశాభిషేకం చేశారు. ముత్యాలమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో హోమం నిర్వహించి వేదపారయణ, గోపూజ, ప్రధాన సంకల్పము, మహాగణపతి పూజ, నిర్వహించారు. ఆయురారోగ్యాలతో జీవించాలని అమ్మవారికి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పట్నంశెట్టి నాగరాజు, ఎంపీటీసీ నల్లాని లక్ష్మీ, హైదరబాద్ భద్రుకా కళాశాల ప్రిన్సిపాల్ సోమేశ్వర్‌రావు, ఆదూరి కళాధర్‌రాజు, శ్రీరామ భక్త మండలి బృందం గుంటూరి శ్రీనివాస్, కొండ్లి సత్యనారాయణ, జిల్లా రమణయ్య, బైస లింగయ్య, బైస ఉప్పలయ్య, యాకాంబ్రం, శంకరమంచి నాగయ్యశాస్త్రీ, గ్రామస్థులు పాల్గొన్నారు.



ముత్యాలమ్మ ఆలయం వద్ద హోమం సహస్ర కలశాభిషేకం నిర్వహిస్తున్న వేద పండితులు

ఓటర్ల నమోదుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి

రాష్ట్ర ఎన్నికల అధికారి భన్వర్‌లాల్

మహబూబాబాద్‌టౌన్ : ఓటర్ల జాబితా సవరణలు, నూతన ఓటర్ల నమోదు స్పెషల్ డ్రైవ్‌ను చేపట్టాలని చీఫ్ ఎలక్షన్ అధికారి భన్వర్‌లాల్ జిల్లా కలెక్టర్‌కు సూచించారు. హైదరాబాద్ నుంచి శుక్రవారం సాయంత్రం అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలైలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌కు సంబంధించిన నివేదికలను కమిషనర్ కోరారు. 1400మంది నూతన ఓటర్లను స్పెషల్ డ్రైవ్ ద్వారా నమోదు చేయించినట్లు కలెక్టర్ ప్రీతిమీనా కలెక్టర్ తెలిపారు. ఇందులో 450 దరాఖాస్తులు వివిధ కళాశాలల నుంచి వచ్చినట్లు చెప్పారు. ఇంటర్మీడియట్, ఆపై విద్యనభ్యసిస్తున్న విద్యార్థులను ఓటర్లుగా గుర్తించేందుకు ప్రణాళిక బద్దంగా ముందుకు వెళ్లాలని భన్వర్‌లాల్ సూచించారు.

ఒకరి పేరుకు బదులుగా మరోకరి ఫోటో రాకుండా చూసుకోవాలని ఎలక్షన్ అధికారులను ఆదేశించారు.జిల్లాలో కాంటాక్ట్ సెంటర్‌ను ప్రారంభించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జేసీ దామోదర్‌రెడ్డి, డీఆర్వో రాంబాబు, ఆర్డీవోలు భాస్కర్‌రావు, కృష్ణవేణి , జిల్లాఎలక్షన్‌డీటీచంద్రశేఖర్‌పాల్గొన్నారు.

'విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం'

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : రాష్ట్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని భారత విద్యార్థి సమాఖ్య రాష్ట్ర(ఎస్‌ఎఫ్‌ఐ) అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్‌ఎఫ్‌ఐ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు పూర్తయినప్పటికీ విద్యారంగంలోని సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వ విద్యను ప్రైవేట్‌పరం చేసేందుకు ప్రభుత్వం ఆదిశగా ఆలోచనలు చేస్తోందని అన్నారు. విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించకుండా పాఠశాలలను మూసివేసేందుకు కుట్రలు పన్నుతోందని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను పెంచకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. కళాశాలల్లో చదివే విద్యార్థులకు గత మూడు సంవత్సరాలుగా స్కాలర్‌షిప్‌లు, ఫీజురియింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా దృష్టిసారించి అసెంబ్లీ సమావేశాల్లో ప్రజాప్రతినిదులు విద్యారంగ సమస్యలపై చర్చించాలన్నారు. నిత్యం విద్యారంగ సమస్యలపై పోరాటాలు చేస్తుందన్నారు.

సమావేశంలో జిల్లా అధ్యక్షుడు నందిపాటి కిరణ్, కార్యదర్శి మాలోతు శాంతకుమార్, నాయకులు రజాక్, వీరబాబు, శిరీష, రాకేష్, యాకన్న, గణేష్, సాయి, ప్రవీణ్, అరుణ, మహేందర్, వెంకన్న, హరీష్ పాల్గొన్నారు.



ఎస్‌ఎఫ్‌ఐ కార్యాలయంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు